నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 5, సెప్టెంబర్ 2025 16 పేజీలు






## వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి



2లో

# భ్రష్టుపట్టిస్తున్నారు!..



దేవుడు వరమిచ్చినా.. కరుణించని పూజారి

2లో

గాడి తప్పుతున్న ప్రభుత్వ లక్ష్యం
తహశీల్దార్ కార్యాలయాల్లోనే 3839 దరఖాస్తులు పెండింగ్
రేషన్ కార్డు దరఖాస్తు అత్యధికంగా రెవిన్యూ ఇన్స్పెక్టర్ లాగిన్‌ల్లోనే
లబ్ధిదారులకు దరికి చేరని రేషన్ సరుకులు చేజారుతున్న సంక్షేమ పథకాలు

భువనగిరి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త: దేవుడు కరుణించినా ..పూజారి కరుణించడన్న చందనంగా రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ కొన్ని మండలాల్లో కొనసాగుతుంది . గత నాలుగు నెలలుగా రేషన్ కార్డుల మంజూరు కి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవిన్యూ ఆదరపు కలెక్టర్ నిరంతరం అరులైన వారందరికీ రేషన్ కార్డులు తక్షణమే మంజూరు చేసేలా దరఖాస్తుల ను తక్షణమే పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లాలో కొన్ని మండలాల రెవిన్యూ సిబ్బంది నిరక్ష్య ధోరణి మాత్రం వీడని వాతావరణం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. అందుకు నిలువెత్తు నిదర్శనం వందలాది దరఖాస్తులు నెలల తరబడి రెవిన్యూ ఇన్స్పెక్టర్ లాగిన్లలోనే పరిష్కారాన్ని నోచుకోక మూలుగుతున్నాయి.

## గణేష్ నిమజ్జన శోభాయాత్రకు సర్వం సిద్ధం



2లో

ఊరేగింపులో డి.జె. లకు అనుమతిలేదు
పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఆంక్షలు
జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ, ప్రతినిధి ప్రభాతవార్త : రేపు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వినాయకుల నిమర్జనాలు జరగనున్న నేపథ్యలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సుమారు 950 మంది పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. గణేష్ శోభాయాత్ర సందర్భంగా 1 టౌన్ పట్టణ కేంద్రంలో స్టార్ పంక్షన్ హాల్ లో సిబ్బందికి ఏర్పాటు బ్రీఫింగ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రేపు శోభ యాత్ర సమయంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్దేశించిన ప్రదేశంలో ఉంటూ విధులు నిర్వర్తించాలని తెలిపారు.

## మైనర్ బాలికపై అత్యాచారం

22 ఏళ్ళ జైలు, జరిమాన..

చండూరు రూరల్ ప్రభాతవార్త : మైనర్ బాలికపై అత్యాచారం చేసిన దుండగుడికి కోర్టు 22 ఏళ్ళ జైలుశిక్షతో పాటు 35వేల జరిమాన విధించిన ఘటన మండల పరిధిలో దోనిపాముల గ్రామంలో చోటు చేసుకుంది. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపిన వివరాల ప్రకారం చండూరు మండలంలో గల దోనిపాముల గ్రామానికి చెందిన తిప్పర్తి యాదయ్య తండ్రి లింగయ్య,ఒక మైనర్ బాలికపై ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో లైంగిక దాడికి పాల్పడటం జరిగింది.

2లో

## ఏసీబీకి చిక్కిన అవినీతి చేప



రూ. 20 వేలు లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిన నల్లగొండ ఫిషరీస్ అధికారిని చరిత రెడ్డి

నల్లగొండతో పాటు పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్న ప్రత్యేక టీం

నాంపల్లి ఏసీబీ స్పెషల్ కోర్టులో చరితను హాజరుపరచనున్న అధికారులు

నల్లగొండ, ప్రభాతవార్త : నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. చరిత రెడ్డి లంచం స్వీకరిస్తూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు. వివరాల ప్రకారం.. ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీకి కొత్త సభ్యుల అనుమతుల కోసం కేతపల్లి మండలం బొప్పారం గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే ఫిర్యాదుదారుని నుంచి రూ.20,000 లంచం డిమాండ్ చేసి స్వీకరించారు. అధికారి సూచన మేరకు హ్యాండ్ బ్యాగ్‌లో పెట్టుకున్న లంచం మొత్తాన్ని ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

2లో

### గాడి తప్పుతున్న

# ప్రభుత్వ లక్ష్యం

**దేవుడు వరమిచ్చినా.. కరుణించని పూజారి**

**తహశీల్దార్ కార్యాలయాల్లోనే 3839 దరఖాస్తులు పెండింగ్**

**రేషన్ కార్డు దరఖాస్తు అత్యధికంగా రెవిన్యూ ఇన్స్పెక్టర్ లాగిన్‌ల్లోనే**

**లబ్ధిదారులకు దరికి చేరని రేషన్ సరుకులు**

**చేజారుతున్న సంక్షేమ పథకాలు**

**భువనగిరి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** దేవుడు కరుణించినా ..పూజారి కరుణించడన్న చందనంగా రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ కొన్ని మండలాల్లో కొనసాగుతుంది . గత నాలుగు నెలలుగా రేషన్ కార్డుల మంజూరు కి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవిన్యూ ఆదరపు కలెక్టర్ నిరంతరం అరులైన వారందరికీ రేషన్ కార్డులు తక్షణమే మంజూరు చేసేలా దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లాలో కొన్ని మండలాల రెవిన్యూ సిబ్బంది నిరక్ష్య ధోరణి మాత్రం వీడని వాతావరణం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది . అందుకు నిలువెత్తు నిదర్శనం వందలాది దరఖాస్తులు నెలల తరబడి రెవిన్యూ ఇన్స్పెక్టర్ లాగిన్లలోనే పరిష్కారాన్ని నోచుకోక మూలుగుతున్నాయి . జిల్లాలో మీ సేవ కేంద్రాల ద్వారా 33,668కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వస్తే అందులో నేటికి 3839 దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోవడం లేదు . ఇందులో 2919 దరఖాస్తులు రెవిన్యూ ఇన్స్పెక్టర్ లాగిన్ లోనే పెండింగ్ ఉండడం గమనార్హం. నెలల తరబడి తాసిల్దార్ కార్యాలయాల్లో నే పెండింగ్ తాసిల్దార్ కార్యాలయాల నుంచి వచ్చిన రేషన్ కార్డు మంజూరు దరఖాస్తులను జిల్లా సివిల్ సప్లై అధికారులు తమ వద్ద ఎటువంటి పెండింగ్ లేకుండా నిరంతరం కృషి చేస్తుంటే కొన్ని మండలాల్లోని రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మాత్రం నెలల తరబడి తమ లాగిన్ లోనే దరఖాస్తులను పెండింగ్ లో పెట్టుకొని లబ్ధిదారులను నిరంతరం తమ చుట్టూ తిప్పించుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి . యాదాద్రి జిల్లాలోని అత్యధికంగా వలిగొండ మండలంలో 3189 దరఖాస్తులు రాగా అందులో 374 దరఖాస్తులు అతి తక్కువ అడ్డగూడూరు మండలంలో 979 దరఖాస్తులు రాగా వాటిలో 241దరఖాస్తులు పెండింగ్ లోనే ఉన్నాయి . ఆలేరు మండలంలో 17 76 దరఖాస్తులు రాగా అందులో 142 దరఖాస్తులు ,ఆత్మకూరు మండలంలో 15 19 దరఖాస్తులు రాగా 100దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి .అదే భువనగిరి మండలంలో 2157 దరఖాస్తులు రాగా అందులో 422 దరఖాస్తులు పెండింగ్ లోనేఉన్నాయి. భువనగిరి అర్బన్ మండలంలో 15 12 దరఖాస్తు రాగా అందులో 120 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి .బీబీనగర్ మండలంలో 1729 దరఖాస్తు లాగా అందులో 328 పెండింగ్లో ఉన్నాయి. బొమ్మల రామ్నార మండలంలో 1454దరఖాస్తు రాగా అందులో 178 దరఖాస్తులు పెండింగ్ లోనే ఉన్నాయి .చౌటుప్పల్ మండలంలో 28 61 దరఖాస్తుల రాగా అందులో 688 దరఖాస్తులు పెండింగ్ లోనే ఉన్నాయి. గుండాల మండలంలో 1424 దరఖాస్తులు రాగా అందులో 182 దరఖాస్తులు పెండింగ్ లోనే ఉన్నాయి. మోటకొండూరు మండలంలో 1330 దరఖాస్తులు లాగా అందులో 189 దరఖాస్తులు పెండింగ్లోనే ఉన్నాయి .మోత్కూరు మండలంలో 1501దరఖాస్తులు రాగా అందులో 246దరఖాస్తులు పెండింగ్ లోనే ఉన్నాయి. తుర్కపల్లి మండలంలో 1910 దరఖాస్తుల రాగా అందులో 91 దరఖాస్తులు పెండింగ్ లోనే ఉన్నాయి. సంస్థాన్ నారాయణపురం మండలంలో 22 23దరఖాస్తులు రాగా 54 దరఖాస్తులు పెండింగ్ లోనే ఉన్నాయి. పోచంపల్లి మండలంలో 22 83 దరఖాస్తులు రాగ 153 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయి. రాజాపేట మండలంలో 1843దరఖాస్తులు రాగా అందులో 100దరఖాస్తులు పెండింగ్ లోనే ఉన్నాయి. రామన్నపేట మండలంలో 18 20 దరఖాస్తుల రాగా అందులో 118 దరఖాస్తులు పెండింగ్లోనే ఉన్నాయి .యాదగిరిగుట్ట మండలంలో 21 68 దరఖాస్తుల రాగా అందులో 113దరఖాస్తులు చొప్పున రెవెన్యూ కార్యాలయాల్లో నే పెండింగ్లో ఉన్నాయి. ఇదిలా ఉంటే కొన్ని మండలాల్లో రేషన్ కార్డుల దరఖాస్తుల క్లియర్ చేయడానికి లబ్ధిదారుల నుంచి ముడుపులు గుంజుతున్నారన్న ఆరోపణ సైతం లేకపోలేదు .గాడి తప్పుతున్న ప్రభుత్వ లక్ష్యం..నిలువ నీడలేని నిరుపేదలను అక్కున చేర్చుకొని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సంపన్నులు తినే సన్నబియ్యాన్ని సామాన్యులు తినేలా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ పచ్చ జెండా ఊపింది. వీటిని పొందడానికి అర్హులైన వారందరికీ సకాలంలో రేషన్ కార్డులు మంజూరు చేయాలంటూ గత నాలుగు మాసాల కింద రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏళ్ల తరబడి నుంచి రేషన్ కార్డులు మంజూరు నోచుకోక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న నిరుపేదల సమస్యలకు శాశ్వతంగా చెక్ పెట్టేందుకు ఇటీవల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో కొనసాగుతుంది. అర్హత కలిగి ఉన్న వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలనేదే ప్రభుత్వ ధ్యేయం. కానీ రెవిన్యూ ఇన్స్పెక్టర్ల లాగిన్‌లోనే వేలాది రేషన్ కార్డు దరఖాస్తులు నెలల తరబడి పెండింగ్ కావడంతో ఆ లక్ష్యం గాడితప్పిపోతోంది. ఇప్పటికే రేషన్ కార్డు కలిగి కుటుంబ సభ్యుల పేర్లను అదనంగా చేర్చాలంటూ మీసేవ కేంద్రాల ద్వారా 46,748 మంది దరఖాస్తులు చేసుకో అందులో 1048 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఎదురుచూపులు ఇంకెన్నాళ్లు..నెలలుగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఇప్పటికీ సరఫరా సరుకులు అందడం లేదు.కార్డు లేకపోవడంతో అనేక కుటుంబాలు ఆరోగ్యశ్రీ, గ్యాస్ సబ్సిడీ, పింఛన్లు వంటి పథకాలకు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొన్నది.

# ఏసీబీకి చిక్కిన అవినీతి చేప

**రూ. 20 వేలు లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిన నల్లగొండ ఫిషరీస్ అధికారిని చరిత రెడ్డి**

**నల్లగొండతో పాటు పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్న ప్రత్యేక టీం**

**నేడు నాంపల్లి ఏసీబీ స్పెషల్ కోర్టులో చరితను హాజరుపరచనున్న అధికారులు**



**నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 4 :** నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. చరిత రెడ్డి లంచం స్వీకరిస్తూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు. వివరాల ప్రకారం.. ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీకి కొత్త సభ్యుల అనుమతుల కోసం కేతపల్లి మండలం బొప్పారం గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే ఫిర్యాదుదారుని నుంచి రూ.20,000 లంచం డిమాండ్ చేసి స్వీకరించారు. అధికారి సూచన మేరకు హ్యాండ్ బ్యాగ్‌లో పెట్టుకున్న లంచం మొత్తాన్ని ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అధికారిణి తన పదవిని దుర్వినియోగం చేసి అవినీతిపరంగా వ్యవహరించినట్టు తేలడంతో ఆమెను అరెస్టు చేసిన ఏసిబి అధికారులు, హైదరాబాద్ నాంపల్లి స్పెషల్ ఏసిబి ప్రత్యేక కోర్టుకు హాజరు పరిచారు. కేసు దర్యాప్తులో ఉంది. లంచం డిమాండ్ జరిగితే వెంటనే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని ఏసీబీ అధికారులు సూచించారు. అదేవిధంగా ద్వారా కూడా సమాచారం అందించవచ్చని స్పష్టం చేశారు. ఫిర్యాదుదారుల వివరాలు రహస్యంగా ఉంచబడతాయని ఏసీబీ అధికారులు తెలిపారు. ఏసిబికి పట్టుబడిన ఫిషరీస్ అసిస్టెంట్ డైరెక్టర్ సరిత రెడ్డి కి సంబంధించిన కుటుంబ సభ్యులు ఇతర ప్రాంతాల్లో ప్రత్యేక టీంలు తనిఖీలు నిర్వహిస్తున్నాయన్నారు. లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన చరిత రెడ్డిని శుక్రవారం నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు పేర్కొన్నారు.

# గణేష్ నిమజ్జన శోభాయాత్రకు సర్వం సిద్ధం

**ఊరేగింపులో డి.జె. లకు అనుమతిలేదు**

**పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఆంక్షలు**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్గొండ .ప్రతినిధి .ప్రభాతవార్త సెప్టెంబర్ 4** రేపు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వినాయకుల నిమర్జనాలు జరగనున్న నేపథ్యలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సుమారు 950 మంది పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. గణేష్ శోభాయాత్ర సందర్భంగా 1 టౌన్ పట్టణ కేంద్రంలో స్టార్ పంక్షన్ హాల్ లో సిబ్బందికి ఏర్పాటు బ్రీఫింగ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రేపు శోభ యాత్ర సమయంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్దేశించిన ప్రదేశంలో ఉంటూ విధులు నిర్వర్తించాలని తెలిపారు.శోభ యాత్ర వెళ్ళే మార్గంలో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.శోభ యాత్ర సమయంలో మజీద్లు,దర్గాలలు, చర్చీల వద్ద ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందిగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. నిమర్జనం జరిగే ప్రదేశాలు చెరువులు, కుంటల వద్ద నీళ్ళలోనికి దిగకుండా చూడాలని తెలిపారు. అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ విధుల్లో ఉన్న సిబ్బంది తక్షణం స్పందించాలని పలు చూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ, మండప నిర్వాహకులు పోలీసు వారితో సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు.గణనాథుని శోభాయాత్ర, నిమజ్జన సమయంలో ఊరేగింపులో డి.జె. లకు అనుమతిలేదు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి డి.జె.లు వినియోగిస్తే, అట్టి డి.జె. లను సీజ్ చేయడంతో పాటు, సంభందిత నిర్వాహకులపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ఎలాంటి వదంతులను నమ్మకూడదు, ఏదైనా సమాచారం తెలిసినా, అసత్య ప్రచారాలు చేసినా అలాంటి వ్యక్తుల వివరాలను డయల్ 100 ద్వారా లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని తెలిపారు.పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్‌హాలియ దేవరకొండ నుంచే హైదరాబాద్ కు వెళ్ళే వాహనదారులు రిలీ గౌడ్ శ్రీ రోడ్డు, ఈద్గా వయా మునుగోడు బై పాస్ ఐటీ హబ్ మీదిగా మళ్ళించనైనది.మిర్యాలగూడ నుంచి హైద్రాబాద్ వెళ్లే వాహనాలు తిప్పర్తి, నకేరేకల్,నార్కట్ పల్లి మీదిగా హైద్రాబాద్ వైపు మళ్లించనైనది.హైద్రాబాద్ నుంచి మిర్యాలగూడ వెళ్లే వాహనాలు నార్కట్పల్లి నకేరేకల్ వయా తిప్పర్తి మీదిగా మిర్యాలగూడ మళ్లించనైనది. హైదరాబాద్ నుంచి హాలియ దేవరకొండ కు వెళ్ళే వాహనదారులు ఐటీ హబ్ మునుగోడు బై పాస్,ఈద్గా వయా,రిలీ గౌడ్ శ్రీ రోడ్డు మీదిగా మళ్ళించనైనదిదేవరకొండ నుంచి మిర్యాలగూడ వెళ్ళే వాహనదారులు డి.ఈ.ఓ ఆఫీసు నుంచి మళ్లించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, యస్బి డీఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, సిఐలు, ఎస్.ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### వినాయక నిమజ్జనానికి

# ఏర్పాట్లు పూర్తి చేయాలి....

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**హాలియా ప్రభాతవార్త సెప్టెంబర్ 4** వినాయక నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లను శాఖల సమన్వయంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం మండలంలోని 14వ మైలు సాగర్ ఎడమ కాలువ వద్ద ఏర్పాట్లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 5,6 తేదీల్లో వినాయక నిమజ్జనాలు నిర్వహిస్తున్న సందర్భంగా పోలీస్ భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నల్లగొండ జిల్లా కేంద్రంతోపాటు సమీప మండలాల నుండి ఇక్కడకు పెద్ద ఎత్తున విగ్రహాలు వచ్చే అవకాశం ఉండడంతో రెవెన్యూ,మున్సిపల్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, పోలీస్, ఫిషరీస్, ట్రాన్స్ కో, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ప్రధాన ఎడమ కాలువలో ప్రవాహం అధికంగా ఉండడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గజ ఈతగాళ్ళను సిద్ధం చేయాలని తెలిపారు. అంతేకాకుండా నిమజ్జన ప్రాంతంలో తాగునీరు, అదనపు లైటింగ్, మెడికల్ శిబిరాలు తదితర ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, డి.ఎస్.పి లు శివరాం రెడ్డి, రాజశేఖర్ రాజు నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం తహసీల్దార్ రఘు, ఎంపీడీవో సుజాత మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి సిఐ సతీష్ రెడ్డి ఎస్సై బండి సాయి ప్రశాంత్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మైనర్ బాలికపై అత్యాచారం

**22 ఏళ్ళ జైలు, జరిమాన**

**చండూరు రూరల్ ప్రభాతవార్త :** మైనర్ బాలికపై అత్యాచారం చేసిన దుండగుడికి కోర్టు 22 ఏళ్ళ జైలుశిక్షతో పాటు 35వేల జరిమాన విధించిన ఘటన మండల పరిధిలో దోనిపాముల గ్రామంలో చోటుచేసుకుంది. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపిన వివరాల ప్రకారం చండూరు మండలంలో గల దోనిపాముల గ్రామానికి చెందిన తిప్పర్తి యాదయ్య తండ్రి లింగయ్య,ఒక మైనర్ బాలికపై ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో లైంగిక దాడికి పాల్పడటం జరిగింది. బాధితురాలు తల్లి తేది 18/12/2016 న ఇచ్చిన పిర్యాదు మేరకు నిందితుడిపైన నసీఆర్‌నెం:139/2016 ఎస్సీ.పీఓసీఎస్ నెం : 214/2018 యూ/ఎస్ 452,506,376(1)(ఎన్) ఐపీసీ సెక్షన్ 5(హెచ్) ఆర్/డబ్ల్యూ 6 ఆఫ్ ఫోక్సో యాక్ట్2012 మరియు చండూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ అనంతరం కోర్టులో ఛార్జ్ సీట్ దాఖలు చేయగా గురువారం రెండవ అడిషనల్ కమ్ ఎస్సీ ఎస్టీ కోర్టు మరియు అత్యాచారం, ఫోక్సో కేసుల కోర్ట్ నిందితునికి దోషిగా నిర్ధారించి, 1) సెక్షన్ ఐపీసీ మరియు ఫోక్సో చట్టం(సెక్షన్ 3 ఆర్/డబ్ల్యూ 4 ఆఫ్ ఫోక్సో యాక్ట్ 2012) ప్రకారం 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.25,000 జరిమానా, 2) ఐపీసీ సెక్షన్ 4521 సంవత్సరం కారాగార శిక్ష మరియు రూ.5,000 జరినామ, 3) ఐపీసీ సెక్షన్ 506(క్రిమినల్ ఇంటిమిడేషన్)కు గాను 1 సంవత్సరపు కారాగార శిక్ష మరియు రూ.5,000 జరిమానా విధించగా మొత్తం కలిపి 22 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.35,000/జారీనామా బాధితురాలికి రూ.10 లక్షల రూపాయల పరిహారంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందించాలని తీర్పు వెలువడించిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు.ఈ కేసులో సరి అయిన సాక్ష్యదారలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన సీఐ రమేష్ కుమార్ ,ఎస్సై భాస్కర్ రెడ్డి అలాగే ప్రాసెక్యూషన్‌కు సహకరించిన నల్లగొండ డి.ఎస్.పి కె.శివరాం రెడ్డి, చండూరు సిఐ ఆదిరెడ్డి, యస్.ఐ నర్సింగ్ వెంకన్న, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వేముల రంజిత్ కుమార్,దిదీవీ రామాంజనేయులు, లైజన్ అధికారులు,లీగల్ ఆఫీసర్ బరోసా సెంటర్ కె.కల్పన,శి.నరేందర్, వి.మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

### అవినీతిపరులపై చర్యలు తీసుకోవాలి

# నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని వినతి

*నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 4*

గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని కోరుతూ డివిజనల్ పంచాయతీ ఆధికారి ఎంక్వైరీ అధికారికి వినతి పత్రం అందజేశారు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి. విషయానికి వస్తే మండలంలోని చెరువుగట్టు గ్రామపంచాయతీ అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు కాబట్టి రికార్డును సీజ్ చేసి పూర్తిగా ఎంక్వైరీ చేసి ఎస్ టి ఓ లో ఉన్న చెక్కులను బ్లాక్ లో పెట్టాలని వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ సి ఈ ఓ శ్రీ పార్వతీ జడల రామలింగేవ్వరస్వామి దేవస్థానం నుండి చెక్కును టి ఎస్ బి పాస్ ఎకౌంట్ తేది : 28012025 సం++లో రూ.5,51,162/ వేసి ప్రైవేట్ వ్యక్తులతో డ్రా చేశారని ఆరోపించారు. చేర్వుగట్టు గ్రామ పంచాయతీలో 06 వ నెల 2024 సంల్లో షాపు నెం. 9 డిపాజిట్ కోల్పోయిన రూ.1,00,000/ ఎస్ టి వో లో జమ చేయకుండా చేర్వుగట్టు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో వాడుకున్నారని అన్నారు.గ్రామ పంచాయతీ షాపుల వెలంలో



2025 సం. లో 13 షాపుల మొదటిసారి పాట దక్కిచ్చుకున్న వారి డబ్బులు రూ.48,51,000/ చాలానలు ఏమాయ్యని ప్రశ్నించారు.రెండవ సారి వేలంపాటలో 05వ నెల 2025 సరౌలో షాపు నెం. 3 లో 6,00,000/ చలానా లు లేవని అన్నారు.మూడవ సారి, 4 వ సారి, 5వ సారి వేలం పెట్టగా చివరి 7 షాపులు వేలం పాట డబ్బులు రూ.12,56,000/ చలానాలులేవని, ఎస్ టి వోలో జామ చేయలేదని అన్నారు.చేర్వుగట్టు గ్రామములో (జాతర సందర్భంగా) రోడ్లకు ఇరువైపుల మట్టి పొయ్యకుండా, పనులు చేయకుండానే చెక్కులు డ్రా చేశారని అన్నారు.చేర్వుగట్టు నుండి ఏ. పి లింగోటం, చేర్వుగట్టు,గుమ్మళ బావి, చేర్వుగట్లు నుండి గుమ్మళ బావి వయా పిట్టంపల్లి ఊరు వరకు మట్టి పొయ్యకుండా రూ.3,06,055/ డ్రా చేశారని ఆరోపించారు.ఎల్లారెడ్డిగూడెం నుండి నందుల రోడ్డు ప్యాచ్ వర్క్ చేయ్యకుండానే రూ.51,859/ డ్రా చేశారని,చేర్వుగట్టు గ్రామపంచాయతీలో టి ఎస్ బి పాస్ ఎకౌంట్ను సిబ్బంది జీతాలకు వాడాలి కానీ ప్రైవేటు వ్యక్తులకు డబ్బులు రూ. 6,51,162/డ్రా చేసి సొమ్ము చేసుకున్నారన్నారు. ఎంపీడీవో కారుకు గ్రామ పంచాయతీ యొక్క ఖాత నుండి ప్రెట్రోల్ ను నెలకు రూ. 12,000/ తన వాహనంలో పొయించుకుంటున్నాడు. ఆ యొక్క బిల్లులు సీసీ పుటేజ్ ద్వారా పెట్రోల్ బంకుకి వెళ్ళి ఎంక్వరీ చేసి తన పై చర్య తీసుకొగలరని కోరారు.ఇలాంటి అక్రమాలకు, అవనీతికి పాల్పడుతున్న ప్రత్యేక అధికారి అయిన ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, ఎంబిలు చేసిన పంచాయితీ రాజ్ ఏ ఈ మరియు డి ఈ లపై శాఖ పరమైన చర్యలు తీసుకొని గ్రామ పంచాయతీ డబ్బులు రికవరీ చేసి వారిపై కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ మల్గా బాలకృష్ణ, స్థానిక నాయకులు,గ్రామస్తులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

### వ్యవసాయ బావిలో గుర్తు తెలియని మృతదేహం:

*ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:*

వ్యవసాయ బావిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైన ఘటన గురువారం మండలంలో వెలుగు చూసింది. మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన సుదగాని నరసింహ వ్యవసాయ బావిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. మృతదేహం గుర్తుపట్టలేని విధంగా ఉండడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### యూరియా కోసం రైతులు పడిగాపులు..



*హుజూర్ నగర్ రూరల్ ,సెప్టెంబర్ 04 ,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని లింగగిరి పిఎసిఎస్ వద్ద రైతులు గురువారం ఉదయం 5 గంటల నుండే యూరియా కోసం బారులు తీరారు. గత తొమ్మిది రోజులుగా పిఎసిఎస్ కు యూరియా రాకపోవడంతో ఎదురు చూస్తున్న రైతులు యూరియా వచ్చిందని సమాచారం తెలియడంతో శ్రీనివాసపురం, లింగగిరి, సీతారాంపురం గ్రామాల రైతులు గోడౌన్ వద్దకు ఒక్కసారిగా చేరుకొని క్యూ లైన్ కట్టారు. 220 బస్తాల యూరియా మాత్రమే రావడం రైతులు వందల సంఖ్యలో ఉండడంతో యూరియా తమకందనే ఉద్దేశంతో రైతులు గోడౌన్ వద్ద ఆందోళనకు దిగారు. తమకు సరిపడా యూరియా ఇవ్వాలని పిఎసిఎస్ చైర్మన్ కట్ట గోపాల్ రావును రైతులు నిలదీశారు. దీంతో పోలీసులు చేరుకుని రైతులకు నచ్చచెప్పి వాగ్వాదం సద్దుమణిగేలా చేశారు . వచ్చిన యూరియా కట్టలను పోలీసు బందోబస్తు నడుమ రైతులకు పంపిణీ చేశారు . వరినాటు బెట్టి 20 రోజులు అవుతున్న యూరియా వేయకపోవడంతో పొలం ఎదుగుదల ఆగిపోయిందని సరైన సమయానికి యూరియా వేయకపోతే దిగిబడి కూడా రాదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు . నెల రోజులనుంచి యూరియా కోసం ఎదురు చూస్తున్నా అందక అనేక ఇబ్బందులు పడుతున్నామని, పొలం వదిలి యూరియా బస్తాల కొసం సొసైటీ చుట్టూ తిరుగుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు . ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

### సమయపాలన పాటించని ఇనుపాముల బిపిఎం..

### ..!!10 గంటలైనా తెరచు కొని పోస్ట్ ఆఫీస్...!!

### పెన్షన్ కొరకు తిరిగిపోతున్న గ్రామ ప్రజలు.

*...!!ప్రభాతవార్త కేతేపల్లి సెప్టెంబర్ 4*

కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామంలో ఉదయం 10 గంటలైనా తెరచుకొని పోస్ట్ ఆఫీస్. బిపిఎం.సమయపాలన పాటించడం లేదని వికలాంగులు, వయో వృద్ధులు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాయపురం గ్రామం నుండి వికలాంగులు వృద్ధులు,రోడ్డు,దాటిరావాలంటే భయపడుతున్నారు, ఇనుపాముల అండర్ పాసింగ్ బ్రిడ్జి కింది నుండి వాటర్ రావడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుంది అని అంటున్నారు. ప్రజలకు ఉత్తరాలు, కాల్ లెటర్,ఎల్ఐసి ఫామ్ లు, ఇంటర్వ్యూ లెటర్లు,ఉత్తరాలు, జాబులకు సంబంధించిన లెటర్లు,ఏమైనా వస్తే బిపిఎం వాళ్ల తల్లి ఫోన్ చేసి మీరే లెటర్లు తీసుకొని పోవాలని చెబుతుంది. బిపిఎం గారు ఇంటి వద్దకు వచ్చి లెటర్లు ఇవ్వాల్సిందిగా కోరుచున్నాము.వికలాంగులు, వ్రయవృద్ధులు, నడవలేని స్థితిలో ఉన్నారు.బిపిఎం గారు మా ఇంటి వద్దకు వచ్చి ఇవ్వవలసిందిగా ఇనుపాముల గ్రామ ప్రజలు కోరుచున్నారు. బిపిఎం సమయపాలన పాటించాలని కోరుచున్నారు.



### గణనాథుడికి వెంకటేశం ప్రత్యేక పూజలు



*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త :*

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని శ్రీతిరుమల స్వామి కాలనీలో యువత ఐకాన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ ప్రతిష్ఠించిన గణనాథుడిని గురువారం విగ్రహ దాత, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో నూతి వెంకటేశం, మర్రి వెంకట్ రెడ్డి, నూతి తిరుమలేష్, మోర రామరాజు, మూర నరేష్, కాటన్ గణేష్, యాట లింగస్వామి, యాట వేణు తదితరులు పాల్గొన్నారు.

### ఎక్కువగా జిల్లా ఉత్తమ గురువులుగా రాజపేట నుండి ఎంపిక.

*రాజాపేట, సెప్టెంబర్ 4 ప్రభాతవా*

యాదాద్రి భువనగిరి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా రాజపేట మండలం






నుండి అధికంగా మొదటిసారి ఎంపికయ్యారు. జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం. రాజపేట మండలం నుండి నలుగురు ఎంపికై ఐదవ తేదీ శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తో పాటు పలువురు ప్రముఖుల చేతుల మీదుగా ఘనంగా సత్కారం పొందనున్నారు. ఉత్తమ ఎంఈఓ గా చందా రమేష్, ఉత్తమ ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులుగా చల్లూరు ఉన్నత పాఠశాలకు చెందిన కీసరి రమేష్ గౌడ్, ఫిజికల్ సైన్స్ ఉత్తమ ఉపాధ్యాయులుగా పాముకుంట ఉన్నత పాఠశాలకు చెందిన పున్న సత్యానంద్, రఘునాథపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. సత్తిరెడ్డి లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా అన్ని పార్టీల నాయకులు అన్ని ఉపాధ్యాయ సంఘాల వారు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ ఉత్తమ గురువులకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ గురుపూజోత్సవ శుభాకాంక్షలు చెప్పారు.

### ఒకరి నేత్రదానం.. నలుగురికి చూపు



*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త*

:నేత్రదానం ద్వారా సేకరించిన కార్నియా అనే కంటి పొరలను ఇద్దరి నుండి నలుగురికి అమర్చి చూపుని ప్రసాదించవచ్చు అని లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ మేనేజర్, నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ పుల్లారావు తెలిపారు. నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన దేశపాక శ్రీశాంత్ (20) పెద్దకాపర్తి శివారులో జాతీయ రహదారిపై యూటర్న్ తీసుకుంటుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఒక ఆసుపత్రిలో చేర్చగా, అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. మరణానంతరం తన కుమారుడి నేత్రాల ద్వారా ఇతరులకు చూపుని ప్రసాదించాలని నిర్ణయించిన తల్లి దేశపాక ఉమా నేత్రదానానికి అంగీకరించగా, టెక్నీషియన్ బాచలకూర జానీ నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ కుటుంబమంతా తీవ్ర విషాదంలో ఉన్నప్పటికీ నేత్రదానం చేయడం నిజంగా గొప్ప విషయం అన్నారు. సాధారణంగా మరణానంతరం 6 నుంచి 8 గంటల్లో నేత్రదానం జరగాలని, ఒకవేళ ఫ్రీజర్ బాక్స్‌లో ఉంచితే 15 గంటల వరకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఇలా సేకరించిన నేత్రాలను అవసరమైన వారికి అమర్చి, నలుగురికి కంటి చూపుని ప్రసాదించవచ్చు అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ, లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అడ్వకేట్ కేవీ ప్రసాద్ హరినాథ్, కుడుతాల నాగేష్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ క్రీడా కారులుగా ఎదగాలి

*రాజాపేట, సెప్టెంబర్ 4 ప్రభాతవా*

గెలుపోటములు ముఖ్యం కాదని, గెలిచినా ఓడినా ఎంచుకున్న క్రీడలో నైపుణ్యాలు , మెళుకువలు నేర్చుకుని రాష్ట్ర, జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని జిల్లా విద్యాశాఖాధికారి కందుల సత్యనారాయణ తెలిపారు. కందుల మూడు రోజులుగా జరుగుతున్న మండల స్థాయి ఎస్ జీఫ్ క్రీడాపోటీల ముగింపు సందర్భంగా ముఖ్య ముగింపు సందర్భంగా అతిథి గా జిల్లా విద్యాధికారి పాల్గొని మాట్లాడారు. గెలుపొందిన క్రీడా కారులకు బహుమతి ప్రదానం చేశారు. అభినందించారు. మిగతా స్థానాలలో నిలిచిన జట్లను ప్రోత్సాహకరంగా ప్రత్యేకంగా ఉపన్యాసం చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చందా రమేష్, సోషల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపాల్ పి. సుధాకర్ ప్రధానోపాధ్యాయులు శశి కుమార్, రాజు , మనోజ్ కుమార్, కోటి రెడ్డి, ప్రభాకర్, వసంత, విజయ లక్షి ్మ, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాల పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

కోదాడ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:



అత్యున్నత ప్రమాణాలతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందుబాటులో సాంకేతిక విద్యను అందిస్తున్న స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల పై విద్యార్థి సంఘ నాయకుడిగా చలామణి అవుతున్న బట్టు శ్రీహరి తప్పుడు ఆరోపణలు మానుకోవాలని ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోట్యా నాయక్ హెచ్చరించారు. గురువారం పట్టణంలోని వారి కార్యాలయం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత రెండు దశాబ్దాలుగా ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ బాలికలకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన సాంకేతిక విద్యను అందిస్తూ వందలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన విద్యా సంస్థపై ప్రతి సంవత్సరం అడ్మిషన్స్ సమయంలో కొంతమంది చేస్తున్న కక్షపూరిత చర్యలను తీవ్రంగా ఖండించారు. కళాశాలకు అన్ని రకాల అనుమతులు ఉన్నాయని, యాజమాన్యాన్ని, విద్యార్థులను ఇబ్బంది పెట్టాలనే దురుద్దేశంతోనే కొంతమంది పనిగట్టుకుని దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు.సెప్టెంబర్ 1న హైదరాబాదులో హయ్యర్ ఎద్యుకేషన్ తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యు లేషన్ సమావేశానికి కళాశాల యాజమాన్యం హాజరై బయటకు వచ్చిన అనంతరం బట్టు శ్రీహరి అడ్డుకొని ఇబ్బందులకు గురి చేశాడని,శ్రీహరి దౌర్జన్యాలను ఎల్ హెచ్ పి ఎస్ పక్షాన ఖండిస్తున్నట్లు తెలిపారు.కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినిల భవిష్యత్తుతో చెలగాటమాడవద్దని,ఎల్‌హెచ్‌పిఎస్ విద్యార్థినిల కు అండగా ఉంటుం దని తెలిపారు. కళాశాలపై వేసిన అనేక తప్పుడు కేసులను హైకోర్టు కొట్టి వేసిందన్నారు. విద్యా సంస్థపై బ్లాక్ మెయిల్ ధోరణి మానుకోవాల న్నారు. కళాశాల యాజమాన్యం ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచితంగా హాస్టల్ వసతి కల్పించి, విద్యను అందించి మహిళా సాధికారత కు కృషి చేస్తుంద న్నారు.సమస్యలు ఉంటే చర్చలతో పరిష్కరించుకోవాలి తప్ప విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం సరికాదన్నారు. ఈ సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బర్మావత్ రాజు నాయక్,జిల్లా అధ్యక్షులు భూక్య రవి నాయక్, ప్రధాన కార్యదర్శి నాగు నాయక్,నాగరాజు నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## చెన్నకేశవపురంలో అన్నదానం

నడిగూడెం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:



మండలంలోని చెన్నకేశవపురం గ్రామంలో గురువారం శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నవరాత్రుల్లో భాగంగా అన్నదానం చేశారు.ప్రత్యేకంగా నిర్వహించిన పూజల్లో పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. అన్నదానంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం తీర్థప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్, గుజ్జర్లపూడి అర్జునరావు, తుమ్మల సుబ్బారావు,కటికల పుల్లయ్య,రంజి, కృష్ణారావు,భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా గణేష్ నిమజ్జనం

నడిగూడెం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:



మండలంలోని పలు గ్రామాలలో గణేష్ నవరాత్రుల్లో భాగంగా గురువారము గణేష్‌నిమజ్జన శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. నడిగూడెం,బృందావనపురం,సిరిపురం,వల్లపురం, రామచంద్రాపురం, చాకిరాల, రత్నవరం, రామాపురం తదితర గ్రామాలలో పలు వీధుల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు నిమజ్జనం చేశారు. ట్రాక్టర్ల పై విగ్రహాలను ఏర్పాటు చేసి గ్రామ వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరము నిమజ్జన కార్యక్రమం జరిగింది.భక్తులు పెద్ద సంఖ్యలో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. తొమ్మిది రోజులపాటు అత్యంత ఘనంగా వేడుకలను జరిపారు. మండలంలోని రామాపురం గ్రామంలో జరిగిన గణేష్ నిమజ్జనం వేడుకల్లో రాష్ట్ర బిజెపి నాయకురాలు బండారు కవితా రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరము విగ్రహాలను సాగర్ ఎడమ కాలువ, చెరువులలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా అన్నదానాలు నిర్వహించారు.

## ప్రతి రైతు నానో స్ప్రే యూరియా వినియోగించాలి

కోదాడ, సెప్టెంబర్ 4 ,ప్రభాతవార్త:



యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో స్ప్రే యూరియా ఉపయోగించుకోవాలని, స్ప్రే యూరియా వలన దిగుబడి ఎక్కువగా ఉంటుందని సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రశాంతి అన్నారు. గురువారం రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని తమ్మరలో నానో స్ప్రే యూరియా పై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడారు. నానోయూరియా వాడడం వలన వాతావరణ,నీటి,నేల కాలుష్యం తగ్గుతుందని, ఈ స్ప్రే ఆకుల మీద పడటం వలన వెంటనే దాని రిజల్ట్ తో పాటు పొలం వేపుగా ఎదుగుతుందన్నారు.యూరియా వేయడం వలన నేల కాలుష్యము అవుతుందని,అలాగే యూరియా మొక్కకు మొక్కకు మధ్యలో పడటం వలన అది ఉపయోగం లేకుండా పోతుందన్నారు. ఈ స్ప్రే అన్ని వ్యవసాయ సహకార సంఘాలలో లభిస్తున్నాయని, రైతులు ఈ స్ప్రేను వాడి వాతావరణ, నీటి, నేల కాలుష్యాన్ని నివారించడంలో భాగస్వాములు కావాలన్నారు.అనంతరం మగినం రాజు పొలంలో టెస్ట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో రజని,పిఏసిఎస్ చైర్మన్ ఒరుగంటి శ్రీనివాస రెడ్డి, ఏఈఓ నగేష్, మాజీ కౌన్సిలర్ సామినేని నరేష్,కనగాల శ్రీధర్,స్వామినేని వెంకటేశ్వర్లు,కనగాల కొండయ్య,మందరపు నాగేశ్వరరావు, కనగాల పుల్లయ్య, మాతంగి ప్రసాద్, బొల్లు రామకృష్ణ, గోపాల్, లోకేష్, సతీష్, నగేష్, తదితర రైతులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కల్లాఅన్నదానం మిన్న

మునగాల, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:



అన్ని దానాల్లో కల్లా అన్నదానం మిన్న అని అన్నప్రసాద వితరణ ధాత కాసర్ల రాజశేఖర్ నవ్య దంపతులు అన్నారు. గురువారం మండల కేంద్రం లో మధు మెమోరియల్ యూత్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుమారుడు శ్రేయన్స్ మొదటి పుట్టినరోజు వేడుకల సందర్భంగా అన్న ప్రసాదవితరణ కార్యక్రమాన్ని తాము స్వయంగా నిర్వహించినట్లు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా నవరాత్రి ఉత్సవాలు యూత్ ఆధ్వర్యం లో నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు.తొమ్మిది రోజులపాటు గణనాధునికి విశిష్ట పూజలు అందించడం శుభ సూచికమన్నారు.ప్రతి ఒక్కరూ భక్తి ప్రపత్తులతో పూజలు నిర్వహించడం వల్ల మానసిక ప్రశాంతత కలుగుతుం దన్నారు. గణనాథుని కృపకు పాత్రులు కావాలన్నారు .నిమజ్జన వేడుక ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య ప్రముఖుడు రేపాల ప్రసాదరావు మృతి

కోదాడ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:



పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖుడు, మాజీ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ లారీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, స్థానిక అయ్యప్ప దేవాలయ అధ్యక్షుడు రేపాల ప్రసాద రావు (78) గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. వ్యాపార రంగంలోనే కాకుండా పలు సేవా కార్యక్రమాలకు ఆధ్యుడు, పలు సేవా సంఘాలకు సహకారం అందించిన ప్రసాదరావు మృతి పట్టణానికి, వైశ్య సామాజిక వర్గానికి తీరనిలోటని పలువురు పట్టణ ప్రముఖులు, ఆర్యవైశ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రసాదరావు మృతదేహాన్ని ఆర్యవైశ్య ప్రముఖుడు చల్లారామ్మూర్తి టీపీసీసీ డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ ఎమ్మెల్యేలు వేనేపల్లి చందర్రావు బొల్లం మల్లయ్య యాదవ్ ,మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వెంపటి మధు, మాజీ అధ్యక్షులు తెల్లాకుల వెంకటేశ్వరరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు, పైడిమర్రి సత్యబాబు, అవోపా అధ్యక్షుడు ఇమ్మడి రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ కోశాధికారి గరిన శ్రీధర్ ,మిల్లర్లు చిన్నపరెడ్డి, నీల సత్యనారాయణ, లారీ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకట్ నారాయణ, లారీ అసోసియేషన్ బాధ్యులు ఆవుల రామారావు, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు పైడిమర్రి నారాయణరావు, చంటి, పలువురు వైశ్య సంఘ నాయకులు, పట్టణ ప్రముఖులు సందర్శించి నివాళులర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వినాయకుడి ఊరేగింపుల్లో డీజేలకు అనుమతి లేదు

ఎస్సై ప్రవీణ్ కుమార్

మునగాల,సెప్టెంబర్ 4 ,ప్రభాతవార్త:



వినాయకుడి నిమజ్జనంలో భాగంగా ఊరేగింపు లో డీజేలకు అనుమతి లేదని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలను అతిక్రమించి డీజేలను ఏర్పాటు చేస్తే చట్టపర మైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గణేష్ నిమజ్జనాన్ని ఉత్సవ కమిటీ గ్రామ చెరువులు, వాగుల వద్దకు చిన్నపిల్లల ను తీసుకు పోరాదని అన్నారు. మండల కేంద్రంలోని ఎన్ఎస్పి కెనాల్ వద్ద వినాయకుల నిమజ్జనాలకు అనుమతి లేదని ఈ విషయాన్ని మండల ప్రజలు సహకరించి గ్రామాల్లోని చెరువులలో నిమజ్జనం వేడుకలు జరుపుకోవాలని తెలిపారు.మండల ప్రజలు శాంతి భద్రతలను కాపాడుతూ సాంప్రదాయ బద్ధంగా ఉత్సవాలను ఘనంగా చూసుకోవాలన్నారు.

## యూరియా కోసం బారులు తీరిన రైతులు

నడిగూడెం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:



మండలంలోని కాగిత రామచంద్రపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ముందు యూరియా కోసం రైతులు బారులు తీరారు. యూరియాలోడ్ రాగానే సమాచారం తెలుసుకున్న రైతులు సంఘం చుట్టుముట్టారు.పెద్దసంఖ్యలో రైతులు క్యూలో నిలబడ్డారు.ఉన్న స్టాక్ ప్రకారం రైతులకు యూరియా అందజేశారు. సరిపడా యూరియా అందించాలని రైతులు డిమాండ్ చేశారు.అదునులో యూరియా పొలాల్లో చల్లకపోతే ఇబ్బందులు ఏర్పడతాయంటూ రైతులు యూరియా కోసం ఎగబడ్డారు.

## రైతులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

కట్టంగూర్, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త)



గత కొన్నిరోజులుగా యూరియా కోసం రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నా, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోక పోవటం చాలా దుర్మార్గమని టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, మేకల రమేష్ లు విమర్శించారు. రాష్ట్రంలో నేడు రైతాంగం రోజుల తరబడి యూరియా కోసం రాత్రి నుండే లైన్లలో నిలబడి నానయాతన పడుతుంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టించు కోకుండా పైగా వీళ్ల అసలు రైతులే కారు, టిఆర్ఎస్ పార్టీ వారు కావాలనే మాపై దుష్ప్రచారం చేస్తుంద్రు అని తప్పుడు ఆరోపణలు చేస్తున్నా రన్నారు. కట్టంగూర్ మండల కేంద్రంలో గురువారం యూరియా కోసం తెల్లవారు జామున నుండి రైతులు క్యూలో నిలబడ్డ రైతుల బాధలైన మీకళ్లకు కనబడుట లేదా అని వారు ప్రశ్నించారు. ఆనాడు కెసిఆర్ ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడైనా కన్పించిందా అన్నారు. సమైక్య రాష్ట్రంలో రైతులు ఎన్ని కష్టాలు పడ్డారో, నేడు కాంగ్రెస్ పాలనలో అన్ని కష్టాలు పడుతున్నారు. ఇదేనా ప్రజాపాలన ఇదేనా మీరు తీసుకొచ్చిన మార్పు అని వారు ప్రశ్నించారు. తక్షణమే రైతులకు సరిపడా యూరియా అందించి అన్నం పెట్టె అన్నదాతలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## వైభవంగా అర్చనలు, అభిషేకములు, హోమములు



మేళ్లచెరువు సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీవాసవిభవన్‌లో గురువారం గణపతిస్వామివారి నవరాత్రుల ఉత్సవముల 9వ రోజు కార్యక్రమాల్లో భాగంగా గోళ్ళ శ్రీనివాసరావు పద్మావతి, దామెర నారాయణగుప్త నళిని, వంగవేటి సాయిబాబా శోభ, కొప్పురావూరి సుబ్రహ్మణ్యం శైలజ దంపతులు పీటలపై ఆశీనులు కాగా వేద పండితులు సుద ర్శనం ప్రసాదాచార్యులు శ్రీగణపతిస్వామివారి, శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి, సాయినాథుని స్వామివారి అష్టోత్తర శతనామ అర్చనలు, అభిషేకములు, హోమములు, మంగళ హారతులు, వివిధ పూజా కార్యక్రమాలను జరిపించారు. తదుపరి దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద విత రణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో, అన్ని దేవాలయాలలో, పరిశ్రమల కాలనీలలో గణపతిస్వామివారి నవ రాత్రుల 9వ రోజు ఉత్సవ కార్యక్రమాలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్‌శర్మ, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ప్రశంసాపత్రాలు అందుకున్న ఉపాధ్యాయులు

మేళ్లచెరువు సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త)



మండలస్థాయి టీఎల్ఎం మేళాలలో జిల్లా స్థాయికి ఎంపికైన 10 మంది ఉపాధ్యాయులు గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి టిఎల్ఎం మే ళా కార్యక్రమంలో ప్రశంసాపత్రాలను అందుకున్నారని మండల విద్యాధికారి కాకమాను వెంకటరెడ్డి తెలిపారు. పూర్ణిమ, శబానా, కృష్ణవేణి, శ్రీలక్ష్మి, రాజేశ్వరి, శ్రీనివాస్, యాదగిరి, నాగేశ్వరరావు, జాన్‌మియా, రూప్లా జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా టిఎల్ఎం మేళా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. ఈ సంద ర్భంగా మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## మండపాలలో ప్రత్యేక పూజలు.. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి..

..నార్కెట్‌పల్లి సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త)



పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీ నందు నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పాల్గొని. విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత్వానికి ఆత్మీయతకు అనుబంధానికి పండుగలు నిదర్శనమని అన్నారు. ఆయన వెంట దుబ్బాక శ్రీధర్.పుల్లెంల మహేష్. బొబ్బలి శ్రవణ్. బొబ్బలి దేవేందర్. పుల్లెంల రాజు. బొబ్బలి మల్లేష్. కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

కట్టంగూర్, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త)



వర్షాకాలంలో గ్రామాల్లోని ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా వైద్య సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కట్టంగూర్ మండల ప్రత్యేక అధికారి జి.సతీష్ కుమార్ అన్నారు. గురువారం కట్టంగూర్ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రాన్ని సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను వైద్యాధికారి బి.శ్వేతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు, పాఠశాల విద్యార్థులకు వైద్య సిబ్బంది మెరుగైన వైద్యం అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించడంతో పాటు పాఠశాల విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే మండలంలోని పిఏసియస్ కేంద్రంలో యూరియా సరఫరా జరిగే విధానం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులకు, పోలీసు వారికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాష్ రావు, సీహెచ్ఓ నర్సింహారావు, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గణపతి పూజా కార్యక్రమంలో వెంకట్ రెడ్డి..



.....!!ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 4

ఈ రోజు నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఆఫీసర్ కాలనసంతోష్ నగర్ పోరెండ్ల శివ నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర స్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బోళ్ల వెంకట్ రెడ్డి. ఉమ్మడి నల్గొండ జిల్లావ్ డిసిఎంఎస్ చైర్మన్. అనంతరం వారు మాట్లాడుతూ ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని భక్తిశ్రద్ధలతో సంతోషంగా నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని అన్నారు. ఆ వినాయకుడు ఆశీస్సులు ప్రజలందరూ పొందాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దైద రవీందర్, గార్లపాటి రవీందర్ రెడ్డి, నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుచల్లా జీవన రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుముద్దం విజయ్, యువజన కాంగ్రెస్ నాయకులు మరియు కాలనీ వాసులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు బెల్ట్‌లు, ఐడికార్డులు పంపిణీ

మేళ్లచెరువు సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త)



మండలంలోని రేవూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురు వారం విద్యార్థు లందరికీ బెల్ట్‌లు, ఐడి కార్డులు, డైరీలు, వాటర్ బాటిళ్లు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఫాతిమా, నర్సింహారావు, రంగరాజు, రామలింగేశ్వరరావు, శ్రీనివాసరావు, తబిత, రవి, నాగవాసినితోపాటు విద్యార్థు లు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.



మఠంపల్లి. సెప్టెంబర్ 04 (ప్రభాతవార్త)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నృసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నృసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు,ఆలయ సిబ్బంది, భక్తులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాములుకు జెండా కప్పి నివాళులర్పించిన మాజీ జెడ్పీటీసి.



.. నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 4

నార్కట్పల్లి పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు లింగాల రాములు అకాల మరణం చెందిన ఆయన మృతదేహానికి. పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కాంగ్రెస్ పార్టీ మూడు రంగుల జెండా పార్థివ దేహం మీద కప్పి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన. రాములు తాను అది తెలిసినప్పటినుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాడని. ఎంతోమంది ఎన్నో పార్టీలు మారినా తాను మాత్రం పార్టీ మారలేదని కాంగ్రెస్ పార్టీ ఆయనకు కూడా పడి ఉంటుందని. చకిలం శ్రీనివాసరావు( పంతులు) రాజకీయ నుండి తాను కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నాడని. అన్నారు.ఆయన వెంట మేడబోయిన రాంబాబు. బద్దుల బిక్షం దైద నాగరాజు, ధోని భాయ్.ముంతపాపయ్య యాదవ్. మంద మారయ్య. లింగాల రమేష్. మాదాసు నరసింహా. చిరుమర్తి బిక్షం. జనగా పెద్ద బిక్షం. ఇప్పలపల్లి దుర్గయ్య.మంద ఈదయ్య. కొప్పు నరసింహ గౌడ్ సిరుపంగి స్వామి. కొప్పు రాము. బొబ్బలి లింగయ్య. మేకల గోపాలు.తెలుసూరి నరసింహా. దూదిమెట్ల వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి.

ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 4

విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం నందు ప్రతిష్టాపన చేసిన మట్టి గణపతి,విగ్రహంవద్ద గురువారం నాడు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారి ఆశీస్సులు.తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ప్రజలందరికీ,ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని విఘ్నేశ్వరుడిని వేడుకున్నారు.గణపతి నిమజ్జన శోభయాత్ర ప్రశాంతంగా అంగరంగ వైభవంగా జరుపుకోవాలని కోరారు. ఈ పూజా కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏసు పాదం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, గాజుల శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు

## ప్రజా నాయకుడు రాములు మాజీ ఎమ్మెల్యే..

. నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 4

నార్కెట్‌పల్లి పట్టణ చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగాల రాములు కాంగ్రెస్ పార్టీలో ఎంతో సీనియర్ నాయకుడని. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందినట్లు తెలవగానే ఎంతో బాధాకరంగా అనిపించిందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం రాములు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో దుబ్బాక శ్రీధర్ బొబ్బలి గిరి మంద సుధాకర్. బొబ్బలి దేవేందర్ మల్లేష్. నడింపల్లి నాగరాజు. తదితరులు ఉన్నారు.

# బ్యాంకు లావాదేవీలపై అవగాహన సదస్సు



**చండూరు,4సెప్టెంబర్,(ప్రభాతవార్త):** నాబార్డు ,జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆధ్వర్యంలో గురువారం అక్షరాస్యత,నగదు రహిత లావాదేవీలపై అవగాహన సదస్సును రైతుసేవా సహకారసంఘం చందూరు బ్యాంకునందు నిర్వహించారు.కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సంఘం అధ్యక్షులు,జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ కోడి సుష్మ వెంకన్న పాల్గొని మాట్లాడుతూ మండల రైతు సోదరులకు అక్షరాస్యత,నగదు రహిత లావాదేవీలగురించి తెలియజేస్తూ,జిల్లా కేంద్రసహకార బ్యాంకువారు అందిస్తున్న సేవలనురైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు .రైతులకు మార్టిగేజ్‌లోన్, ఎడ్యుకేషన్‌లోన్,గోల్డ్‌లోన్ సంఘంద్వారా క్రాప్‌లోన్ గతంలో ఇస్తున్న లోన్‌ల కన్నా ప్రస్తుతం అధికంగా ఇవ్వడం జరుగుతుందని,సంఘం పురోగతికి సహకరిస్తున్న రైతు సోదరులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ప్రస్తుత పాలకవర్గం సంవత్సరానికి దాదాపు 60లక్షల వరకు క్రాప్‌లోన్‌లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.క్రాప్‌లోన్‌కు వచ్చిన ప్రతిఒక్కరైతుకు ఇవ్వడం జరుగుతుందని,రైతుసోదరులు గమనించి సంఘం,బ్యాంకు పురోగతికి తోడ్పడాలని,రైతుల సహకారంతో మరిన్ని సేవలను ముందుకు తీసుకువస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీసిసిబి బ్రాంచ్ చందూరు మేనేజర్ అనుముల భరత్,సంఘం సెక్రటరీ పాల్వాయి అమరేందర్‌రెడ్డి,ఇఫ్కో టోక్యో ఇన్సూరెన్స్ మేనేజర్,సిబ్బంది,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘానికి నిధులు.... ఘనంగా శంకుస్థాపన



**గట్టుప్పల్,4సెప్టెంబర్,(ప్రభాతవార్త):** గట్టుప్పల్ మండలం కేంద్రంలోని కురుమసంఘం భవనానికి స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిధులనుండి రూ.5లక్షలు కేటాయించారు.ఈ నిధులతో భవన మిగిలిన పనులు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా కురుమ సంఘం అధ్యక్షుడు కుండె సత్తయ్య ఆధ్వర్యంలో గురువారం భవనానికి కొబ్బరికాయకొట్టి శంఖుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అనంతరం సత్తయ్య మాట్లాడుతూ నిధుల మంజూరుకు సహకరించిన జిల్లా కాంగ్రెస్ జిల్లా నాయకుడు దండు యాదగిరి,గట్టుప్పల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నామని గన్నాథం,ఉపాధ్యక్షుడు రావుల రమేష్, గ్రామశాఖ అధ్యక్షుడు సామల యాదయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కురుమసంఘం నాయకులు కుండె చిన్న సత్తయ్య,పెద్ద కురుమ శ్రీశైలం,చెరోజి మల్లేష్,బండారు శ్రీశైలం,వెంకటేష్,మందుల అశోక్,శంకర్, నరేష్, బోడిసె సత్యనారాయణ, బండ వేణు,కుండె రాజు,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి సహకరించిన సైదులు



**మునుగోడు సెప్టెంబర్ 04 ప్రభాత వార్త**

మునుగోడు మండల కేంద్రంలోని గాంధీనగర్‌లో బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక నవరాత్రి



ఉత్సవాలల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు గురువారం అన్నదాన కార్యక్రమాన్ని సహకరించారు.ఈ సందర్భంగా సైదులు గణపతికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానాన్ని నిర్వహించారు.ఉత్సవాలలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, యువజన సంఘం సభ్యులు మాలమ్మ దుబ్బ రవి వర్మ, బొల్లేం నరసింహ, దుబ్బ రాజశేఖర్, పందుల రాజేష్, పందుల శ్రీను, పందుల తిరుపతి, మారేపల్లి రాకేష్, పోలే అరుణ్, గడ్డం లింగస్వామి, మారేపల్లి నవీన్, కురుమతి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని పూజా కార్యక్రమంలో మాధవరెడ్డి

**కొండమల్లేపల్లి,4సెప్టెంబర్,(ప్రభాతవార్త):** కొండమల్లేపల్లిలోని శివజ్యోతినగర్ కాలనీలో నిర్వహించిన గణనాథుని



పూజా కార్యక్రమంలో శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయ చైర్మన్,పిసిసి మాజీ రాష్ట్ర కార్యదర్శి నాయిని మాధవరెడ్డి పాల్గొన్నారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా భక్తి శ్రద్ధలతో పాల్గొనడం చాలా సంతోష కరంఉందని,ప్రజలందరూ ఆయురారో గ్యాలతో, సుఖసంతో షాలతో, పాడిపంటలతో సమృద్ధిగా పండాలని ఆ గణనాధున్ని మనసారా కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఉట్కూరి వేమనరెడ్డి,నాగార్జునరెడ్డి,పాశం మల్లారెడ్డి, శేఖర్‌రెడ్డి, శివ,సూర్య ప్రకాష్,జంగారెడ్డి,వేణుగోపాల్‌రెడ్డి,జై శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమార్చన పూజ కార్యక్రమం



**చండూరు,4సెప్టెంబర్,(ప్రభాతవార్త):** చండూరు మున్సిపల్‌గల అయ్యప్ప నగర్‌లో తోకల వెంకన్న నివాసంవద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపంవద్ద గురువారం మున్సిపల్ మాజీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.మహిళలు అధికసంఖ్యలో కుంకుమార్చన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో వడ్డేపల్లి గోపాల్‌గౌడ్, బోయపల్లి హనుమంతు,నర్సింగ్ నరసింహులు పాల్గొన్నారు.

## మైనర్‌బాలికపై అత్యాచార ఘటనలో నిందితునికి జైలుశిక్ష,జరిమానా..

**చండూరు రూరల్,4సెప్టెంబర్,(ప్రభాతవార్త):** మైనర్‌బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి కోర్టు 20 సంవత్సరాల కఠిన జైలుశిక్ష,35వేల రూపాయల జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు.చండూరు మండలం దోనిపాముల గ్రామానికి చెందిన ఇద్దయ్య అనే వ్యక్తి 18-12-2016 మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడగా,బాధితురాలి తల్లి ఫిర్యాదుమేరకు చండూరు పోలీస్‌స్టేషన్‌లో నిందితుడిపై పోక్సో ఆక్ట్ కేసు నమోదు అయినట్లు తెలిపారు.విచారణ అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా,నేరం ఋజువుకావడంతో ఎస్సీ,ఎస్టీ కోర్టు నిందితునికి 20సంవత్సరాల కఠిన కారాగారశిక్షతోపాటు 35వేల రూపాయల జరిమానా బాధితురాలికి 10లక్షల రూపాయలను పరిహారం అందించాలని తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ తెలిపారు.సరైన సాక్ష్యాధారాలతో నిందితుడికి శిక్షపడేలా చేసిన సిఐ రమేష్‌కుమార్,ఎస్ఐ భాస్కర్‌రెడ్డి,నల్లగొండ డిఎస్పీ శివరాంరెడ్డి,చండూరు సిఐ ఆదిరెడ్డి,ఎస్ఐ నర్సింగ్ వెంకన్న,పిపి వేముల రంజిత్‌కుమార్,సిడిఓ రామాంజనేయులు,లైజన్ అధికారులు, లీగల్ ఆఫీసర్,భరోసా సెంటర్ కె.కల్పన,పి.నరేందర్,ఎన్.మల్లిఖార్జున్‌లను ఎస్పీ అభినందించారు.

మునుగోడు డివిజన్ వార్త

## విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు



**చండూరు,4సెప్టెంబర్,(ప్రభాతవార్త):** చండూరు మున్సిపాలిటీలోగల శివాజీనగర్ గణేష్‌మండపంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చండూరు ఆర్డీవో శ్రీదేవి,నాంపల్లి ఎమ్మార్వో దేవాసింగ్‌లు పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సన్‌షైన్ విద్యాసంస్థల చైర్మన్ కోడి వెంకన్న,గోన నరసింహారావు,ఇడికూడ రవి,కాలనీవాసులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## డాన్‌బోస్కో కళాశాలలో టీచర్స్‌డే సెలబ్రేషన్స్



**చండూరు,4సెప్టెంబర్,(ప్రభాతవార్త):** చండూరు మున్సిపాలిటీలో గల డాన్‌బోస్కో కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా టీచర్స్‌డేను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో అత్యంత పవిత్రమైనదని,విద్యార్థులకు మార్గదర్శకత్వాన్ని సూచించే సామాజిక నిర్మాతలు ఉపాధ్యాయులని.విద్యార్థులకు పునర్జన్మను ఇస్తారని కొనియాడారు.ప్రిన్సిపాల్ ఫాదర్ విల్సన్ మాట్లాడుతూ ఈ కళాశాలలో బోధిస్తున్నవారందరూ ఉత్తమ ఉపాధ్యాయులని,వారి సేవలను అభినందించారు.విద్యార్థులు అధ్యాపకులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అదేవిధంగా అధ్యాపకులందరినీ యాజమాన్యం,విద్యార్థులు శాలువాలతో సత్కరించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యకలాపాలను ప్రదర్శించారు.

## ఘనంగా గణేషుని పూజలు

**చండూరు రూరల్,4సెప్టెంబర్,(ప్రభాతవార్త):**



తాస్కానిగూడెం గ్రామంలో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు అబ్బనబోయిన అంజయ్యయాదవ్ సాయమ్మ దంపతుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా గణేషునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అబ్బనబోయిన రమేష్,దివ్య,రేణుక,రితన్య,పురోహితులు,ప్రభులు పాల్గొన్నారు.

## డిజె వాహనం సీజ్

**చండూరు రూరల్,4సెప్టెంబర్,(ప్రభాతవార్త):** చండూరు మండలంలోగల పుల్లెంల గ్రామంలో బుధవారం రాత్రి వినాయకుడి శోభాయాత్రలో ప్రభుత్వ ఉత్తర్వులు,పోలీస్‌వారి సూచనలు ఉల్లంఘించి డిజెవాడినందుకు డిజె ఆపరేటర్ పాక సాయికుమార్,డిజె ఓనర్ బద్దుల సైదులుపై కేసు నమోదు చేసి,డిజెతో ఉన్న వాహనాన్ని పోలీసులు సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఎన్.వెంకన్న మాట్లాడుతూ శుక్రవారం జరిగే గణేష్‌శోభా యాత్రలో ఎవరైనా ప్రభుత్వ ఉత్తర్వులు,పోలీస్‌వారి సూచనలు ఉల్లంఘించి డిజెలను నడిపిస్తే వారి డిజెలను సీజ్ చేయడమేకాకుండా,వారిపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,తదితరులు ఉన్నారు.

## గణిత విభాగం నిర్వహించిన జాతీయ సదస్సు రెండవ రోజు

. నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 4



సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కర్ణాటక అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాసులు బల్లెం, ప్రొఫెసర్ కాత్యాయని యోగివేమన యూనివర్సిటీ మరియు ప్రొఫెసర్ విజయ బాలాజీ అన్న యూనివర్సిటీ వారి యొక్క గణిత పరిశోధన మరియు భవిష్యత్తులో గణితం పై వస్తున్న అనువర్తనాల గురించి పరిశోధక విద్యార్థులు అధ్యాపకులు మరియు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వివిధ యూనివర్సిటీల పరిశోధక విద్యార్థులు వారి యొక్క పరిశోధక పత్రాలను సమర్పించిన తర్వాత జరిగిన ముగింపు కార్యక్రమానికి జాతీయ సదస్సు కన్వీనర్ డాక్టర్ మద్దిలేటి పసుపుల అధ్యక్షత వహించగా హాజరైన సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ గణిత విభాగం చేపట్టిన ఈ రెండు రోజుల జాతీయ సదస్సు ఏపీటీఎస్ఎంఎస్ సమన్వయంతో, తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆర్థిక సహకారంతో జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ యూనివర్సిటీల నుంచి విచ్చేసిన వివిధ ప్రొఫెసర్ చెప్పిన అంశాలు విద్యార్థులను పరిశోధక విద్యార్థులను చాలా ఉపయోగకరమని భవిష్యత్తులో గణిత విభాగం ఇదే విధంగా ఇంకా మంచి కార్యక్రమాలు చేయాలని వారందరికీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ సదస్సును విజయవంతం చేసిన గణిత అధ్యాపకులను ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ మరియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల్ రవి గారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్స్ డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి, డాక్టర్ డి హైమావతి మరియు గణిత అధ్యాపకులు డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ ఎన్ కిరణ్ కుమార్ మరియు డాక్టర్ రామచంద్ర గణిత అధ్యాపకుడు ఎన్జీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకుని మృతి పట్ల సంతాపం, ఆర్థిక సహాయం

నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 4



నార్కెట్ పల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల రాములు అనారోగ్యంతో గురువారం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతూ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. సీనియర్ నాయకులు జాల మంజుల సైదు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, తాజా మాజీ ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి ,సట్టు సత్తయ్య , వేముల నర్సింహా , వేముల సత్తయ్య,యానాల రాంరెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరి రవీందర్ , పుల్లెంల శ్రీనివాస్ , వడ్డే గోని నర్సింహ,కమ్మంపాటి రాములు,భాశెట్టి శ్రీనివాస్, మాజీ పట్టణం అధ్యక్షులు ప్రజ్ఞాపూరం సత్యనారాయణ, ఎస్.కె సమ్మద్,ఐతరాజు వెంకన్న ,శ్రీపతి గణేష్ ,ప్రజ్ఞాపురం విజయ్ సింహ, బోడ శంకర్ , బకరం జాని ,జెనిగా శివ శంకర్ ,గెల్లి మల్లేష్, జిల్లా మహేష్ , జిల్లా చిన్న ,కల్లూరి నాగరాజు ,బొజ్జ నాగరాజు,లింగాల దేవేందర్ , మంద నాగరాజు , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని వద్దా ప్రత్యేక పూజలో రేగట్టే..

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 4



నార్కట్ పల్లి మండల కేంద్రంలోని అయ్యప్ప కాలనీ లో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు పాల్గొన్న మాజీ గ్రంథాలయ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి వారితోపాటు మాజీ ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య గౌడ్, పాశం సత్తిరెడ్డి, సోమ మధుసూదన్ రెడ్డి, పూజ కార్యక్రమం అనంతరం అయ్యప్ప సొసైటీ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సొసైటీ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్, బాణాల భాస్కర్ రెడ్డి, బండారు చందు, జెనిగా నాగరాజు,అలుగుబెల్లి నర్సిరెడ్డి, పుల్లెంల ప్రసాద్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## యధావిధి గానే వేణుగోపాలుని కళ్యాణం..

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 4

శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానము న 7/9/2025 న పౌర్ణమి మాస కళ్యాణము యధావిధిగా జరుగుతుంది. కానీ ఆరోజు చంద్రగ్రహణం ఉన్నందువలన 9:00 గంటలకు మాస కళ్యాణము ప్రారంభము కానున్నది 12 గంటలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమము ఉన్నది. కాబట్టి భక్తులు గమనించి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.అలాగే పౌర్ణమినాడు చంద్రగ్రహణం ఉన్నందువలన 12 గంటలకు శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి ఆలయము పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయమును మూసివేసి తదుపరి రోజు అనగా 8/9/2025న ఉదయం 6 గంటలకు స్వామి వారి పూజా కార్యక్రమాలు యధావిధిగా జరుగుతాయి భక్తులు గమనించగలరని.వ్యవస్థాపక చైర్మన్ శ్రీ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి.కార్యనిర్వాహక అధికారి చిట్టెడి వెంకటరెడ్డి. తెలిపారు.

## రాములు కు శ్రద్ధాంజలి..

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 4



నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగాల రాములు అనారోగ్యంతో మృతి చెందగా గురువారం ,చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్. వారి మృతదేహానికి పూలమాల వేసి , ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం బయో కెమిస్ట్రీ విభాగంలో పీహెచ్డీ.

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 4

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం బయో కెమిస్ట్రీ అధ్యాపకులు రామచందర్ గౌడ్ పర్యవేక్షణలో "బయో ఫిజికల్ ఇంటరాక్షన్స్ బిట్వీన్ గ్రీన్



కో బాల్ట్ నిఖిల్ బై మెటాలిక్ నానో పార్టికల్స్ విత్ సం బయో మాలిక్యుల్స్ " అనే అంశంపై పరిశోధించి, తన పరిశోధన పత్రాన్ని సమర్పించిన వెల్మకన్ని రాణి పద్మిని డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఎం జి యు బయో కెమిస్ట్రీ విభాగం నుండి మొట్టమొదటి పర్యావరణహిత పరిశోధనకు గాను డాక్టరేట్ పట్టా అందుకున్నారు. సూర్యాపేట వాస్తవ్యులు న్యాయవాది వి ఎల్ బి కేసరి, శ్రీమతి శ్రీలక్ష్మి ల కుమార్తె రాణి పద్మిని ప్రాథమిక విద్య లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థ సూర్యాపేటలో అనంతరం డిగ్రీ మరియు పీజీ సెయింట్ ఫాయిస్ కళాశాల హైదరాబాదులో పూర్తి చేశారు. ఈత, తాటి నుండి సేకరించిన వృక్ష ఆధారిత నికెల్ మరియు కోబాల్ట్ సూక్ష్మ పదార్థాలలో ఔషధ గుణాలు ఉన్నట్లు గుర్తించారు. యాంటీ మైక్రోబియల్ యాంటీ క్యాన్సర్ మరియు యాంటాక్సిడెంట్ గుణాలను గుర్తించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, బయో కెమిస్ట్రీ విభాగం అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు అభినందనలు తెలిపారు.




## సమస్యలు పరిష్కరించాలంటూ కమిషనర్ కు వినతి



చిట్యాల, సెప్టెంబర్ 4, ప్రభాతవా

మున్సిపాలిటీ నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ బిజెపి నాయకులు మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. వార్డులోని సిసి రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, ఒకటో వార్డులో ఏర్పాటుచేసిన డంపింగ్ యార్డ్ తరలించడం, అమృత్ విషయంలో చేపట్టిన వాటర్ ట్యాంక్ లో పనులు పూర్తి చేసి మంచి మంచి సమస్యలు పరిష్కరించాలని వినతి ద్వారా కోరారు. మున్సిపల్ లోని ప్రభుత్వ భూములను కబ్జా కాకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని, పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ లను మంజూరు చేయాలని, పట్టణానికి ప్రత్యేక సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్, మాస శ్రీనివాస్, చికిలంమెట్ల అశోక్, కన్నెబోయిన మహాలింగం యాదవ్, పల్లె వెంకన్న గౌడ్, గంజి గోవర్ధన్, దామరోజు నాగరాజు, కన్నెబోయిన మురళి తదితరులున్నారు.

## గణపతి నవరాత్రులలో అన్నదానం



చిట్యాల, సెప్టెంబర్ 4, ప్రభాతవా

మున్సిపాలిటీలోని ఏడవ వార్డు ఇందిరా నగర్ కాలనీలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ డిస్ట్రిక్ట్ చైర్మన్ గూడ స్వామి మంజుల దంపతులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, జిట్ట నగేష్ లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సీనియర్ నాయకునికి నివాళులర్పించిన మాజీ ఎంపీపీ.



.. నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 4

నార్కెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగాల రాములు గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు ఆయనకు నివాళులర్పించారు. మండల మాజీ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి లింగాల రాములు మృతదేహాన్ని సందర్శించి పూలమాల అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు ఆయనతో తనకున్న అనుబంధాన్ని నిమర వేసుకొని అశ్రునివాళ్లు నడిపించిన. నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు వడ్డేపల్లి నాగరాజు, ఎస్.కె జానీ,నల్ల సతీష్, బైరెడ్డి శామ్ సుందర్ రెడ్డి, టిడిపి నాయకులు లింగాల యాదయ్య,గ్రామ పెద్దలు వున్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పోషకాహార అవగాహన కార్యక్రమం



నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 4 :
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నల్గొండలో గురువారం వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ పోషణ వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి నల్గొండ గవర్నమెంట్ మెడికల్ కళాశాలకు చెందిన ఫోరెన్సిక్, టాక్సికాలజీ విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ యం. వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులలో వివిధ రకాల పోషక పదార్థాలు, సమతుల్య ఆహారం, మెరుగైన జీవనశైలి కోసం యోగా, వ్యాయామం లాంటి విషయాలపై దృష్టి సారించాలని, పోషక ఆహారలోపం వల్ల కలిగే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే . శ్రీనివాసరాజు మాట్లాడుతూ విద్యార్థినులు తీసుకోవాల్సిన ఆహార పదార్థాల ప్రాముఖ్యతను గురించి వివరించారు. అదేవిధంగా వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ టి .అరవింద మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 1 నుండి 7 వరకు మన దేశంలో జాతీయ పోషకాహార వారోత్సవాలు జరుపుకుంటామని, దీని ఉద్దేశ్యం సమతుల ఆహారం ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం, పోషకాహార లోపాలను నివారించడమన్నారు. కళాశాల తృతీయ సంవత్సరపు విద్యార్థినులు వివిధ రకాల పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, తృణధాన్యాలు, చిరుధాన్యాలు, నట్స్ మొదలైన వృక్ష సంబంధిత అంశాలను ప్రదర్శిస్తూ వాటి పోషక విలువలను చార్ట్ ల ద్వారా వివరించడం జరిగింది. కళాశాల గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ సుంకరి రాజారామ్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, సమతుల్యమైన ఆహారంతో పాటు అన్ని పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకొని తరుచుగా వచ్చే వ్యాధులు డయాబెటిక్స్, ఊబకాయం, రక్తహీనత లాంటి వ్యాధుల బారిన పడకుండా విద్యార్థినులు తమ శారీరక, మానసిక ఉల్లాసానికి బాటలు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి మంజుల, అధ్యాపకులు సంధ్య, సమత, సునీత, సరిత, ఆంజనేయులు, చైతన్య సుధ, సంతోష్, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల రక్తదానం అభినందనీయం

నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 4



:ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకు నందు మెగా రక్తదాన శిబిరాన్ని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసి, ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. రక్తదానం వలన ఆపదలో రక్తం అవసరమైన వారికి సహాయ పడటమే కాక , టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యం.రాజశేఖర్ రెడ్డి, టిజిఈజెఏసి నల్లగొండ జిల్లా ఛైర్మన్ నాగిళ్ల మురళి, టిఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బక్కా శ్రీనివాస చారి, పెరుమాళ్ళ వెంకటేశం, టిఎన్జీఓ జిల్లా జనరల్ సెక్రటరీ శేఖర్ రెడ్డి, భిక్షం, వార్డెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రణదేవె, నర్రా శేఖర్ రెడ్డి, గేర నర్సింహ, నలపరాజు వెంకన్న, రాచమల్ల రమాదేవి, పగిళ్ల సైదులు, కొమర్రాజు సైదులు, యం. మురళయ్య, ఎరనాగుల సైదులు, స్టడీ సర్కిల్ కన్వీనర్ రాగి రాకేష్, టిఎస్‌యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీలు

...చింతపల్లి సెప్టెంబర్ 4 ప్రభాత వార్త :
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా జరిగిన 69వ ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడలు గురువారం నాటికి ఘనంగా ముగిశాయి. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ నీరుడు అంజయ్య బహుమతులను అందజేశారు.అండర్ 14, అండర్ 17 విభాగాలలో విద్యార్థిని విద్యార్థులకు క్రీడలు నిర్వహించగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు హోరా హోరి గా పోటీ పడగా వివిధ క్రీడలలో ప్రతిభ కనబరిచిన పాఠశాలల జట్లు విజేతలుగా నిలిచారు. కుర్మేడు హై స్కూల్ బాయ్స్ అండర్-17, అండర్-14 కబడ్డీ, గర్ల్స్ అండర్-17 కబడ్డీ, చింతపల్లి హై స్కూల్ బాయ్స్ అండర్-14 కబడ్డీ, గర్ల్స్ అండర్-14 కబడ్డీ, వి.టి.నగర్ హై స్కూల్ గర్ల్స్ వాలీబాల్, బాయ్స్ వాలీబాల్, గర్ల్స్ ఖోఖో, బాయ్స్ ఖోఖో,వింజమూర్ హై స్కూల్ గర్ల్స్ వాలీబాల్ అండర్ 14,17, గర్ల్స్ ఖోఖో, బాయ్స్ ఖోఖో అండర్ 14,17, గడియగౌరారం హై స్కూల్ అండర్-17 గర్ల్స్ కబడ్డీ (రన్నరప్), తీదేడ్ హై స్కూల్ అండర్-17 బాయ్స్ కబడ్డీ (రన్నరప్) తెలంగాణ మోడల్ స్కూల్



చింతపల్లి ( వాలీబాల్ అండర్ 17 బాయ్స్), కేజీబీవీ అండర్-14 గర్ల్స్ ఖోఖో విజేతలుగా నిలిచారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.క్రీడలను విజయవంతంగా నిర్వహించిన చింతపల్లి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రమావత్ లక్ష్మి ,పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమానికి బహుమతి ప్రదానం,విద్యార్థులకు భోజన వసతి కల్పించిన హైదరాబాద్ కర్మన్ ఘట్ హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ నల్ల రఘుమా రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఓటమి గెలుపుకు నాంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రామావత్ లక్ష్మి , వీటి నగర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కృష్ణమ్మ, కుర్మపల్లి ప్రధానోపాధ్యాయులు పద్మాచారి, తీదేడు ప్రధానోపాధ్యాయులు సురేందర్, కుర్మేడు ప్రధానోపాధ్యాయులు అనంత రెడ్డి, వివిధ పాఠశాలల పీడీ, పి ఈ టి లు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని విగ్రహానికి బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వినతి

నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 4 :



బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఉన్న రామగిరిలో వినాయక మండపంలో వినాయకుడికి వినతి పత్రం అందజేసారు. జనాభాలో మేమెంతో మాకంత వాటా చట్టసభల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మంచి మనసుని ప్రసాదించాలని కోరారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ విఘ్నేశ్వర మహారాజ్ కి బీసీలు తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల కు చెందిన వారము 110 కులాల పైగా ఉన్నాము మొత్తం జనాభాలో సుమారు 60 శాతం ఉన్నదని ప్రాథమికంగా ప్రభుత్వ అంచనాలున్నాయని విన్నవించారు. గత 75 సంవత్సరాల నుండి కేవలం జెండాలు మోసే కార్యకర్త లాగానే అన్ని రాజకీయ పార్టీలు బీసీలని వాడుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మున్నాస్ వినయ్ కుమార్, కన్నబోయిన రాజ్ కుమార్ యాదవ్, రమేష్, పృథ్వీరాజ్, ప్రభాకర్, జితేందర్, వినయ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలి

.. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 4 :




వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను భాజపా వక్రీకరిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ విమర్శించారు. గురువారం నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవన్లో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో గాని వీర తెలంగాణ సాయుధ పోరాటంలో గాని భాజపా నాయకులు ఎవరు పాల్గొనలేదని చెప్పారు. ప్రజల చరిత్రను వక్రీకరించడంలో భాజపా అందెవేసిన చేయిగా ఉందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరించడానికి తప్పుపట్టారనీ, ఆ పోరాటము అంతా దున్నేవాడికే భూమి మరియు స్వేచ్ఛ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. భూమి భుక్తి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాలను సెప్టెంబర్ 10 నుండి 17 వరకు తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్నామని, వార్షికోత్సవ సభలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా పెండింగ్ ప్రాజెక్టు అయినా శ్రీశైలం సొరంగం మార్గం పనులను ప్రారంభించాలని, కాల పరిమితి నిర్ణయించి పూర్తి చేయాలన్నారు. శాసనసభలో వెనకబడిన తరగతులకు 42!! రిజర్వేషన్ల చట్టం చేసి గవర్నర్ దగ్గరకు పంపినా, గవర్నర్ వెంటనే సంతకం చేయాలని అఖిలపక్ష పార్టీలు కోరిన నిర్ణయం తీసుకోకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత అత్యధికంగా ఉన్నదని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి రైతాంగానికి యూరియా కొరత లేకుండా బాధ్యత తీసుకుని విధంగా ప్రభుత్వం వ్యవహరించాలని వారు సూచించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేశం, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి, చిన్నపాక లక్ష్మీ నారాయణ, వీరపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యాటక క్షేత్రంలో కోతులు, కుక్కల హల్చల్

నాగార్జునసాగర్ ప్రభాతవార్త సెప్టెంబర్ 4
ప్రపంచ పర్యాటక క్షేత్రమైన నాగార్జునసాగర్ లో కోతులు, కుక్కలు దాడులతో అక్కడ నివసిస్తున్న ప్రజలు, పర్యాటకులు భయభ్రాంతులకు గురవుతున్నారు. నాగార్జునసాగర్ డ్యాం అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకులకు కోతులు నుంచి చేదు అనుభవాలు ఎదురవుతున్నాయి. డ్యామ్ గేట్లు పరిసర ప్రాంతాలలో, బుద్ధవనం, విజయ విహార్ అతిథి గృహాల వద్ద కోతులు గుంపులుగా తిరుగుతూ పర్యాటకుల బ్యాగులు, చేతి సంచులు ఎత్తుకెళ్లి చిందరవందర చేస్తున్నాయి, ఎదురు తిరిగితే దాడులకు దిగుతున్నాయి. కృష్ణమ్మ పరవళ్ళు చూస్తూ ప్రకృతిని ఆస్వాదిద్దాం అనుకున్న పర్యాటకుల ఆశలు కోతుల భయంతో ఆవిరైపోతున్నాయి. నాగార్జునసాగర్ కాలనీలలో నివసిస్తున్న ప్రజల బాధలు వర్ణనాతీతం, ఇళ్లల్లో తలుపులు తీసి ఉంటే కోతులు లోపలికి ప్రవేశించి గిన్నెలు, తినుబండారాలు, కూరగాయలు ఎత్తుకు వెళ్తున్నాయి, కోతులకు భయపడి స్త్రీలు, పిల్లలు, వృద్ధులు ఒంటరిగా బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది, స్కూల్ పిల్లలు సైతం కోతులు మరియు కుక్కల దాడులకు గురైన సంఘటనలు కూడా ఉన్నాయి. కోతులు, కుక్కలను నివారించాలని స్కూల్ విద్యార్థులు సైతం ర్యాలీలు నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు అందించిన ఫలితం శూన్యం. మున్సిపల్ అధికారులు కంటి తుడుపు చర్యగా కొన్ని కుక్కలను పట్టి తీసుకువెళ్లి చేతులు దులుపుకున్నారు. వీధి కుక్కలకు కొంతమంది మెడకు బెల్టులు వేయటం వలన కుక్కల్ని పట్టుకెళ్ళ లేకపోతున్నామని మెడకు బెల్టు వేసిన పెంపుడు కుక్కలను తీసుకువెళ్లకూడదన్న నియమంతో అధికారులు ఏమి చేయలేమని చేతులెత్తేస్తున్నారు, వీధి కుక్కలు ద్విచక్ర వాహనాల వెంటపడి ప్రమాదాలు జరిగిన సంఘటనలు చాలానే ఉన్నాయి. కుక్కల దాడిలో గాయపడిన చిన్నారి హారిక పరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది, ఇన్ని సంఘటనలు జరుగుతున్న అధికారులకు చీమకుట్టినట్లైనా లేకపోవడం గమనార్హం. వందమంది విద్యార్థులు వివిధ స్కూల్ ల నుంచి ర్యాలీగా వెళ్లి అటవీ శాఖ అధికారులకు వినతి పత్రం ఇచ్చిన కోతులను పట్టించే విషయమై అటవీ శాఖ అధికారుల నుంచి ఇప్పటికి వరకు ఎటువంటి స్పందన రాకపోవడం గమనార్హం, ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి స్థానికులకు పర్యాటకులకు కోతులు కుక్కల నుంచి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.



# వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

**రెవిన్యూ అదనపు కలెక్టరు జి.వీరా రెడ్డి,**

భువనగిరి సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త)

ప్రభుత్వ నిబంధన లోబడి వినియోగదారులకు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మెరుగైన సేవలు అందించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి అన్నారు. గురువారం ఆయన జిల్లా పౌరసరఫరాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు . గ్యాస్ డెలివరీ బాయ్స్ గ్యాస్ డెలివరీ సమయంలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి మాత్రమే ఛార్జీలు తీసుకోవాలని, అదనపు ఛార్జీలు వసూలు చేయకూడదని సూచించారు. గ్యాస్ సిలిండర్లను బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు కాకుండా, ఇతరులకు డెలివరీ చేయకూడదని తెలిపినారు.రాబోవు పర్వదినాలలో గ్యాస్



సిలిండర్లు సరిపోయేవిధంగాఉంచుకోవలసినదిగా సూచించారు. హోటల్లు , ఇతర వ్యాపార కేంద్రాలలో కమర్షియల్ సిలిండర్లకు బదులు డొమెస్టిక్ సిలిండర్లు డెలివరీ చేయకూడదన్నారు. ఎవరైనా గ్యాస్ ఏజెన్సీ నిరాహకులు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంగించినయెడల క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు .

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లావ్యవసాయ అధికారి

మోత్కూర్ సెప్టెంబర్ 4 (ప్రభాత వార్త)

మోత్కూర్ మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి పి వెంకటరమణ రెడ్డి గురువారం తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కేటాయించిన ఐదు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను పర్యవేక్షి ంచారు. అనంతరం దత్తప్ప గూడెం గ్రామంలోని బొడ్డు గణేష్ రైతు వ్యవసాయ క్షేత్రంలో డిజిటల్ క్రాఫ్ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. పాలడుగు గ్రామంలోని పొలగం వెంకట్రెడ్డి కురుక్షేత్రంలో నానో యూరియా పై డెమోను డ్రోన్ ద్వారా చేసి రైతులకు యూరియాకు బదులుగా నానో యూరియాను వినియోగించవలసిందిగా రైతులకు



సూచించారు. పంటలు వేసిన రైతులందరూ పంటల నమోదు తప్పనిసరిగా చేసుకోవాల్సిందిగా జిల్లా వ్యవసాయ అధికారి రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వి కీర్తి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం అశోక్ కుమార్, ఆర్ శివ ప్రసాద్, రైతులు ఉపేష్,ఎం రాజిరెడ్డి,బొడ్డు అవిలయ్య, ఉప్పలయ్య,హనుమయ్య సైదులు, తదితరులు పాల్గొన్నారు

# చేనేత సహకార క్లస్టర్ సందర్శించిన జిల్లా జౌళి శాఖ డైరెక్టర్



మోత్కూర్ సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త)

మున్సిపాలిటీలోని చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో చేనేత క్లస్టర్ ఒక కోటి 73 లక్షలతో నిర్మించిన బిల్డింగ్ ని మరియు అందులోని మగ్గాలను యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత జౌళి శాఖ డైరెక్టర్ శ్రీనివాస్ గురువారం సందర్శించి మగ్గాంను పరిశీలించారు . అనంతరంచేనేత కార్మికులతో మాట్లాడి భవిష్యత్తులో చేనేతకు సంబంధించిన ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలకైనా మా తోడ్పాటు ఉంటుందని చేనేత కార్మికులకు సంబంధించిన అన్ని ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూస్తానని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఆయన వెంట ఏడిఓ సంతోష్ మరియు చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపాషి కంటి లక్ష్మీ నరసయ్య చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోచం కన్నయ్య చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షులు వంగరి రాములు ఉపాధ్యక్షులు పసునూరి యాదయ్య చుంచులక్ష్మయ్య చేనేత సహకార సంఘం మేనేజర్ వేముల నరసయ్య రైకన్ పేట సొసైటీ సంఘ అధ్యక్షులు కొక్కుల సత్యనారాయణ వంగరి బాలరాజు పోచంరాజు రేగోటి శ్రీనివాస్ రేగోటి యాదగిరి పసునూరి నారాయణ పసునూరి సురేష్ బందారు వాసు వేముల దశరథ చిందం చంద్రమౌళి బంధనాదం ఇ న్నయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు

# రక్తదానం చేయడం సామాజిక బాధ్యత



మోత్కూర్ సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త)

రక్తదానం చేయడం యువకులు సామాజిక బాధ్యతగా భావించాలని రెడ్ క్రాస్ సొసైటీజిల్లా చైర్మన్ డాక్టర్ లక్ష్మీ నరసింహారెడ్డి అన్నారు. గురువారం టిఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఒక జీవితాన్ని కాపాడిన వారమవుతామని రక్తం లేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువకులు రక్తదానం పట్ల అవగాహన పెంచుకొని విరివిగా రక్తదాన చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సంఘం సామాజిక బాధ్యతగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా శిబిరంలో 33 యూనిట్ల రక్తం సేకరించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి టి గోపాల్ రెడ్డి స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు ఉపాధ్యక్షులు ఏ వెంకటాచారి జిల్లా మాజీ అధ్యక్షులు మిర్యాల దామోదర్ జిల్లా కార్యదర్శి దడిపల్లి వెంకన్న కొంతం శ్రీనివాసు మోత్కూరు ఆత్మకూరు మండల శాఖల అధ్యక్ష కార్యదర్శులు దర్శనం వెంకన్న అన్నారం సత్తయ్య ఆరూరి ఎల్లయ్య దొడ్డి రవికుమార్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా బాధ్యులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి పన్నాల శ్రీనివాస్ రెడ్డి మండల బాధ్యులు ఓ సత్యనాథ్ ముప్పా వెంకటరెడ్డి చేపూరి అనిల్ కుమార్ సూరోజు భాస్కరాచారి చేతరాశి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# రసాల కొమురయ్యకు సీఎంఆర్ఎఫ్ సాయం

భువనగిరి, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త):



భువనగిరి మండలం బస్వాపురం గ్రామానికి చెందిన రసాల కొమురయ్య గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు.ఆయన ప్రస్తుతం హైదరాబాద్ పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్లో ప్రత్యేక వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు.వైద్య ఖర్చులు అధికంగా ఉండటంతో కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి.ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు చేసిన విజ్ఞప్తిని పరిశీలించి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.3,50,000 విలువైన ఎల్వోసీ స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు.ప్రజల ప్రాణాలు రక్షి ంచడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని,ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరూ చికిత్స లేక వేదన చెందకూడదనే ఉద్దేశంతోనే సీఎం సహాయ నిధి రూపంలో అవసరమైన సాయం అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు

# వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

గుండాల సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త)

గుండాల మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణనాథుని పూజా కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .వెల్మజాల గ్రామంలో ఎమ్మెల్యే భక్తులతో కలిసి వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు చేసి, అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో స్వయంగా అన్నం వడ్డించారు.ఆయన గ్రామస్తులతో కలిసి కూర్చుని అన్నప్రసాదం స్వీకరించడం ప్రజల్లో ఉత్సాహాన్ని కలిగించింది.వర్షాలు కురిసి చెరువులు నిండటంతో ప్రకృతిని కృతజ్ఞతతో ఆరాధించే సంప్రదాయంగా గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించడం విశేష ఆకర్షణగా నిలిచింది.ఈ పూజలలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాలు బాగుండడం వల్ల పంటలు పండుతాయని, ఫలితంగా గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు.ఈ ఆనందాన్ని పంచుకోవడంలో పూజలు ముఖ్యమైన భాగాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గుండాల మండల కేంద్రం, సుద్దాల, అనంతారం గ్రామాలువులు మండపాల్లో పూజలు నిర్వహించడమే



కాకుండా, భక్తులతో ప్రత్యక్షంగా కలిసి ఆశీర్వాదాలు పొందారు.గ్రామ ప్రజల సమస్యలను కూడా తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం అధికారులతో చర్చించడానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జావ కృష్ణ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ నూతల విమల వెంకటేశ్వర్లు మాజీ ఎంపీపీలు రావుల హరిత దేవి, నూనె ముంతల వెంకటేశ్వర్లు, సంగి వేణుగోపాల్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులువీరసరపుయాదగిరి గౌడ్, సింగిల్ విండో చైర్మన్ లింగాల భిక్షం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి, నాయకులు కుమ్మరికుంట్ల రాజారత్నం దాన ప్రసాద్ , నూనె ముంతల యాదయ్య, సంఘీ శ్రీనివాస్ యాదవ్, కెమిడీ రవికుమార్, బింగి నగేష్, కాశి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి

**మిస్స యిన బంగారం బాధితురాలుకు అప్పగించిన పోలీసులు**

భువనగిరి రూరల్ సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త)



:భువనగిరి పట్టణ కేంద్రంలోని ఆటోలో 8 తులాల బంగారంతో పాటు రెండువేల నగదు మిస్సయిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామంకి చెందిన పగిడిపల్లి అనిత (భర్త నరేష్) బుధవారం సాయంత్రం భువనగిరి పట్టణంలో ఆటోలో ప్రయాణించిన చేస్తూ తన యొక్క పర్స్ ఆటోలో మిస్సయిందని, దానిలో 8 తులాల బంగారం, రెండు వేల నగదు ఉన్నాయని పట్టణ పోలీస్ స్టేషన్లో బాధితురాలు ఫిర్యాదు చేయగా రంగంలోకి దిగిన పోలీసులు ఆటో డ్రైవర్ను అదుపులోకి తీసుకొని విచారించి ఆటోలో ప్రయాణించిన వ్యక్తులు వివరాలన్నింటిని పరిశీలించిన అనంతరం ఒక్క వృద్ధురాలు తను చేసిన ఫోన్పే ఆధారంగా పట్టుకుని ఆమెను ప్రశ్నించగా తనకు పర్స్ దొరికిందని పోలీసు వారికి ఇవ్వగా అందులో మొత్తం 8 తులాల బంగారం తోపాటు నగదు అందజేయడంతో బాధితురాలకి అప్పగించినట్లు భువనగిరి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపారు.

# గణనాధుల నిమజ్జనాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

బీబీనగర్, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త):

గణనాధుల నిమజ్జన కార్యక్రమాలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెంట్ ఇంజనీర్ ఆర్. సుధీర్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని పెద్ద చెరువు వద్ద గణేష్ ల నిమజ్జనాల కోసం ఏర్పాట్లను గురువారం పరిశీలించారు. ఎలాంటి అంతరాయాలు లేకుండా, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని విధులు నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ అధికారులను అభినందించారు. ప్రజలు నిమజ్జన సమయంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది సలహాలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిడిఈ టి. శ్రీనివాస్, ఏడి సత్యనారాయణ రాజు, ఏఈ మనోహర్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్లు పి. యాదగిరి బి. నరసింహ్మా, రవీందర్ రెడ్డి, ఆర్య బాల నరసింహ్మా, వి. శ్రీనివాస్, రవిందర్ నాయక్, ఎండి. ఇమామ్,లంబ తదితరులు పాల్గొన్నారు.



# సేవాదృక్పథంతో వైద్య సేవలు అందించాలి

.రమా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభించిన మండలి చైర్మన్ గుత్తా





*మిర్యాలగూడ. సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*

వైద్యులు సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణం లోని రెడ్డి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన రమా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి తో కలిసి ప్రారంభించిన గుత్తా మాట్లాడుతూ పేదలు వైద్యున్ని దేవునితో సమానంగా గౌరవిస్తారని, ధనాపేక్ష లేకుండా ప్రజల ఆదరాభిమానాలు పొందాలన్నారు. పేదల వైద్యురాలిగా తన సేవలతో రాష్ట్రస్థాయిలో ఉత్తమ వైద్యురాలిగా అవార్డు పొందిన రమా దేవి యాదవ్, అదునాతన వైద్య సౌకర్యాలతో ఏర్పాటు చేసిన మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కేతావత్ శంకర్ నాయక్, ఎం సి కోటిరెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, పగిడి రామలింగయ్య యాదవ్, దూదిమెట్ల బాలరాజు యాదవ్, ఆస్పత్రి ఎండి బట్టు వెంకటేశ్వర్లు యాదవ్, పాక రాజశేఖర్ యాదవ్, మధుసూదన్ రెడ్డి.న్యాయవాది వెంకట్ యాదవ్. గాయత్రి. మట్టపల్లి శ్రీధర్ గౌడ్. శ్రీనివాస్ యాదవ్.లింగయ్య. ఎల్లయ్య. మురళి యాదవ్ . శ్రీనివాస్ యాదవ్. గోపాలకృష్ణ. తాజా మాజీ కౌన్సిలర్ దేశి రెడ్డి శేఖర్ రెడ్డి.బిక్షం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

. భారీగా నిలిచిపోయిన వాహనాలు...

*మిర్యాలగూడ సెప్టెంబర్ 4 ప్రభాతవా*



యూరియా సరఫరా చేయాలంటూ రైతులు ధర్నా చేసిన సంఘటన మిర్యాలగూడ మండలం తుంగపహాడ్ వద్ద జరిగింది. గత కొన్ని రోజులుగా యూరియా కొరత ఉండటంతో శ్రీనివాస్ నగర్ , లావుడి తండా ,దుబ్బ తండ, సామ్య తండా తుంగపాడు రైతులు యూరియా అందచేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మిర్యాలగూడ హలియా రోడ్డుపై ఆందోళన చేపట్టారు. దీంతో రోడ్డుపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం యూరియా సకాలంలో సరఫరా చేయడం లేదని వాపోయారు. వరి పోలాలకు అదనుదాటిపోతుందని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైన యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సుమారు రెండు గంటల పాటు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో ప్రయాణికులు తీవ ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ గ్రామీణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చచెప్పి ధర్నాను విరమించారు.ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ సైదులు. టిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ మచ్చ గోవర్ధన్. లింగరాజు బాలు నాయక్. చల్ల నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ ఫథకాలను సద్వినియోగపరచుకోవాలి

*మాడుగులపల్లి, సెప్టెంబర్ 04ప్రభాత వార్త*

పేదలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోపరచుకోవాలని ఇంచార్జి ఎంపిడిఓ తెలిపారు. కాంగ్రెస్ ప్రజా పాలన లోనే నిజమైన పేదలకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు లబ్ధి చేకూనుందని, స్థానికశాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి చొరవతో, పాములపాడు గ్రామానికి 41 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించామని,పారదర్శకంనిజమైన పేదలను,అర్హత కలిగిన వారిని లబ్ధిదారులను ఎంపికచేసి,గురువారం ఇంచార్జి ఎంపిడిఓ సంగీత, హోసింగ్ ఎ ఈ జ్యోతి ల సమక్షంలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసినట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సబ్బు హరికృష్ణ రెడ్డి తెలిపారు. కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి,అన్నపూర్ణ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మాండ్ర గిరి యాదవ్, తీగల



సతీష్ యాదవ్, మాజీ సర్పంచ్ పోలిశెట్టి ఉపేందర్, మాజీ ఎంపిటీసీ కళింగ రెడ్డి, కూసు కుంట్ల సైదులు,రావు వెంకట్ రెడ్డి,తోట సత్తి రెడ్డి, కరుణాకర్ రెడ్డి, అంబేద్కర్, మామిడి సైదులు,మొదలగువారున్నారు.

## ఉద్యోగి గంగమ్మ మృతినివాళులు అర్పించిన జూలకంటి

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మున్సిపల్ ఉద్యోగి గంగమ్మ (62) అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. స్థానిక సీతారాంపురంలో గంగమ్మ మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా సిపిఎం పార్టీ సానుభూతిగా పార్టీ బలోపేతానికి కృషి కృషి చేసిందన్నారు. నివాళ్ళు అర్పించిన వారిలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు.జిల్లా కమిటీ సభ్యులు అయూబ్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మగ్దూం పాషా, తాజా మాజీ కౌన్సిలర్ జానీ, మున్సిపల్ ఉద్యోగులు వెంకటయ్య, కోటయ్య, జానయ్య, కాలనీ పెద్దలు విష్ణుమూర్తి, శివ, ప్రదీప్, బిక్కన్ తదితరులు ఉన్నారు.

## యూరియా కొరకు రోడ్డెక్కిన రైతులు

*మాడుగులపల్లి, సెప్టెంబర్ 04ప్రభాతవార్త*



రైతులందరికి సరిపడ యూరియా అందక పోవడం తో, మాడుగులపల్లి వద్ద రాష్ట్ర రహదారి పై ధర్నా కు దిగిన రైతులు,ప్రాథమిక సహకార సంఘంరు రైతులకుయూరియా అందక,గురువారం మండల కేంద్రంలో రహదారి పై నిరసన తెలుపగా పోలీసులు జోక్యంధర్నాను విరమించగా, సొసైటీ అధికారులు,,మండల వ్యవసాయఅధికారులు,చొరవతో ఒక లారీ యూరియాను తెప్పించి రైతులకు అందచేసినట్లు వ్యవసాయ అధికారి శివరామ్ తెలిపారు.

## తునికి మహేష్ ను పరామర్శించిన మాజీ ఎంపీటీసీ

*.. బొమ్మల రామారం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:*

బొమ్మల రామారం మండలం ని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు తునికి మహేష్ తండ్రి గత నెల 26 న బాలనర్సయ్య అనారోగ్యం తో మృతి చెందడం తొ గురువారం అయన దశదిన కర్మ కు తిమ్మాపూర్ మాజీ ఎంపీటీసీ ధీరావత్ శ్రీహరి నాయక్ హాజరు అయి చిత్రపటానికి నివాళులు అర్పించి,మహేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు జూపల్లి బాలకృష్ణ.సిద్దగౌని అమరేందర్ గౌడ్ పాల్గొన్నారు



## ఎన్ ఎఫ్ బి ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి:

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:*



దారిద్య రేఖకు దిగువ నుండి 18 ఏళ్ల నుండి 59 సంవత్సరాల వయసు గల కుటుంబ పెద్ద మరణిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో అందిస్తున్న జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత గల వారందరూ ఈ పథకానికి 2017 ఏప్రిల్ ఒకటి నుండి మరణించిన కుటుంబ పెద్ద ఆడ, మగ ఎవరు మరణించిన మరణ ధ్రువీకరణ పత్రంతో పాటు అవసరమైన దృవ పత్రాలతో దరఖాస్తులు సమర్పించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్) మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల ఆరోగ్యం పట్ల ప్రత్యేకత శ్రద్ధ వహించి వారికోసం వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీ య మన్నారు. ఎవరు చేయని పనులు మున్సిపల్ కార్మికులు చేస్తున్నారని, వారంటే తనకు ప్రత్యేకమైన అభిమానం ఉందని, కరోనా సమయంలో వారికి కావాల్సిన సౌకర్యాలని ఏర్పాటు చేయడమే కాకుండా వారి సేవలకు గుర్తింపుగా సన్మానాలు చేసినట్లు తెలిపారు. పట్టణ జనాభా లక్షన్నర పైగా పెరిగినందున అందుకు అనుగుణంగా మున్సిపల్ సిబ్బంది పెంచాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఆమెను కోరారు. దీంతో పట్టణంలోని అన్ని వాటిల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చు న్నారు. ఆమె వెంట సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలేపాటి తదితరులున్నారు.

## గణేష్ లడ్డుకు 60,116 వేలం

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం అవంతీ పురం గ్రామంలో ఫ్రెండ్లీ యూత్ ఆధ్వర్యంలో గురువారం గణేశుని లడ్డూ వేలం నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన కుర్ర రాములు యాదవ్ రూ. 60,116 లకు దక్కి ంచుకున్నట్లు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. గణేష్ నవరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు కమిటీ సభ్యులు పగడాల చిన్న లక్ష్మయ్య, వల్దాస్ సురేష్, జవాజి నాగ శేషాద్రి, దాసరి కుమార్, కుర్ర నాగరాజు చెప్పారు.

## ఎస్ ఆర్ కె అపార్ట్మెంట్లో లడ్డూలు దక్కించుకున్న అంజయ్య



నేరేడుచర్ల సెప్టెంబర్ 3 ప్రభాతవార్త
నేరేడుచర్ల పట్టణంలో గత తొమ్మిది రోజులుగా పూజలు అందుకున్న



గణనాధుల ఊరేగింపు లడ్డూలు తదితరవేలం పాట లతో వీధులన్నీ కోలాహలంగా కనిపించాయి, స్థానిక ఆర్ కె కాంప్లెక్స్ వద్ద మిమిక్రీ ఆర్టిస్ట్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంపాటలో సాయి స్టీల్స్ యజమాని అయిత కృష్ణ సుమంత్ లడ్డూను 115116 రూపాయలకు, హుండిని సుధీర్ 11116 రూపాయలకు, కలశం కొబ్బరికాయ పోలిశెట్టి వెంకటేశ్వర్లు 5116 రూపాయల చొప్పున, వస్త్రాలు రాచకొండ రాజీవ్4116 రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారు,ఎస్ ఆర్ కె అపార్ట్మెంట్ లో లడ్డు భువనగిరి అంజయ్య 57000, రాచకొండ శ్రీనివాసరావు తొలి కొబ్బరికాయ 5,600, కలశం ఏచూరి శేఖర్ 16000,స్వామివారి వస్త్రాలు అల్లునాగభూషణం3000,హుండీ కుంకు శ్రీనివాసరావు 6,500,కరెన్సీ దండ సుంకరి క్రాంతి కుమార్7,500 రూపాయలకు పాడుకున్నారు, రాఘవేంద్ర కాలనీలో లడ్డు మూలగుండ్ల వెంకటరెడ్డి 40,116,వెండి కలశం గజ్జల రామసిందూర్ మోనిక 51,106పట్టు వస్త్రాలు పోలిశెట్టి ఈశ్వరయ్య 6,606,హుండీ రాయి కింద సురేష్ రమ్య 8,706 ,తొలి కొబ్బరికాయ యాద బాలయ్య అండ్ సన్స్ యాదా అనిల్, యాదా నాగరాజు20,106 దక్కించుకున్నారు, స్థానిక ఆర్ కె కాంప్లెక్స్, ఆటోనగర్, బంగారం దుకాణాల వద్ద, విద్యానగర్, తదితర ప్రాంతాల్లో నిర్వహించిన గణపతి నవరాత్రుల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ పై వీధివీధిన మేలతాలాలతో బాణసంచాలతో నృత్యాలతో కోలాట ప్రదర్శనలతో ఊరేగింపు నిర్వహించి అనంతరం సాగర్ కాలువలో నిమజ్జనం చేశారు, ఆయా కార్యక్రమాల్లో నిర్వాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు,

## యూరియా కోసం రైతుల ఇక్కట్లు.

మఠంపల్లి. సెప్టెంబర్ 04 ప్రభాతవార్త.



మఠంపల్లి మండల కేంద్రంలోని పిఏసిఎస్ వద్ద రైతులు గురువారం ఉదయం మూడు గంటల నుండేబారులు తీరారు గత పది రోజులుగా మండల కేంద్రానికి యూరియా రాకపోవడంతో పది రోజులుగా ఎదురుచూస్తున్న రైతులు ఒక్కసారిగా యూరియా వచ్చిందని సమాచారం తెలియడంతో మండల వ్యాప్తంగా ఉన్న అనేక మంది రైతులు గోడౌన్ వద్దకు చేరుకొని చెప్పులను క్యూ లైన్ లో పెట్టారు 220 బస్తాల యూరియా మాత్రమే రావడం రైతులు వందల సంఖ్యలో ఉండడంతో యూరియా తమకందనే ఉద్దేశంతో రైతులు ఒక్కసారిగా గోడౌన్ వద్దకు దూసుకెళ్లి ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న మఠంపల్లి ఎస్సై బాబు పోలీసులతో గోడౌన్ వద్దకు చేరుకొని పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు రైతుకు ఒక బస్తా చొప్పున యూరియాను పంపిణీ చేశారు ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ వరి నాటిన తర్వాత 20 రోజుల లోపు యూరియా చల్లవలసి ఉన్నదని పొలం నాటి నెల రోజులు దాటిన నేటికీ యూరియా చల్ల లేదన్నారు సరైన సమయంలో యూరియా చల్లకపోతే పొలం దిగుబడి తగ్గి పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొంటుందని అధికారులు అలసత్వంతో రైతులు యూరియా అంధక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు

## గ్రామాల్లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి

హుజూర్ నగర్ రూరల్ ,సెప్టెంబర్ 4, ప్రభాత వార



మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేదంటే ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం ,మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. గురువారం మండల సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో లింగగిరి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాలలో డ్రైనేజీలు సరిగా లేక వర్షపు నీరు ఇండ్లలోకి చేరి ప్రజలు ఇబ్బంది పడ్డారన్నారు. అర్హులైన పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారని, ఇండ్లు లేక పట్టాలు కట్టుకొని జీవిస్తున్నారన్నారు. గ్రామాలలో వీధి కుక్కలు, కోతులు బెడద ఎక్కువ అయ్యాయని పిల్లలను, పెద్దలను కలుస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెల్లం శెట్టి వీరస్వామి ,బుజ్జిబాబు, శ్రీను, పుల్లయ్య, లక్ష్మయ్య, వెంకన్న, సైదమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ అభ్యున్నతి నిర్మాత ఉపాధ్యాయుడు



హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 4, ప్రభాత వార్త :
సమాజాభివృద్ధి, విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడేది ఉపాధ్యాయుడేనని పెరల్ ఇన్ఫినిటీ పాఠశాల ప్రిన్సిపల్ మురుగన్ పిళ్లే, ప్రెసిడెంట్ బీసీ ప్రకాష్ లు అన్నారు. గురువారం పాఠశాలలో జాతీయ ఉపాధ్యా య దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనం గా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొప్ప ఉపాధ్యాయుడు మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినో త్సవం గా జరుపుకోవడం ఎంతో గొప్ప విషయం అన్నారు. అలాగే కేరళలో జరుపుకునే ఓనం పం డుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. పాఠశాలలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. ఉపాధ్యాయ దినోత్సవం పుర స్కరించుకొని పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## సాంకేతిక అభివృద్ధిలో సైన్స్ పాత్ర గొప్పది.



... హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 04, ప్రభాత వార్త :
ప్రపంచ సాంకేతిక ప్రగతిలో సైన్స్ పాత్ర ఎంతో గొప్పదని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు షేక్ జాఫర్ అన్నారు. గురువారం హుజూర్ నగర్ పట్టణంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, వివియం పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలల్లో విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం లో ఎన్నో ఆవిష్క రణలు సైన్స్ ద్వారానే సాధ్యమయ్యాయని తెలిపారు. విద్యార్థులు మూఢ నమ్మకాలను వదిలి సైన్స్ పట్ల అభిరుచి అవగాహన కలిగి ఉం డాలని తెలిపారు. ఈ సందర్భం గా విద్యార్థులకు కొన్ని సైన్స్ ప్రద ర్శనలను చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బిరెల్లి శ్రీనివాసరెడ్డి, దాడి నర్సిరెడ్డి తాతరాజు శ్రీనివాస్, సిస్టర్ అనిత, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు పివి దుర్గాప్రసాద్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొ న్నారు.




## వినాయక నిమజ్జనంలో జాగ్రత్త లు పాటించాలి



హుజూర్ నగర్ క్రైమ్ , ,ప్రభాతవార్త :
వినాయక నిమజ్జనం వేళ నిర్వాహకులు, భక్తులు తగిన జాగ్రత్తలు పాటించాలని హుజూర్ నగర్ సి ఐ చరమంద రాజు సూచించారు . బుధవారం మున్సిపల్ పరిధిలోని మాధవరాయినిగూడెం కాలనీ లో పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించారు . ఈ సంధర్భంగా సి ఐ మాట్లాడుతూ వినాయకుని నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వీధుల్లో ఊరేగింపు సమయంలో, ముఖ్యంగా నిమజ్జనం చేసేటప్పుడు ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. నిమజ్జనాన్నికూడా శాస్త్రోక్తంగా నిర్వహించినప్పుడే విఘ్నేశ్వరుని అనుగ్రహం పరిపూర్ణంగా కలుగుతుందన్నారు.నిమజ్జన కార్యక్రమంలో ప్రజలు జాగ్రత్త ఉండాలని చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన మైన చర్యలు తీసుకొనున్నట్లు ఆయన హెచ్చరించారు . కార్యక్రమమలో కాలనీ వాసులు పాల్గొన్నారు .

## దోమల నివారణకు చర్యలు

నేరేడుచర్ల సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 95 వ రోజు గురువారం 7,8 వ వార్డులలో, గృహాలలో, వీధులలో మురుగు కాలువలలో దోమల నివారణకు దోమల మందు పిచికారి చేశారు, తడి చెత్త పొడి చెత్త ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం, డెంగ్యూ మలేరియాపై, ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు, రహదారి వెంట వున్న పిచ్చి మొక్కలను తొలగించారు ,పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు విధి వ్యాపారులు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు. 7,8 వ వార్డులలో నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు ,వన మహోత్సవం లో భాగంగా 4, 13వ వార్డులలో రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటారు,ఈ కార్యక్రమంలో కార్యాలయ , వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘంసభ్యులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

నేరేడుచర్ల సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



నేరేడుచర్ల లో నిప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా ముందస్తుగా గురువారం ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు,ఇన్ చార్జి ప్రిన్సిపల్ పర్రెడ్డి వెంకటరమణ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కళాశాల అధ్యాపకు కర్నాటి శ్రీనివాసులు, కే. ప్రణతి లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మద్దిమడుగు సైదులు, కేఎల్ఎన్ రావు, వెంకన్న,సునీత, నరేందర్, అంజయ్య, నరసింహ చారి,గణేష్, ప్రసాద్, వెన్నెల, సిబ్బంది అన్వేష్, సుశాంత్, వెంకన్న, జానఫ్ ఖాన్, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయం

**ఆలేరు ,సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయమని బిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.ప్రవాస్ యోజన (పల్లె పల్లెకు బిజెపి ) లో భాగంగా గురువారం టంగుటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని అన్నారు. రైతులకు మహిళలకు నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో రెండు ఒకటేనని ప్రజలను మోసం చేయడమే వాటి ఎజెండా అని అన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిజెపి పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, బిజెపి జిల్లా కార్యదర్శి కామిటి కారి కృష్ణ, మండల కన్వీనర్ భోగ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శిలు అంకిరెడ్డి



శ్రీనివాస్, శేషత్వం అమరేందర్,కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శి జాలపు సురేందర్ రెడ్డి, కార్యదర్శులు బైరి మహేందర్, కట్ట అమరేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు వడ్డేపల్లి కిషన్,సాయినాథ్,గాజుల సారయ్య,గాజరాజుల శంకర్, కృష్ణమూర్తి,నాయకులు జూకంటి రవి,చింతకింది నాగరాజు,కొండి మధు, ఎలగందుల నాగరాజు,ఎలగందుల అనిల్,కళ్లెపు సాయిలు,వడ్డేపల్లి వెంకటేష్ జన్నీ మైపాల్,దూడల చంద్రమోళి, అజయ్,క్రాంతి, ఉప్పలయ్య,జూకంటి అఖిల్, నవీన్, చారి ,బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట లో బీజేపీ పోరాటం నెరవేరింది

**యాదగిరిగుట్ట ,సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట పట్టణంలో బస్టాండ్ చౌరస్తా లో బిజెపి నాయకులు స్వీట్లు పంచుకొని బాణసంచా పేల్చారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కాదురి అచ్చయ్య మాట్లాడుతూ స్వామి వారి విద్యుత్ స్తంభాలకు లైటింగ్ బోర్డ్ లు అక్రమంగా అమర్చి స్వామివారి ప్రతిష్టను దెబ్బతీసే విధంగా ప్రవర్తించారు దీనిపైన బీజేపీ మూడు నెలలుగా గట్టిగా పోరాటం చేస్తూ యాదగిరిగుట్ట ఈఓ,ఎండోమెంట్ కమిషనర్ కు, ప్రిన్సిపల్ సెక్రెటరీ, కు ఎండోమెంట్ మంత్రి కొండా సురేఖ కు, సీఎం పేషీ లో కూడా ఫిర్యాదు చేసి ఎన్నో నిరసన కార్యక్రమాలు చేసి పోరాటం చేసిన ఘనత బీజేపీ నాయకులది, నిన్న రాత్రి ఆ లైటింగ్ బోర్డులను దేవస్థానం ఈవో అక్రమంగా నిలిసాయని తొలగించడం జరిగింది.ఈ విషయం పై హర్షం వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు ఇలాగే అవినీతిపైన పోరాటం చేస్తూ మాపైన లేనిపోని నిందలు చేసినటువంటి వివిధ రాజకీయ పార్టీలకు మరొకసారి హెచ్చరిస్తున్నాం అని ఎప్పుడూ ధర్మం వైపు నిలబడతాం అని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మండల మాజీ అధ్యక్షుడు గుంటుపల్లి సత్యం ,జిల్లా కౌన్సిలర్ ఆకుల చంద్రమోళి,పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజి నరేష్,కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్ ,సురేష్ ,సీనియర్ నాయకులు లింకలపల్లి శ్రీను ,రంగ సత్యం ,అశోక్ , బుచ్చిబాబు ,నల్ల వాసుదేవ రెడ్డి, శ్రీశైలం.కార్తీక్,విజయ్,వంశీ ,అనిల్ ,చందు ,బాలు ,సంద ప్రవీణ్ ,కర్రే శ్యామ్ ,శ్రీనాథ్ ,మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు.




## బిర్రు అనసూర్య కుటుంబానికి జై శ్రీరాం ఫౌండేషన్ సాయం

**రాజాపేట,సెప్టెంబర్ 4 , ప్రభాతవార్త:**



ఇటీవల రాజాపేట గ్రామంలో బిర్రు అనసూర్య మృతి చెందగా కుటుంబానికి జై శ్రీరాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో (165వ) 5000 ఆర్థిక సహాయం అందజేసారు.ఈ కార్యక్రమం లో చెలమనపల్లి లక్ష్మణ్, ఎక్కలదేవి శ్రీహరి, బిర్రు సురేష్,పొన్న సంతోష్,చిగుళ్ల బిరయ్య,సంగం వేణుగోపాల్, సాధన బోయిన శంకర్, కోయ మధు, కుటుంబ సభ్యులు,ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రాజీవ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాధుని నిమర్జనం

**మోటకొండూర్ సెప్టెంబర్ 4 ప్రభాత వార్త:**



మోటకొండూర్ మండల కేంద్రంలో రాజీవ్‌యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధునికి గురువారం ఉదయం సంగు శేఖర్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఘనంగా పూజ నిర్వహించారు. సాయంకాలం పూజలు నిర్వహించి గణేష్ ని నవరాత్రి ఉత్సవాలలో గణనాధుని ప్రసాదాలు, లడ్డు, పండ్లు, కలశం వేలం వేశారు.అనంతరం నిమర్జనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా 60 సంవత్సరాల నుండి ఘనంగా రాజీవ్ యూత్ ఆధ్వర్యం లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ యూత్ సభ్యులు కాలనీ వాసులు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జూకంటి అనిల్ జన్మదిన వేడుకలు

**ఆలేరు సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**



ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన టిడబ్ల్యూజేఎఫ్ 143 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు జూకంటి అనిల్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం టంగుటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్స్‌పాడ్ పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జూకంటి అనిల్ ను అభినందించారు.అనంతరం పట్టణం రహదారి బాంగ్లాలో జర్నలిస్ట్ లు వివిధ సంఘాల నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూశాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఎలగందుల వెంకటేశ్వర్లు, నీల రామన్న,భూపెల్లి కేశవులు,కళ్ళెపు శ్రావణ్, మారుజోడు స్వామి, జోగు ఎలెందర్,కల్లెపు రమేష్,ఎగ్గిడి అశోక్,ఎలగందులరామ రుషీ,అశోక్,రాజు,యాదగిరి,శివ,రాములు, కొమురయ్య, సత్యరుషి,శ్రీను,శ్రీకాంత్,సతీష్,రాజు,నర్సింహులు,రవి,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**రాజాపేట సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**

రాజాపేట మండలంలోని జాల గ్రామంలోని సెయింట్ జకారియాస్ హైస్కూల్ లో గురువారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాటలు బోధించారు.విద్యార్థుల భవిష్యత్తులో ఉపాధ్యాయుల పాత్ర ఏంటో తెలుసుకున్నామన్నారు.అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు టీచర్స్ ని సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ బిషప్ జాన్ గొల్లపల్లి, డెక్కర్ తిమోజి జాన్ గొల్లపల్లి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కోఆర్డినేటర్ మన్నె వినయ్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## రఘునాథ పురం ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయం

**డాక్టర్ వంగపల్లి అంజయ్య**

**రాజాపేట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**



రాజపేట మండలం రఘునాథ పురం శ్రీ వాసవి ఆర్యవైశ్య భవనంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు గురువారం వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, సత్యనారాయణ వ్రతం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్నప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్యస్వామి దంపతులు ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు.అనంతరం డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ గణపతి అనుగ్రహంతో అందరూ బాగుండాలని రఘునాథ పురం ఆర్యవైశ్యులు అభినందనీయులని,వారి సేవలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖరశర్మ , సత్యనారాయణశర్మ, ఉప్పల సిద్ధి లింగం,ఉప్పల నరసింహులు, ఉప్పల రమేష్, బిజ్జాల విశ్వనాథం, రమేష్, నాగేష్, వెంకట లింగం,రవీందర్,స్వామి, ఇమ్మడి శ్రీనివాస్,శ్రీధర్,లింగమూర్తి,నాగరాజు,ఈశ్వర్,నాగరాణి,వనజ, సంధ్యారాణి,నిర్మల,భవాని,స్వాతి,సంతోషి,ప్రియాంక,లలిత,మంజుల, జయశ్రీ, ఉమా, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఉపాధ్యాయుల పురస్కారానికి ఎంపిక

**తుర్కపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**





సుదీర్ఘకాలం విద్యారంగానికి చేసిన సేవలను గుర్తించి యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యా యులు రాంపల్లి శ్రీనివాస్,నాగాయపల్లి తండాలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సంకేపల్లి సంపత్ రెడ్డి లకు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికైనారు. ఈ సందర్భంగా పిఆర్టియు టీఎస్ తుర్కపల్లి మండల అధ్యక్షుడు భాషెట్టి విష్ణు మాట్లాడుతూ మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులకు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారం రావడం సంతోషకరమైన విషయమని వారికి అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

తిరుమలగిరి/నాగారం సెప్టెంబర్ 4. ప్రభాతవార్త

మండల వ్యాప్తంగాగ్రామాలలో నెలకొన్న మౌలిక సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని సిపిఎం మండల కన్వీనర్ దేవరకొండ యాదగిరి డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామాలలో ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ నాగారం మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పోరు బాటలో భాగంగా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. వర్ధమాన కోట గ్రామంలో ఉన్న కేజీబీ పాఠశాలకు రోడ్డు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే రోడ్డును నిర్మించాలని కోరారు. ప్రభుత్వం రెండు సంవత్సరాల



అవుతున్న గ్రామపంచాయతీకి ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రజలు సమస్యలు చెబుదామనుకుంటే వినేవారు దిక్కులేరన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కడెం కుమార్, గుడుపురి వెంకటేశ్వర్లు, నాయకులు దేవరకొండ వెంకన్న, మల్లయ్య, పుల్లయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# విద్యా జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తుంగతుర్తి . సెప్టెంబర్ 4. ప్రభాతవార్త

చదువుతున్న ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు కెనరా బ్యాంకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యా జ్యోతి పథకాన్ని ప్రవేశపెట్టిందని కెనరా బ్యాంక్ మేనేజర్ వెంగళరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు ప్రోత్సాహ బహుమతిని అందజేసి మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభా గల విద్యార్థులకు ఈ బహుమతి అందుతుందని అన్నారు ఈ బహుమతిని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు 5,6,7 తరగతుల విద్యార్థులకు మూడు వేల రూపాయల చొప్పున, 8,9,10



తరగతుల విద్యార్థులకు 5000 రూపాయల నగదు అందించారు. ఆయనతోపాటు ప్రిన్సిపాల్ సంధ్యారాణి బ్యాంకు సిబ్బంది విష్ణు వర్ధన్ రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్ఐసి 69 వ వార్షికోత్సవ దినోత్సవ వేడుకలు

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 1956వ సంవత్సరంలో ప్రారంభమై దేశంలో భీమా సంస్థలలో ఏడు వేల కోట్ల డివిడెండ్ల క్లెయిమ్ సెటిల్మెంట్లలో ప్రథమ స్థానంలో ఉందని సూర్యాపేట ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీరామ్ హనుమంతరావు అన్నారు. జిల్లా కేంద్రంలో ఎల్ఐసి కార్యాలయంలో సోమవారం 69వ వార్షికోత్సవ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జ్యోతి ప్రజ్వల అనంతరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలు నేటి నుంచి ఈ నెల ఏడో తారీఖు వరకు దేశవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎల్ఐసి ప్రారంభంలో ఐదువేల కోట్లతో ప్రారంభమైందని దేశంలో లక్షలాదిమంది



ఏజెంట్లతో అతి పెద్ద భీమా సంస్థగా పాలసీదారులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ వినోద్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి రవీందర్, సీనియర్ బిజినెస్ అసోసియేటెడ్ అధికారి ఎంబివి రావు, ప్రభాకర్, మోహన్ సింగ్, ఏజెంట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎల్ఐసి వారి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ మీద వ్యాసరచన పోటీలు

తిరుమలగిరి /నాగారం సెప్టెంబర్ 4. ప్రభాతవా

నాగారం మండల పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శనివారం నాడు 69వ భారతీయ బీమా సంస్థ వారోత్సవాల సందర్భంగా తిరుమలగిరి భారతీయ భీమా సంస్థ శాఖ వారి సౌజన్యంతో పర్యావరణ పరిరక్షణ అనే అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలలో 9 మరియు 10వ తరగతి విభాగంలో ప్రథమ ఆడెపు గగన శ్రీ ద్వితీయ స్థానం జటంగి శ్రీనివాసు తృతీయ స్థానం సుస్మిత సాధించగా అదేవిధంగా 6 7 మరియు 8వ తరగతి విభాగంలో ప్రథమ స్థానం జై తేజస్విని ద్వితీయ స్థానం ఎం ధనుశ్రీ మరియు తృతీయ స్థానం కె అక్షి త సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ బీమా సంస్థ తిరుమలగిరి శాఖ మేనేజర్ దేవరకొండ ఇనిల్ కుమార్ మాట్లాడుతూ భారతీయ బీమా సంస్థ బీమా చేసిన ప్రతి ఒక్క కుటుంబానికి భరోసా ఇస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా భారతీయ బీమా సంస్థ విద్యార్థులకు పదవ తరగతిలో 90!! పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు భారతీయ



బీమా సంస్థ వారి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ వారు విద్యార్థులకు స్కాలర్షిప్ మంజూరు చేస్తారని అన్నారు అర్హత కలిగిన విద్యార్థులు ఈ స్కాలర్షిప్ కి అప్లై చేసుకోవాలని కోరారు. తదుపరి వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారిని పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు మరియు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు, ఎల్ఐసి ఏజెంట్లు కడారి సోమయ్య, గిలకత్తుల సత్యనారాయణ, గుమ్మడవెల్లి శ్రీనివాస్, మరియు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వం పేద మరియు మధ్యతరగతి ప్రజల పక్షపాతి

జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 04:(ప్రభాతవార్త )

నరేంద్రమోడీ గారి అధ్యర్యంలో వున్న యన్. డి. ఏ. ప్రభుత్వం పేద మరియు మధ్యతరగతి ప్రజల పక్షపాతిగా ఉంటుందని బి. జె. వై. ఎం. మండల ప్రెసిడెంట్ జిన్నే అశ్విన్ ముదిరాజ్ అర్వపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో అన్నారు. నిన్న విడుదల చేసిన జి. యస్. టి.పన్ను రాయితీలతో ముందుగానే పేద, మధ్య తరగతి ప్రజలకు దసరా పండుగ వచ్చిందన్నారు. దీని వలన పిల్లలకు మహిళలకు ముఖ్యంగా కుటుంబానికి ఎల్లవేళలా భరోసా ఇచ్చే జీవిత బీమా కీ సున్నా శాతం జి. యస్. టి. ఇవ్వడం వలన సమస్త ప్రజానీకం మోడీ గారికి మరియు ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు అని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు దేశ సంపదగా భావించి విద్యార్థుల స్టేషనరీ మీద సున్నా శాతం జి. యస్. టి స్లాబ్ లోకి మార్చడం పట్ల విద్యార్థి లోకం మరియు బి. జె. వై. ఎం. మండల కమిటీ హార్షం వ్యక్త చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి. జె. వై. ఎం. మండల ప్రెసిడెంట్ జిన్నే అశ్విన్, మండల అధ్యక్షులు కూర శంకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పైళ్ల శంకర్, జిల్లా నాయకులు భైరబోయిన నాగయ్య, మండల ప్రధాన కార్యదర్శి నల్లగుంట్ల నరేష్ జాజిరెడ్డిగూడెం గ్రామ అధ్యక్షులు బింగి రమేష్, వాకిటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త



# సాగు నీటి కాలువ కబ్జా చేశారని వినతి పత్రం అందజేత



.నాగారం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

నాగారం మండల రెవెన్యూ పరిధిలో నీ పెద్ద చెరువు కింద భాపని భావి సమీపం లో సాగు నీటి కాలువను గుంతకండ్ల సురేష్ రెడ్డి కబ్జా చేసి పెన్షింగ్ వేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారు అని రైతులు ఆరోపిస్తున్నారు. గురువారం మండల డిప్యూటి తహసిల్దార్ షాహిన్ బేగం కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఉన్న కలువ నుండి పొలాలకు వెళ్లే వాళ్ళమని పెన్షన్ వేయడంతో దారి లేక పొలాలు బీడు భూములుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెవిన్యూ అధికారులు స్పందించి విచారణ చేసి మాకు న్యాయం చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎలుక శ్రీను తంగెళ్ళ సత్యనారాయణ శివరాత్రి విజయ్ మల్లమ్మ సునీత రేణుక వీరయ్య వెంకన్న రవి నరేష్ జోతయ్య నర్సయ్య తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు గడియారాలు అందజేత

నూతనకల్.. సెప్టెంబర్ 04 ప్రభాత వార్త...



. మండల పరిధిలోని ఎర్ర పహాడ్ ఎంపీపీ ఎస్ పాఠశాలలో సుమారు 72 మంది విద్యార్థులకు 20,000 విలువ చేసే అల్లారం గడియారాలను గురువారం అందజేయడం జరిగిందని మండల విద్యాధికారి రాముల నాయక్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదే పాఠశాలలో పనిచేస్తూ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపెడుతున్న పాఠశాల ఉపాధ్యాయుడు సామ సవేందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి శివయ్య అనంతుల కళావతి ధర్మారపు వెంకటమ్మ శ్రీరామదాసు మాధవి ఏనుగు ల జ్యోతి రవీందర్ జానకిరాములు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

# యురియా కోసం రైతుల అగచాట్లు



తుంగతుర్తి . సెప్టెంబర్ 4. ప్రభాత వార్త..

. రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. మూడు రోజులుగా ఇదిగో యూరియా అదిగో యురియా వస్తుందంటూ రోజు సహకార బ్యాంకు వద్దకు వచ్చి వెళుతున్నారు. గురువారం యూరియా రైతు సేవా సహకార బ్యాంకుకు వచ్చిందని తెలియడంతో రాత్రి నుండి రైతులు క్యూ లో నిలబడ్డారు. క్యూలో నిలబడే ఓపిక లేకపోవడంతో రైతులు తమ చెప్పులను క్యూ లో పెట్టి పక్కకు నీడకు కొంతమంది మరి కొంతమంది ఎండలో నిలిచి తమ వంతు వచ్చేవరకు వేచి ఉండి ఒక్కొక్క భాస్తా తీసుకొని వెళ్లారు.

# మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

సిడిఎంఎ జాయింట్ డైరెక్టర్ నారాయణరావు

చౌటుప్పల్, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త)

ఇంటింటికి విరివిగా మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలని సిడిఎంఎ జాయింట్ డైరెక్టర్ నారాయణరావు, మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరాంరెడ్డిలు అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా స్థానిక ప్రైమరీ స్కూల్లో గురువారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృక్షో రక్షితి రక్షితహా.. వృక్షాలను మనం రక్షిస్తే వృక్షాలు మనల్ని రక్షిస్తాయన్నారు. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ప్రతి ఒక్కరు నివాస ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలను నాటాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో కార్యాలయ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిఎంఎ నారాయణరావు మాట్లాడుతూ ప్రాపర్టీ టాక్స్ ట్రేడ్ లైసెన్సు, వాటర్ టాక్స్ గురించి సమావేశంలో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజయ్య, ఎస్ఐ హనుమాన్ ప్రసాద్, ఈఈ రేణుకుమార్, నర్సింహ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కోమటిరెడ్డి సహకారంతో గౌడ సంఘం భవన నిర్మాణ పనులు ప్రారంభం

చౌటుప్పల్, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త)

చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న గౌడ సంఘం భవన నిర్మాణ పనులను గురువారం మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పబ్బు రాజుగౌడ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో మౌళిక సదుపాయాలను కల్పించేందుకు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి నిరంతరం పాటుపడుతున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, చెన్నగోని అంజయ్యగౌడ్, బక్క కిషన్, దోర్నాల శ్రీనివాస్, బక్క శ్రీనాథ్, గౌడ సంఘం నాయకులు కాయితి జంగయ్య, ఎరుకల బుర్రయ్య, స్వామి, రాందాస్, ఆదివయ్య, జంగయ్య, బుచ్చయ్య, నర్సింహ తదితరులున్నారు.



# విచారణ నివేదికను రాష్ట్ర కమిషనర్ కు అందజేస్తా

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ జనరల్ మేనేజర్ రాజేందర్

భువనగిరి, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త) :

ధాన్యం కొనుగోల్ మాల్ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ నివేదికను రాష్ట్ర పౌరసరఫరా శాఖ కమిషన్ కు అందజేయడం జరుగుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ జనరల్ మేనేజర్ జి. రాజేందర్ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామంలో వ్యవసాయ సహకార పరపతి కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణలో చోటు చేసుకున్న అక్రమాలపై ఇటీవల వ్రాష్ట్ర విజిలెన్స్ విభాగం ఇచ్చిన నివేదిక మేరకు స్వయంగా క్షేత్రస్థాయిలో విచారణ జరిపేందుకు రాష్ట్ర కమిషనర్ ఇచ్చిన ఆదేశాల మేరకు విచారణ జరపడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రంలోకి ధాన్యం తేకపోయినా ,తెచ్చినట్లు బోగస్ రైతులను సృష్టించి తూకం వేసినట్లు, సదర్ ధాన్యం మిల్లుల్లో దిగుమతి అయినట్లు రికార్డులు తయారుచేసిన బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వలిగొండ మండలంలోని సంగెం గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం నుంచి ఏ మిల్లుకు ధాన్యం పంపారో, వాటిపై లోతైన విచారణ చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే బోగస్ రైతుల పేరిట రికార్డులు సృష్టించి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టిన అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని, ఈ సంఘటనలో ఎవరి ప్రమేయం ఏస్థాయిలో ఉందో నిగ్గు తేల్చేందుకే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టడం జరిగిందన్నారు. వాస్తవంగా ధాన్యం పంపించే సందర్భంలో పేర్కొన్న రైతుల వివరాలు కాకుండా, డబ్బుల చెల్లింపులు పేర్లు ఎలా మార్చారో ,అందుకు బాధ్యులు ఎవరో అనే కోణంలో విచారణ సాగుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు .నిష్పక్షపాతంగా విచారణ నివేదిక తయారుచేసి బాధ్యులు ఏ స్థాయిలో ఉన్న ఉపేక్షించకుండా పూర్తిస్థాయి నివేదికను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ కు అందజేయడం జరుగుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మేనేజర్ స్పష్టం చేశారు.



# పదవి విరమణ పొందిన గడగోజు నరసింహ్మా చారి కి ఘన సన్మానం

నల్లగొండ, (ప్రభాతవార్త), సెప్టెంబర్ 4

: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో కండక్టర్ గా గడగోజు నరసింహ్మా చారి 29 సంవత్సరాలుగా కండక్టర్ గా విధులు నిర్వహిస్తూ ఆగస్టు 31న పదవి విరమణ పొందిన సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు విశ్వకర్మ భవనంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో నలగొండ ఆర్టిసి అధికారులు వారి దంపతులను ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిపో మేనేజర్ శ్రీనాథ్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఆర్టీసీకి వారు అందించిన సేవలు అభినందనీయమని అన్నారు. సన్మాన కార్యక్రమంలో సిఐ హుస్సేన్,ఏ డి ఎం ఎల్ రెడ్డి, సిహెచ్ ఎం చారి, బి.వెంకటేశ్వర్లు, కే రామస్వామి, జెహెచ్ రెడ్డి, రాంగోపాల్, జానయ్య, ఆర్టీసీ ఉద్యోగులు, అభిమానులు బంధువులు తదితరులు పాల్గొని సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి టీఎల్ఎం మేళాకు మోతె మండల ఉపాధ్యాయులఎంపిక

మోతె, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త).

.జిల్లా స్థాయిలో జరిగిన టీఎల్ఎం మేళాలో ప్రతిభను ప్రదర్శించిన మోతె మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. మండలంలోని విబలాపురం ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్న పి. ఉష్యశ్రీ, నేరెడవాయి ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా ఉన్న ఎస్.కే. ఇంతియాజ్ అహ్మద్ రాష్ట్రస్థాయి టీఎల్ఎం మేళాకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాలు, సహచర ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

# ఓటింగ్ యంత్రాల గోదామును పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ ప్రతినిధి, (ప్రభాతవార్త), సెప్టెంబరు 4:



జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులతో కలిసి గురువారం తనిఖీ చేశారు. నిరంతరం నిర్వహించే తనిఖీలలో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అలాగే ఆయా పార్టీ ల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. అక్కడ ఉన్న బందోబస్తు, భద్రత విషయాలను భద్రతా సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. ఎప్పటిలాగే ఈవీఎం గోదాంలో ఈవీఎంలను పరిశీలించిన అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాంకు సీల్ వేయించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి అశోక్, టిఆర్ఎస్ నుండి పిచ్చయ్య, బీఎస్పీ నుండి యాదగిరి, బిజెపి నుండి లింగస్వామి ,సి పీఎం నుండి నర్సి రెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి అన్నారి , టిడిపి నుండి మల్లికార్జున్ హాజరు కాగా, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.

## చౌటుప్పల్



వార్త

# ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

చౌటుప్పల్, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త)

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మధకుమార్ అన్నారు. నమ్మదగిన సమాచారం మేరకు తంగడపల్లి వాగు నుంచి అక్రమంగా ట్రాక్టర్లో ఇసుకను రవాణా చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా తంగడపల్లికి చెందినఇరుదింద్ల నర్సింహకు చెందిన ట్రాక్టర్లో ఇసుక నింపి ఉన్నది. ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. ఈ మేరకు ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నామని ఆయన తెలిపారు.

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త)



పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ పేరా ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నారాయణపురంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు మాజీ సర్పంచుల ఫరం మండల అధ్యక్షులు దోనూరి జైపాల్‌రెడ్డి అన్నారు. ఈ వైద్య శిబిరంలో పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# డాక్టర్ వెల్దండి శ్రీధర్ కు రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు

నల్లగొండ (ప్రభాతవార్త సెప్టెంబరు 4 :



నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్ కు రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు లభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ తెలిపారు. ఈ మేరకు నిన్న రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. శ్రీధర్ హైటెక్ సిటీలోని శిల్ప కళావేదిక లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు, అధికారుల చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోనున్నారు. డాక్టర్ వెల్దండి శ్రీధర్ గత రెండు సంవత్సరాలుగా నాగార్జున ప్రభుత్వ కళాశాలలో తెలుగు అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రానికి చెందిన శ్రీధర్ మధ్యతరగతి పద్మశాలి కుటుంబంలో ఈశ్వరమ్మ, ఒదయ్య దంపతులకు జన్మించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో హ్యూమానిటీస్ లో డిగ్రీ పూర్తి చేసిన శ్రీధర్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. తెలుగు చేశారు. అనంతరం అదే విశ్వవిద్యాలయంలో డాక్టర్ నందిని సిద్ధారెడ్డి పర్యవేక్షణలో"ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సాహిత్యం సమగ్ర పరిశీలన" అనే అంశంపై పిహెచ్. డి. పూర్తి చేశారు. కవిగా, కథకునిగా, విమర్శకులుగా ప్రసిద్ధి గాంచిన శ్రీధర్ ఇప్పటికే అనేక రచనలు చేశారు. ఆను కవిత్వం, పుంజీతం కథలు, కథా కచ్చీరు కథ విమర్శ మొదలైన పుస్తకాలు రాశారు. తెలుగు కథ ప్రాంతీయ అస్తిత్వం అనే గ్రంథంతోపాటు పలు గ్రంథాలకు సంపాదకత్వం వహించారు. శ్రీధర్ అనేక జాతీయ అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని పత్ర సమర్పణ చేశారు. ప్రతియేటా డా. సంగిశెట్టి శ్రీనివాస్ తో కలిసి గత పది సంవత్సరాలుగా తెలంగాణ ఉత్తమ కథా వార్షికలను వెలువరిస్తున్నారు. ఇప్పటికే అనేక జాతీయ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ ను ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్, వైస్ ప్రిన్సిపాల్స్ డా. పి. రవి కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

## చేనేత రుణమాఫీ వెంటనే అమలు చెయ్యాలి

*రామన్నపేట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త..*

చేనేత కార్మికులకు ప్రకటించిన చేనేత రుణమాఫీ వెంటనే అమలు చెయ్యాలని, జియోట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి ఏలాంటి షరతులు లేకుండా నేతన్న భరోసా వెంటనే అమలు చెయ్యాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని పద్మశాలి కాలనిలో చేనేత కార్మికుల సమస్యలపై కార్మికులతో చర్చించి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత రుణమాఫీ ప్రకటించి దాదాపు సంవత్సరం గడుస్తుందని, నిధులు కూడ విడుదల చేస్తున్నట్లు ప్రకటన చేసిన ప్రభుత్వం, బ్యాంకుల నుండి డాక్యుమెట్లు సేకరించినప్పటికి కాలయాపన చేస్తుండటంతో ఎప్పుడు బ్యాంకు ఖాతల్లో డబ్బులు జమచేస్తారోనని చేనేత కార్మికులు ఆశగా ఎదిరి చూస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైతే ఇంకా జాప్యం జరిగే అవకాశం ఉన్నందున వెంటనే రుణమాఫీ అమలు చెయ్యాలని కోరారు. నేతన్న భరోసా ఏలాంటి షరతులు లేకుండా



జియోట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి వర్తింప చెయ్యాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేనేత కార్మికుల పెన్షన్ నాలుగు వేలకు పెంచి, ఇండ్లు లేని నిరుపేద చేనేత కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లలో హౌజ్ కం వర్క్ షెడ్ నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు గంజి అశోక్, గండూరి నరేష్, అందే పాండు, గంగుల మురళి, జెల్ల నరేందర్, తౌర్ర రఘు , సూరపల్లి మధు, సూరపల్లి జగన్, తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

త్రిపురారం. ప్రభాతవార్త:

అందరి సహకారంతోఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం( ఎస్ టి యు) మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీను, బాలు లు తెలిపారు. మండలంలోని చెన్నాయి పాలెం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న వీరు సంఘం నూతన కార్యవర్గానికి అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన వీరికి గురువారం సంఘం జిల్లా అధ్యక్షులు కొనకంచి వీర రాఘవులు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన 5 డి ఏ పెండింగ్ లతో పాటు, వేతన సవరణ సంఘం ప్రతిపాదనలు





ప్రకటించేలా చూస్తామన్నారు. వీటితోపాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కారం, సంఘపటిష్టత కొరకు తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

## పేదలకు అండ బారాస జెండా

రాం చందర్ నాయక్



*త్రిపురారం. ప్రభాతవార్త:*

గత పది ఏళ్ల బారాసపాలనలో పేదల సంక్షేమ అభివృద్ధి కొరకు చేపట్టిన పథకాలు పేద ప్రజలకు ఎంత ఉపకరించాయని, అదే స్ఫూర్తితో అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజల సంక్షేమమే చేయంగా బారాస పనిచేస్తుందని ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్ అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు చేపట్టిన ప్రజా సమస్యల అధ్యయన కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని అల్వాలపాడు, అప్పలమ్మ గూడెం, రూప్లా తండా, డొంక తండా బడాయి గడ్డ గ్రామాలలో పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల బృందంతో కలిసి ఆయన పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయా గ్రామాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండ బారాస జెండా అని అందుకు అనుగుణంగానే పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు అండగా ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారిలో మానసిక స్థైర్యాన్ని నింపి ప్రజా పాలనలో ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందేలా చూడాలన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అడహాక్ కమిటీ అధ్యక్షులు పామోజు వెంకటాచారి, డీసీఎంఎస్ డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్, పార్టీ సీనియర్ నాయకులు మడపు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, కలకొండ వెంకటేశ్వర్లు మాజీ సర్పంచులు దానా వత్ సుశీల్ నా యక్, ధనావ త్ హనుమంతు నాయక్, నాయకులుబైరం కృష్ణ, బారాస మండల యువజన విభాగం అధ్యక్షులు కాంతారావు, నగిరి శ్రీనివాస్, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సక్రమ పంపిణీకి చర్యలు

*త్రిపురారం. ప్రభాతవార్త:*



ప్రస్తుతం రైతు లేదు అనుకుంటున్నా యూరియా సమస్య పరిష్కారం కొరకు అధికారులందరూ సమన్వయంతో పని చేస్తూ అందుబాటులో ఉన్న యూరియాని రైతులకు టోకెన్ల వారిగా పంపిణీ చేస్తున్నారు. గురువారం మండలంలోని పెద్దదేవలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి రైతుల అవసరాలకు సరిపడా యూరియా రాలేదని మండల కేంద్రంలో ధర్నా చేపట్టిన నేపథ్యంలో ఎస్సై కైగూరి నరేష్ ఆధ్వర్యంలో పోలీసు స్థానిక ఫాక్స్ కార్యాలయం ముందు రైతులకు నియంత్రించి రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా పారదర్శకంగా వచ్చిన యూరియాను వారికి సక్రమంగా అందించేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా సమస్య త్వరలో పరిష్కారమవుతుందని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని రైతులకు అవసరమైన యూరియా సరఫరాకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ధర్నాలు, నిరసనల ద్వారా ప్రజా జీవనానికి ఆటంకం కలిగించవద్దని రైతులకు అవసరమైన యూరియా సరఫరాకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.

## నిఘా నీడలో మిర్యాలగూడ పట్టణం

.. సీసీ కెమెరాల ఏర్పాటుకు పదిలక్షల ఆర్థిక సాయం చేసిన వ్యాపారులు

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*



.శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాల ఆవశ్యకత తప్పనిసరిగా మారిందని, అందు కోసం అవసరం అనుకున్న ప్రతీ చోట వాటిని ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. పట్టణం లోని ప్రధాన మార్గాల్లో సీసీ కెమెరాల భిగింపుకి మిర్యాలగూడ వ్యాపారస్తులు గురువారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లతో కలిసి పదిలక్షల చెక్కు ని కలెక్టర్ ఇలా త్రిపాఠి కి అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు, రోడ్డు ప్రమాదాలు, నేర సంఘటనలకు పాల్పడితే సీసీ కెమెరాల్లో రికార్డు అవుతుందన్నారు. వాటి ఆధారంగా నేరస్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వ్యాపారవేత్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీ ఎస్పీ రాజశేఖర్ రాజు , సిఐలు సోమ నరసయ్య నాగభూషణం పీఎన్డి ప్రసాద్. పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాలరెడ్డి. తాజా మాజీ కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సి రెడ్డి. దేశిడి శేఖర్ రెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్. 25 వ వార్డు ఇన్చార్జి గోదాల జానకి రామ్ రెడ్డి. మీడియా ఇంచార్జ్ శరత్.ఎస్సై రాంబాబు తదితరులు పాల్గొన్నారు..

## బీసీ రిజర్వేషన్ నిర్ణయం హర్షనీయం

*నూతనకల్... సెప్టెంబర్ 04 ప్రభాతవార్త..*



. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42!! శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బిసి సమాజానికి గర్వకారణం అని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తోణుకునూరి సైదుల్ గౌడ్ అన్నారు బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద జనాభా ఉన్నటువంటి బీసీలు ఎన్నో దశాబ్దాలుగా రాజకీయంలో వెనకడుగులో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా బీసీలకు న్యాయం జరిగే విధంగా బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు చేస్తుందని అన్నారు సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీలో 42 శాతం తీర్మానం చేయడం హర్షనీయమని తెలిపారు

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బెజవాడ వెంకటేశ్వర్లు

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:*



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, గాజులరామారంలో ఆగస్టు 20, 21, 22 తేదీలలో జరిగిన సిపిఐ రాష్ట్ర నాలుగో మహాసభ లో తనను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సూర్యాపేట సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయం ధర్మభిక్షం భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిలుకూరు మండలం, బేతవోలు గ్రామంలో అతి సామాన్య కుటుంబంలో పుట్టానన్నారు. కామ్రేడ్స్ తాళ్లూరి భద్రయ్య, దొడ్డ నరసయ్య, దొడ్డ నారాయణరావు, గన్నా చంద్రశేఖర్ల స్ఫూర్తితో విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు పార్టీ విధానాలకు ఆకర్షితులై ప్రజానాట్యమండలి, విద్యార్థి, యువజన రంగాలలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బాధ్యతలు చేపట్టానని తెలిపారు.. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ బాధ్యత స్ఫూర్తితో మరింతగా రైతు, కార్మిక, పేద ప్రజల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలను జిల్లా నాయకత్వంతో సమిష్టిగా కృషిచేసి ముందుకు తీసుకెళ్తానని తెలిపారు

## రాయితీ పై రైతులకు వ్యవసాయ పనిముట్లు

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 04:(ప్రభాత వార్త)*

జాజిరెడ్డిగూడెం మండలం రైతు వేదిక రామన్నగూడెం గ్రామంలో గురువారం జరిగిన సమావేశంలో మండల వ్యవసాయ అధికారి పెందోట గణేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రాయితీలపై అందజేస్తున్న వ్యవసాయ పనిముట్లను రైతులు పొంది, వాటిని ఉపయోగించి అభివృద్ధి చెందాలని కోరారు. రాయితీ రూ.1,000లుఉందని అన్నారు. తైవాన్ పవర్ స్ప్రేయర్లు 26ఉన్నాయని రాయితీ రూ.10 వేలు ఉందని, జనరల్ కు 20, ఎస్సీ 4, ఎస్టీ 2 కేటాయించామని, రోటోవేటర్లు 8 మంజూరయ్యాయని, రాయితీ రూ.50 వేలు ఉందని, జనరల్ 6. ఎస్సీ 1, ఎస్టీ 1 కేటాయించామని, విత్తనములు మరియు ఎరువులు వేసే డ్రిల్ మిషన్లు 2 మంజూరయ్యాయని, రాయితీ రూ.30 వేలు ఉందని, జనరల్ 1, ఎస్సీ 1 కేటాయించామని, ట్రాక్టర్తోదున్నే కల్టివేటర్ డిస్కహారో, నాగలి, దమ్ము, చక్రాలు 12 మంజూరయ్యాయని, రాయితీ రూ.20 వేలు ఉందని, జనరల్ 9. ఎస్సీ 2, ఎస్టీ 1 కేటాయించామని, పొలంగట్టు వరాలు చెక్కే యంత్రం 1 మంజూరైందని, రాయితీ రూ.15 వేలు ఉందని జనరల్ కేటాయించామని అన్నారు. కలుపుతీసే పవర్ వీడర్ 1 మంజూరైందని, రా యితీ రూ.35 వేలు ఉందని, ఎస్టీ కి కేటాయించామని, బ్రష్ కట్టర్లు 2 మంజూరయ్యాయని, రాయితీ రూ.35 వేలు, జనరల్ కు 1, ఎస్టీ 1 కేటాయించామని, ట్రాక్టర్ కు అమర్చే పవర్ టిల్లర్లు 1 మంజూరైందని, రూ.1 లక్ష రాయితీ ఉందని, జనరల్ కేటాయించామని తెలిపారు. ఈ వ్యవసాయ పనిముట్లు రాయితీలపై పొందుటకు రైతులు సెప్టెంబర్ 15వ తేది లోపులో దరఖాస్తులు ఇవ్వాలని, అట్టి దరఖాస్తుకు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ జిరాక్స్, పాస్ ఫోటోలు జతపరచాలని, ట్రాక్టర్కు సంబంధించిన పనిముట్లు పొందేవారు వ్యవసాయ ట్రాక్టర్ ఆర్సి జిరాక్స్ జతపరచాలని తెలిపారు. వివరాలు కావలసినవారు మండల వ్యవసాయ అధికారి సెల్ 8977755373 తెలుసుకోవాలని కోరారు. సమావేశంలో రైతులు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయశాఖ సిబ్బంది. పాల్గొన్నారు. .

# నిర్దేశించిన గడువులోపు నిర్మాణం పనులను పూర్తి చేయాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు

భువనగిరి, ఆగస్టు 4 (ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమృత్ 2.0 నిర్మాణం పనులను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు గురువారం ఆయన కలెక్టరేట్ కార్యాలయంలోని సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులతో అమృత్ నిర్మాణం పనులపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. రాబోయే రోజుల్లో గ్రామాల్లో ఎటువంటి నీటి ఎద్దడి తలెత్తకుండా అమృత్ పథకంలో మున్సిపాలిటీల పరిధిలో కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, నిర్దేశించిన గడువులోపు సంబంధిత కాంట్రాక్టర్లు సంబంధిత పనులను పూర్తిచేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా 150 కోట్ల పైచిలుకు నిధులతో నీటి ఎద్దడి నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమృత్ పథకం కింద మున్సిపాలిటీల పరిధిలో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని వచ్చే మార్చి 31 లోపు ప్రారంభించిన పనులను పూర్తి చేయించాలని ఇంజనీరింగ్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు . చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో 2400 కేఎల్ కెపాసిటీ కలిగిన నాలుగు వాటర్ ట్యాంకులను, 2. 75 కిలోమీటర్ల పొడవు ఫ్రీడర్ లైను ,26.84 కిలోమీటర్ల పొడవు డిస్ట్రిబ్యూషన్ పైపులైను ఏర్పాటు చేయడానికి 29.59 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో 1450 కే.ఎల్ కెపాసిటీ కలిగిన రెండు వాటర్ ట్యాంకర్ల నిర్మాణాలతో పాటు 5.32 కిలోమీటర్ల పొడవు ఫీడర్ పైపులైన్, డిస్ట్రిబ్యూషన్ లైన్ 7.42 కిలోమీటర్ల పొడవు ఏర్పాటు చేసేందుకు సుమారుగా 12 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని, ఇట్టి పనులు పురోగతిలో ఉన్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో 500 కేఎల్ కెపాసిటీ కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణం తో పాటు ఫీడర్ లైన్ 2.16 కిలోమీటర్ల పొడవు ,డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ 42.76 కిలోమీటర్ల పొడవు,ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో 17 కేఎల్ కెపాసిటీ కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణంతోపాటు 4.47 కిలోమీటర్ల పొడవు ఫీడర్ లైన్ ,9.70 కిలోమీటర్ల పొడవు డిస్ట్రిబ్యూషన్ లైన్ నిర్మించేందుకు 12 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. అదే భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో 28 కేఎల్ కెపాసిటీ కలిగిన మూడు వాటర్ ట్యాంకులు, 2.58 కిలోమీటర్ల పొడవు ఫీడల్ లైను ,3.59 కిలోమీటర్ల పొడవు డిస్ట్రిబ్యూషన్ పైపు లైను ఏర్పాటు చేసేందుకు 21.80 కోట్ల నిధులు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు అదే యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో 2200 కేఎల్ కెపాసిటీ కలిగిన మూడు వాటర్ ట్యాంకులు నిర్మాణంతోపాటు 11.56 కిలోమీటర్ల పొడవు ఫీడర్ లైను,76.60 కిలోమీటర్ల పొడవు డిస్ట్రిబ్యూషన్ పైపు లైన్ నిర్మాణం కొరకు 88.16 కోట్ల నిధులతో పనులను చేపట్టడం జరిగిందని, వచ్చే మార్చి లోపు అమృత్ స్కీం కింద చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు సమర్ధవంతంగా సమన్వయంతో ముందుకు వెళ్లాలని సదరు పనులను పర్యవేక్షి ంచి ఇంజనీరింగ్ అధికారులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అమృత్ స్కీం పనులను పర్యవేక్షి ంచే సుపరిండెంట్ఆఫ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, డి ఇ.మనోరమ తదితరులు పాల్గొన్నారు..

# జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే బి ఎల్ ఆర్.

మిర్యాలగూడ. సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:






మిర్యాలగూడ నియోజకవర్గం సత్వర, సమగ్ర అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జంతు జననం నియంత్రణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్) అన్నారు. అన్ని రకాల జంతువుల సంక్షేమం సంరక్షణకై పట్టణ సమీపంలోనే అవంతిపురం వద్ద సుమారు రూ 60 లక్షల వ్యయంతో రెండు ఎకరాల విస్తీర్ణం నిర్మించనున్న జంతు జననం నియంత్రణ కేంద్రం ఏర్పాటుకు కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రం ద్వారా అన్ని రకాల జంతువులకు ఇంజక్షన్లు స్టెరి లైజేషన్లు, జంతువులను సంరక్షి ంచే అవకాశం ఉందని, ముఖ్యంగా కుక్కల నియంత్రణకు ఆపరేషన్ చేయించే విధంగా ఏర్పాటు చేస్తున్న ఈ కేంద్రానికి అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తానన్నారు. ఈ కేంద్రంలో కుక్కలు కోతులతో పాటు అన్ని రకాల జంతువుల సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ పట్టణ సమగ్ర అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ కళాశాల, ఏటీసీ కేంద్రం ఏర్పాటు, సాండ్ బజార్ వంటివన్నీ ఇక్కడ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.



అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఇటీవల కాలంలో చిన్నారులపై వీధి కుక్కల దాడులు ఎక్కువయ్యాయని, వాటిని అరికట్టేందుకు వాటి జనాభాను నియంత్రించేలా హైదరాబాదులో అంటే మహానగరంలో తప్ప ఎక్కడ లేని జంతు జనన నియంత్ర కేంద్రాన్ని ఏర్పాటు చేయటం సంతోషకరమన్నారు. ఎన్జీవో తో చేసుకున్న ఒప్పందం మేరకు నల్గొండ మోడల్ లాగానే మిర్యాలగూడలో కూడా ఈ జంతు జనన నియంత్ర కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టి తెలిపారు. మున్సిపాలిటీ తో పాటు చుట్టుపక్కల కుక్కలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని ఆ కేంద్రంలో స్టెరిలైజేషన్ చేయించడం జరుగుతుందన్నారు. కుక్కలకు స్టెరి లైజేషన్ తో పాటు, వీధి కుక్కలు పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్ ఇప్పించాలని, అవి ప్రభుత్వ పశు వైద్యశాలలో ఉచితంగా లభిస్తుందన్నారు కుక్కలకు ప్రతి ఏడాదికి ఒకసారి వ్యాక్సిన్ వేయించాలని, జిల్లాలోని దేవరకొండ మున్సిపాలిటీలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కుక్క కాటు వల్ల వచ్చే రే బీస్ వ్యాధి నియంత్రణకు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్ ఉందని దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ కుక్క కాటు ప్రమాదమని నిరక్ష ్యం చేస్తే రేబిస్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని, అందువల్ల కుక్క కరిచిన వెంటనే యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. చిన్నారులు, పెద్దలు కుక్కల బారిన పడకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలేపాటి, జిల్లా పశువర్ధక అధికారి డాక్టర్ రమేష్. మిర్యాలగూడ కమిషనర్ శ్రీనివాస్. పశుసంవర్ధక ఏడీలు శంకర్రావు జూలకంటి వెంకట్ రెడ్డి. మున్సిపల్ ఏడీ వెంకన్న. ఎంపీడీవో శేషగిరి శర్మ.సీనియర్ నాయకులు స్కైలాబ్ నాయక్.పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి. తాజా మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి. ముదిరెడ్డి నర్సిరెడ్డి. 25 వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదీల శ్రీనివాస్.ఆర్ ఐ లు ఠాగూర్ రామకృష్ణ. కృష్ణయ్య. జె వివో జానీ పాషా. కార్యదర్శి గాయత్రి తదితరులున్నారు.

## నేడు ఉపాధ్యాయ దినోత్సవంకు

## హాజరుకానున్న మంత్రి కోమటిరెడ్డి, మండల చైర్మన్ గుత్తా

నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 4 :

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 5 న ఉదయం 11 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బి. బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లాలోని పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, అధికారులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు అందరూ పెద్ద ఎత్తున హాజరవుతున్నట్లు తెలిపారు.

## లైంగిక దాడి కేసులో ఇద్దరికి జైలుశిక్ష.

సంచలన తీర్పు ఇచ్చిన పోక్సో కోర్టు

నల్లగొండ, ప్రభాతవార్త సెప్టెంబరు 4 :

నల్లగొండ జిల్లాలో వేర్వేరు మండలాల్లో ఇద్దరు బాలికలపై లైంగిక దాడికి పాల్పడిన ఇద్దరు నిందితులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ నల్లగొండ పోక్సో కోర్టు న్యాయమూర్తి గురువారం సంచలన తీర్పు వేలువరించారు. దేవరకొండ మండలం గొట్టిముక్కల గ్రామంలో 2018 మార్చి 9 న భాస్కరాచారి అనే నిందితుడు మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ కేసు పై విచారణ జరిపిన న్యాయస్థానం నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష రూ. 25 వేల జరిమానా, బాధితురాలికి రూ. 10 లక్షల పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చింది... మరో కేసులో నిందితునికి 22 ఏళ్ల జైలు శిక్ష..... చండూరు మండలం దోనిపాముల గ్రామానికి చెందిన నిందితుడు తిప్పర్తి యాదయ్య మైనర్ బాలికపై అత్యాచారం చేశాడు. దీనిపై 2016లో చండూరు పోలీసే స్టేషన్ లో కేసు నమోదైంది. అప్పటినుంచి నుంచి వాదనలు కొనసాగుతుండగా గురువారం ఫోక్సో కోర్టు తీర్పు వెలువరించింది. నిందితుడికి 22 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.35 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది. అంతేకాకుండా బాధిత కుటుంబానికి నిందితుడు రూ.10.50లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది.

## అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్న

## ఫర్టిలైజర్, సీడ్స్ యజమాని పై కేసు నమోదు

ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు కాకుండా అధిక ధరలకు యూరియాను పక్కదారి పట్టించినా, ఎలాంటి అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరిక

నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త,

సెప్టెంబరు 4:అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్న నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, దోమలపల్లి శ్రీ కనకదుర్గ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్, సీడ్స్ దుకాణ యజమాని పగిడిమర్రి విగ్నేష్, సహాయకులు మొగుదాల శివ, శీలం లింగమూర్తిలపై కేసు నమోదు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రోజువారీ తనిఖీలలో భాగంగా బుధవారం తన సిబ్బందితో మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన సందర్భంగా,నల్గొండ మండలం, దోమలపల్లి గ్రామంలో ఉన్న శ్రీ కనకదుర్గ ఫర్టిలైజర్స్, ఫస్టిసైడ్స్ !! సీడ్స్ దుకాణాన్ని తనిఖీ చేయడం జరిగిందని, ఆ సమయంలో ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తున్న యూరియా ధరలను, యూరియా స్టాక్ వివరాలను దుకాణం ఎదుట పట్టికలో ప్రదర్శించలేదని,ఈ విషయం గమనించిన అధికారులు దుకాణంలో ఎరువులు అమ్మిన రశీదు బుక్కుల ఆధారంగా యూరియా కొనుగోలు చేసిన కల్వలపల్లి గ్రామానికి చెందిన వంటేపాక సైదులు, కన్నెబోయిన శంకర్, బీరెల్లి గూడెం కు చెందిన దాసరి బిక్షం బస్తా యూరియా 266/ రూపాయల ఎంఆర్ పి ధరకు బదులుగా, 350/ రూపాయలకు కొనుగోలు చేసినట్లు గమనించడం జరిగిందని, అంతేకాక ఇదే విషయాన్ని సదరు షాపు నుండి యూరియాను కొన్న పైన పేర్కొన్న రైతులతో పాటు, మరికొంతమంది రైతులు వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వ్యయ ప్రయాసల కోర్చి యూరియాను సరఫరా చేస్తుండటం, అంతేగాక, ప్రతిష్టాత్మకంగా తీసుకొని రైతులందరికీ యూరియాను అందించేందుకు చర్యలు తీసుకుంటుండగా, రైతులను మోసం చేసి అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్నందుకు నల్లగొండ రూరల్ పోలీసు స్టేషన్ లో ముగ్గురిపై బి ఎన్ ఎస్ ఆక్ట్ నిత్యావసర వస్తువుల చట్టం సెక్షన్7, ఎరువుల నియంత్రణ ఆర్డర్ చట్టం1957 ,సెక్షన్ 19 ,తదితర చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. యూరియాను అధిక ధరలకు విక్రయించడం, పక్కదారి పట్టించడం, అక్రమాలకు పాల్పడడం వంటి చర్యలకు ఎవరు పాల్పడినా సహించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని,అవసరమైతే పి డి ఆక్ట్ నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## గణేశుడు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం

*తుంగతుర్తి . సెప్టెంబర్ 4. ప్రభాతవా*

తుంగతుర్తి లో ఏర్పాటుచేసిన వినాయకుని మండపాల వద్ద గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడికి రకరకాల నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు . అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదానం అన్ని దానాల కల్లా గొప్పదని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్ , డి సి సి బి డైరెక్టర్ గుడిపాటి సైదులు, టీయూడబ్ల్యూజే నాయకులు శంకరమంచి రవీందర్ శర్మ లు అన్నారు. ఈ కార్యక్రమంలో మండపాల నిర్వాహకులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గణేశుని శోభయాత్ర

*తిరుమలగిరి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో తోపాటు మున్సిపాలిటీ కేంద్రంలో వినాయకుని నిమజ్జనం ఎంతో శోభాయాత్రంగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు గణేశుని తొమ్మిది రోజులు వినాయకునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి గురువారం నాడు గణేశుని మండప నిర్వాహకులు కోలాహలంగా ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువులలో నిమజ్జనం చేశారు తిరుమలగిరి తెలంగాణ చౌరస్తాలో ఏర్పాటుచేసిన వినాయకుని శోభాయాత్రలో స్థానిక తాసిల్దార్ హరిప్రసాద్ మరియు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు శోభాయాత్రలో పాల్గొన్నారు గణేశునికి వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేశారు స్థానిక చెరువుల వద్ద పోలీస్ బలగాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాపాక సోమేశ్ గజ్జి ఉపేందర్ గబ్బెట సంతోష్ సోమేశ్ తిరిపిశెట్టి వెంకటరెడ్డి శ్రీధర్ నవీన్ ఈశ్వరయ్య హరిప్రసాద్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## స్టేట్ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 04:(ప్రభాత వార్త)*



జాజిరెడ్డిగూడెం మండలం లోయపల్లి గ్రామంలో యస్. బి. ఐ. ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత గురుంచి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్టేటబ్యాంక్ య. డి ఎం. వెంకట నాగ ప్రసాద్ గారు ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు శిలీలీరిరితీ్ర శిలీళీతీ, తిశ్రీ గురించి వివరించారు. అకౌంట్ ఉండడం వలన ఉపయోగాలు మరియు డబ్బులు పొదుపు చేయడం అంటే ఏమిటి విషయాలు సవివరంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ బదావత్ రామకృష్ణ మరియు సి. యస్. పి. తాడూరి రామకోటి, బ్యాంకు సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తిమ్మాపురం జడ్. పి. ఎచ్. స్ లో స్వపరిపాలన దినోత్సవం

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 04:(ప్రభాత వార్త)*

ఉపాధ్యాయ దినోత్సవమును పురస్కరించుకొని గురువారం మండల పరిధిలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు కుంభం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలువురు మాట్లాడుతూ గురువుల సేవలను కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు సర్వే పల్లి రాధాకృష్ణ జీవిత విశేషాలను, గురువుల యొక్క విశిష్టతను తెలియజేశారు .అనంతరం ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పొదిల అనసూయ మృతి పట్ల సంతాపం

*మోతె, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త.*



.మండలం లోని రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది పొదిల ప్రదీప్ కుమార్ తల్లి పొదిల అనసూయ అనారోగ్యంతో కన్నుమూశారు. ఆమె మృతి బాధాకరమని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్ తెలిపారు.ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు .అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల కార్యదర్శి మద్ది మధుసూదన్ రెడ్డి, శంకర్ నాయక్, పిట్టల నగేష్, సామ ప్రభాకర్ రెడ్డి, మిక్కిలినేని సతీష్ బాబు ,తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిగ్నల్లీ బాయ్స్ యూత్ వినాయక విగ్రహం వద్ద అన్నదానం

*రామన్నపేట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని కాంగ్రెస్ జిల్లా నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని నీర్నెముల గ్రామంలో గల్లీ యూత్ ఏర్పాటు చేసిన విగ్రహానికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్న ధాత కందిమల్ల ప్రేమలత గోపాల్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి వారు మాట్లాడుతూ అన్నదానం చేయడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నోముల మల్లేష్, నోముల స్వామి, నోముల యాదగిరి, ముత్యాల శివ, యూత్ సభ్యులు నోముల గణేష్, నోముల మత్యగిరి, చిప్పపల్లి మధు, మస్కు అజయ్ గల్లీ బాయ్స్ యూత్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికుడుని పరమర్శించిన బొర్ర రమేష్

*బీబీనగర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:*



మండలంలోని రాయరావుపేట గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు లింగబాయి రాములు షుగర్ వ్యాధితో బాధపడుతూ గాంధీ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వెళ్ళగా, ఆసుపత్రిలో అతని కాలు తీసివేశారు. గురువారం బీఆర్ఎస్ నాయకులు బొర్ర రమేష్ పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గత 20 సంవత్సరాలుగా రాములు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికునిగా గ్రామానికి సేవలు అందించడం జరుగుతున్నదని, త్వరగా ఆరోగ్యంగా కోలుకోవాలని ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రొంపి నర్సింహ్మా తదితరులు ఉన్నారు.

## తునికి మహేష్ ను పరామర్శించిన మాజీ ఎంపీటీసీ

*.. బొమ్మల రామారం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:*




బొమ్మల రామారం మండలం ని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు తునికి మహేష్ తండ్రి గత నెల 26 న బాలనర్సయ్య అనారోగ్యం తో మృతి చెందడం తొ గురువారం అయన దశదిన కర్మ కు తిమ్మాపూర్ మాజీ ఎంపీటీసీ ధీరావత్ శ్రీహరి నాయక్ హాజరు అయి చిత్రపటానికి నివాళులు అర్పించి,మహేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు జూపల్లి బాలకృష్ణ.సిద్దగౌని అమరేందర్ గౌడ్ పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

*ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:*



మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పోకల మల్లమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. అలాగే పల్లెర్ల గ్రామానికి చెందిన పల్లపు మచ్చగిరి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.5,000 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ, గ్రామశాఖ కాలే మల్లేష్, మాజీ ఎంపీటీసీ సుంకరి పరుశురాములు, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య, సెక్రటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య, కొత్తపల్లి నరసయ్య, మాజీ వార్డ్ మెంబర్ వడ్డబోయిన సుధాకర్, ఆత్మకూరు మండలం టిఆర్ఎస్వి సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, సుబ్బురు కనకయ్య, లక్కర్స్ శంకరయ్య, లక్కర్స్ సత్యనారాయణ, సుంకర రామచంద్రు, కొత్తపెల్లి అశోక్, అల్లంచెట్టి రామచంద్ర, కొత్తపెల్లి శంకరయ్య, కాలే వెంకటేష్, ముత్తినేని రామచంద్ర, కోమటిశెట్టి యాదగిరి, కొత్తపెల్లి మల్లయ్య, గజ్జెల్లి కుమార్, గజ్జెల్లి యాదగిరి, వడ్డెబోయిన రాజయ్య, పందుల నరసింహ, సుంకరి స్వామి, మాజీ సర్పంచ్ నాయిని నరసింహారెడ్డి, నిమ్మ రెడ్డి నరేందర్ రెడ్డి, దండు గోపాల్, ఉడత సత్తయ్య, మంగ శ్రీనివాస్, పల్లపు మచ్చగిరి, మేడి రవి, దండు నవీన్, కొమ్మిరి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహల వద్ద అన్న ప్రసాద వితరణ

*నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబర్ 4 :*

వినాయకుని నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని మేలదుప్పలపల్లి రోడ్ లో శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో ఉన్న వినాయకుని విగ్రహం వద్ద గురువారం సుంకిశాల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఒగ్గు చిన్మయ రావు, నరేష్ పాల్, వేణు కుమార్, కారింగు శ్రీను, శిరీష, కుమార్, లక్షి ్మ, మేరమ్మ, వెంకటేశం, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.నాగార్జున కాలనీ లో అన్న ప్రసాద వితరణ..నాగార్జున కాలనీలు ఉన్న వినాయకుని విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం సెట్నిస్ ఫ్యామిలీ గార్డెన్ రెస్టారెంట్ నిర్వహకులు ఉజ్జని అనిల్ రావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ యమా కవితా దయాకర్, కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ లొ ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త సెప్టెంబర్ 4*

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ మెయిన్ బజార్ లోని స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ లో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా గురువులందరినీ విద్యార్థులు సన్మానించారు, స్కూల్ ప్రిన్సిపాల్ ఏ శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దే అరుదైన గౌరవం గురువులకే దక్కుతుందని అన్నారు, ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థుల మధ్యనే అధిక సమయం గడిపిన మహోన్నత వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణ అని ఎదుటి వారికి బోధించడం వల్ల తన విజ్ఞానం కూడా అభివృద్ధి చెందుతున్న గాని బాగా నమ్మిన వ్యక్తి అని ఆయనను కొనియాడారు, విద్యాబుద్ధులు నేర్పి మన ఎదుగుదలకు తోడ్పడే గురువులకు మనం ఎంత ఇచ్చినా రుణం తీర్చుకోలేమని, ప్రయోజకులమై ఉన్నత స్థానాలు అధిరోహించడమే అసలైన గురుదక్షి ణ అని అన్నారు. కరస్పాండెంట్ నకులరావు మాట్లాడుతూ పిల్లల భవితవ్యాన్ని తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుదేనని, దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే పురుడుపోసుకుంటుందని, ఉపాధ్యాయులు సైతం సర్వేపల్లి ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఏ శివకుమార్, కరస్పాండెంట్ నకులరావు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన శోభాయాత్రకు పటిష్ఠ బందోబస్తుతో సర్వం సిద్ధం

నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, సెప్టెంబరు 4:

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం వినాయకుల నిమజ్జనాలు జరగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుమారు 950 మంది పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. గణేష్ శోభాయాత్ర సందర్భంగా 1 టౌన్ పట్టణ కేంద్రంలో స్టార్ పంక్షన్ హాల్ లో సిబ్బందికి ఏర్పాటు బ్రీఫింగ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ రేపు శోభ యాత్ర సమయంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్దేశించిన ప్రదేశంలో ఉంటూ విధులు నిర్వర్తించాలని తెలిపారు. శోభ యాత్ర వెళ్ళే మార్గంలో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. శోభ యాత్ర సమయంలో మజీద్లు, దర్గాలు, చర్చీల వద్ద ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందిగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. .పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్.. .. హాలియ దేవరకొండ నుంచే హైదరాబాద్ కు వెళ్ళే వాహనదారులు జే ఎం గౌడ్ ఎక్స్ రోడ్డు, ఈద్గా వయా మునుగోడు



బై పాస్ ఐటీ హబ్ మీదిగా మళ్లించనైనది... మిర్యాలగూడ నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు తిప్పర్తి, నకిరేకల్,నార్కట్ పల్లి మీదిగా హైదరాబాద్ వైపు మళ్లించనైనది... హైదరాబాద్ నుంచి మిర్యాలగూడ వెళ్లే వాహనాలు నార్కట్పల్లి నకిరేకల్ వయా తిప్పర్తి మీదిగా మిర్యాలగూడ మళ్లించనైనది. .. హైదరాబాద్ నుంచి హాలియ దేవరకొండ కు వెళ్ళే వాహనదారులు ఐటీ హబ్ మునుగోడు బై పాస్,ఈద్గా వయా, జే ఎం గౌడ్ ఎక్స్ రోడ్డు మీదిగా మళ్ళించనైనది.. దేవరకొండ నుంచి మిర్యాలగూడ వెళ్ళే వాహనదారులు డి.ఈ.ఓ ఆఫీసు నుంచి మళ్లించడం జరిగింది... కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, యస్పి డీఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మున్సిపల్ సిబ్బంది

నాగార్జునసాగర్ ప్రభాతవార్త సెప్టెంబర్ 4

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో రెండు రోజుల క్రితం గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందిన ఆవును గురువారం నాడు నందికొండ మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ ఆఫీసులో పనిచేసే పర్యావరణ ఇంజనీర్ బాలాజీ నాయక్ మరియు సిబ్బంది గుంతలో పూడ్చి ఖననం చేసి మానవత్వం చాటుకున్నారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మంగళవారం రాత్రి స్థానిక నాట్కో ఫార్మా కంపెనీ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి పైన గుర్తుతెలియని భారీ వాహనం ఢీకొనడంతో ఆవు తీవ్రంగా గాయపడి మృతి చెందింది. దీంతో స్థానికుల ఫిర్యాదు మేరకు మృతి చెందిన ఆవు కళేబరాన్ని సాగర్ ఫస్ట్ టౌన్ పాత శివం హోటల్ టైగర్ ర్యాలీ భూములకు వెళ్లే సబ్ రోడ్డు పక్కన గుంత తీసి ఖననం చేసినట్లుగా స్థానిక రైతులు పేర్కొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నూతన నిర్మాణ స్థలం కోసం పరిశీలన

నిడమనూరు ప్రభాతవార్త సెప్టెంబర్4



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలం కోసం మాజీ సీఎల్పీ నేత మరియు నాగార్జునసాగర్ సభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ఆదేశానుసారం నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నిడమనూరు మండలంలోని ఊట్కూరు గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నూతన నిర్మాణంకోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అమిత్ నారాయణ, మండల తాసిల్దార్ జంగాల కృష్ణయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, డి శైలజ, ఎంపీడీవో భువనగిరి రమేష్, మాజీ సర్పంచులు నర్సింగ్ కృష్ణయ్య గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, ముంగి శివ మారయ్య రూపని కృష్ణయ్య,మాధవి, బొల్లె పల్లి జానయ్య, శిరీషాల యాదగిరి, నర్సింగ్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## పౌరులు వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి

హాలియా, ప్రభాతవార్త సెప్టెంబర్4:

పౌరులు వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలని హాలియా మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గారెడ్డి అన్నారు. గురువారం హాలియా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో హాలియాలోని కృష్ణవేణి పాఠశాలలో ˜వీధి కుక్కల నియంత్రణ మరియు రేబిస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంపులుగా తిరిగే కుక్కలు ప్రమాదకరమై ఉండే అవకాశం ఉండేదున ఒంటరిగా వెళ్లకూడదని, ఇంట్లో పెంచే కుక్కలను నిరక్ష ్యంగా బయటకు వదిలి ˜ెట్టకుండా యజమాని పర్యవేక్షణలోనే బయటకు తీసు ˜వెళ్ళాలని తెలిపారు. కార్య క్రమంలో మున్ ్సపల్ ఎ ఇంజనీర్ రవిక ్మార్, మున్సిపల్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## నల్లగొండ జిల్లా కబడ్డీ క్రీడా కారుడి చరిత్రే అర్జున్ చక్రవర్తి చిత్రం

. డైరెక్టర్ విక్రాంత్ రుద్ర గౌడ్.



. సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:నల్లగొండ జిల్లాకు చెందిన కబడ్డీ క్రీడాకారుడు అశోక్ చక్రవర్తి చరిత్రను ఆధారంగా చేసుకొని సూర్యాపేట జిల్లా మోతె మండలం ఉర్లుగొండగ్రామానికి చెందిన డైరెక్టర్ చామకూరి విక్రంత్ రుద్ర గౌడ్, నిర్మించిన అశోక్ చక్రవర్తి చిత్రం గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తిరుమల మల్టీప్లెక్స్ లో ప్రదర్శించడం జరిగింది. అనంతరం అభిమానులు మాట్లాడుతూ తమ జిల్లాకు చెందిన డైరెక్టర్ విక్రాంత్ రుద్ర 2015లో ఐటీ ఉద్యోగం 15లక్షల ప్యాకేజీ వదిలేసుకొని ఇంత మంచి చిత్రం తీయడం ఆనందంగా ఉందన్నారు. సినిమా ఆద్యాంతం ఎంతో ఆసక్తికరంగా కబడ్డీ క్రీడా నేపథ్యంలో సాగిన సినిమా ఏక్కడ ఎంత మాత్రం బోర్ కొట్టలేదన్నారు. ఈ సినిమా ఖచ్చితంగా ప్రేక్షకాదరణ పొందుతున్న దని ఒ కబడ్డీ క్రీడాకారున్ని ప్రపంచానికి పరిచయం చేసేందుకు చేసిన విక్రాంత్ రుద్ర చేసిన ప్రయత్నం అద్భుతమన్నారు. అనంతరం థియేటర్ వద్ద అభిమానులు టపాసులు పేల్చి కేక్ కట్ చేసి సినిమా విజయాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ విక్రాంత్ రుద్ర గౌడ్, తల్లిదండ్రులు చామకూరి ఉప్పయ్య సీతమ్మ, సోదరుడు నరేష్ గౌడ్, జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాంపాటి రాధాకృష్ణ గౌడ్, రిటైర్డ్ టీచర్ ఖమ్మంపాటి యాదగిరి, చిత్ర యూనిట్ తో పాటు పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

హాలియా, ప్రభాతవార్త సెప్టెంబర్ 4

తమ వృత్తినే పవిత్ర కార్యంగా భావించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతూ సమాజ సేవకులుగా నవభారత నిర్మాతలుగా రూపొందించే స్థాయి ఉపాధ్యాయుడికే దక్కుతుందని బ్రైట్ స్కూల్ డైరెక్టర్ మందా నరేందర్ రెడ్డి అన్నారు.గురువారం సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశపు గొప్ప విద్యావేత్త, తత్వవేత్త మానవతావాది సర్వేపల్లి రాధాకృష్ణ అని కొనియాడారు. ప్రగతిశీల సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకం అని నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి సత్కరించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు తెలంగాణ నల్గొండ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

నల్గొండ టౌన్ సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:

నల్గొండ పట్టణంలోని హైదరాబ్ రోడ్ లో గల వైఆర్పి ఫౌండేషన్ కార్యాలయంలో గురువారంపిఆర్టియు తెలంగాణ నల్గొండ జిల్లా సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగులవంచ చంద్రశేఖర రావు, ఎన్నికల పరిశీలకులుగా సూర్యాపేట జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రామ్మోహన్, ఉపేందర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది.పి ఆర్ టి యు నల్గొండ జిల్లా అధ్యక్షులుగా చిలుముల బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా



బొమ్మపాల గిరిబాబు లను ప్రకటిస్తూ గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలో నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తూ ముందుంటామని అభిప్రాయపడ్డారు.ముఖ్యఅతిథిగా చంద్రశేఖర రావు హాజరై మాట్లాడుతూ.. నూతన కార్యవర్గం క్షేత్రస్థాయిలో పనిచేస్తూ సంఘాన్ని బలోపేతం చేయాలని సూచించారు.

## ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలి

రూరల్ సిఐ, రాజశేఖర్.



సూర్యాపేట, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త: పట్టణ పరిధిలోని 4 వార్డు కాసింపేట గ్రామంలోని బొడ్రాయి వద్ద వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల భాగంగా శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్దకు ముఖ్యఅతిథిగా సూర్యాపేట రూరల్ సిఐ, రాజశేఖర్. చివ్వెంల ఎస్సై మహేశ్వర్ కుమారులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యూత్ సభ్యులు శాలువాలతో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎలాంటి గొడవలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో, నిమజ్జనం జరుపుకోవాలని. డీ జే లు కాకుండా, సన్నాయి మేళం , బ్యాండు తోటి ఊరేగింపు జరుపుకోవాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో అల్గాస్. శ్యామ్ సుందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నక్క .లింగయ్య, నక్క రాజు, సీనియర్ జర్నలిస్టు. తండ. నాగేంద్ర గౌడ్, రేగటి లింగయ్య, మమ్మద్. ఖాజా అఫ్ ఖాన్, రేగటి భద్రయ్య, చిమట శ్రీశైలం, నిలం.వెంకన్న పుట్టురి .దామోదర్ రెడ్డి, హుస్సేన్, నీలం శేఖర్, చిమట సతీష్, తన్నీరు లింగయ్య,సిరపంగి పరమేష్, గుండబోయిన. నాగయ్య , కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుపై కేంద్ర బృందం పరిశీలన

మిర్యాలగూడ. సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల కింద అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామ అభివృద్ధిని ప్రత్యేక ప్రగతి బాటలో నడిపించిన మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామాన్ని గురువారం కేంద్ర బృంద సభ్యులు పరిశీలించారు. 2020 2021 సంవత్సరంలో బాలల స్నేహ పూర్వక గ్రామపంచాయతీ థీమ్ అంశంపై రాష్ట్రస్థాయిలో అవార్డు గెలుచుకున్న గ్రామ పంచాయతీలో జరుగుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను పరిశీలనలో భాగంగా ఉత్తరప్రదేశ్ కు చెందిన పంచాయతీరాజ్ శాఖ ప్రజాప్రతినిధులు, అధికారుల బృందం తోపాటు తెలంగాణ సమీకృత గ్రామీణ అభివృద్ధి ఫ్యాకల్టీ బృంద సభ్యులు గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడి కేంద్రం, పల్లె ప్రకృతి వనం, కంపోస్ట్ షెడ్, వైకుంఠధామం తదితర అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఉత్తమ గ్రామ పంచాయతీగా మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ అంశాల్లో పలు పత కాలు అందుకున్న పంచాయతీ అభివృద్ధిపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి మైనేని రాఘవరావు, మండల ప్రత్యేక అధికారి జూలకంటి వెంకట్ రెడ్డి, ఎంపీడీవో శేషగిరి శర్మ, ఎంపీ ఓ మాతంగి రమేష్, ఏపీవో సూర్య నాయక్, తాజా మాజీ సర్పంచ్ బోగవెల్లి వెంకటరమణ చౌదరి( బాబి ), పంచాయితీ కార్యదర్శులు రవీందర్ రెడ్డి. శ్రీకాంత్ రెడ్డి. ఉపాధిహామీ సిబ్బంది కళావతి. రేణుక వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహా పుణ్యకార్యం

కోదాడ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:



అన్నదానం పుణ్యకార్యమని టిపిసిసి డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, జిల్లా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్,యడవల్లి బాల్‌రెడ్డి లు అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా భక్తులకు పట్టణంలోని మదర్‌తెరిసా యూత్ ఆధ్వర్యం లో గురువారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై పూజాకార్యక్రమం నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ సంస్కృతి లో భాగంగా వినాయక చవితి సందర్భంగా వేలాదిమందికి గణేష్ మండపాల నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తారన్నారు.పురాతన సంప్రదాయాలను గౌరవించడం మనబాధ్యతని గుర్తు చేశారు.అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదన్నారు.విఘ్నేశ్వరుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పండితులు విష్ణుబొట్లహరిప్రసాద్‌శర్మ, యూత్ అధ్యక్షులు చలిగంటి ప్రసాద్, బాలెబోయిన శ్రీనివాస్, చలిగంటి మురళి, కొలిపాక రాజేష్ , బాడిష రమేష్ , సత్తార్ ,యూత్ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిపై అనుచ్ఛిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

### బీఆర్ఎస్ పార్టీ పట్టణ సెక్రటరి జనరల్ పాపట్ల నరహరి

యాదగిరిగుట్ట ,సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:

కాంగ్రెస్‌పార్టీ నాయకులు బీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని బీఆర్ఎస్ పార్టీ పట్టణ సెక్రటరి జనరల్ పాపట్ల నరహరి అన్నారు.అధికారం ఉంది కదా నోటికి ఏది వస్తే మాట్లాడతామంటే పడటానికి సిద్ధంగా లేవన్నారు. గురువారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ పార్టీ నాయకులు రెచ్చిపోయి ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని కర్రె వెంకటయ్య అసభ్య పదజాలంతో ధూషించడం తీవ్ర అభ్యంతరకరమని చెప్పారు. నాయీ బ్రాహ్మణుల వద్ద నుంచి డబ్బులు తీసుకోలేదో వివరణ అడిగితే రెచ్చిపోయి మాట్లాడటం పట్ల సిగ్గు చేటన్నారు. మచ్చలేని నాయకుడని ఆయన రెండు సార్ల సర్పంచ్, ఎంపీటీసీ,జడ్పీటీసీగా గెలుపొందడమే కాకుండా బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడిగా కొనసాగుతున్నారని అన్నారు.పార్టీ సిద్దాంతాలకు కట్టుబడి పని చేసే నాయకుడని వివరించారు. దమ్ముంటే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఆయనపై పోటీ చేసి గెలుపొందాలన్నారు.మిమ్మల్నీ మాట్లాడిస్తున్న మీ నాయకుడి పరిస్థితి ఒక్కప్పుడు ఎలా ఉండేదో అందరికి తెలుసుని అప్పు కట్టలేక అమ్ముకుని సాధారణ జీవితాన్ని గడిపిన మీ నాయకుడికి కోట్లా ఆస్తి ఎలా వచ్చిందో



చెప్పాలన్నారు.అక్రమంగా భూములను కొల్లగొట్టి కబ్జాకు పాల్పడిన సంగతి అందరికీ తెలుసని అధికారంలో ఉన్నామని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని విరమర్శలు వస్తే ప్రతి విమర్శలు చేసే సమయంలో ఒళ్ల దగ్గర పెట్టుకుని మాట్లాడాలని. కొండపైన వర్తక వ్యాపారుల వద్ద మీ ఒక కాంగ్రెస్ నాయకులు డబ్బులు తీసుకున్నాడో లేదో యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవుడి పైన ప్రమాణం చేసి చెప్పాలన్నారు.నాయీ బ్రాహ్మణుల వద్ద డబ్బులు తీసుకున్న సంగతి పట్టణంలో కోడై కూస్తుందని అన్నారు.కాంగ్రెస్ పట్టణ నాయకుల పై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు.ఈ కార్యక్రమంలో ఆరె శ్రీధర్, ఆవుల సాయి, సయ్యద్ బాబా, బండి వాసు, దండబోయిన వీరేష్, సూదగాని శ్రీకాంత్, గ్యాదపాక క్రాంతి, గుండ్లపల్లి వెంకటేష్, గౌడ శ్రీశైలం, ఒగ్గు మల్లేష్,ఆకుల శేఖర్, సర్దార్ సయ్యద్ తదితరులున్నారు.

## ఆలేరు మండలంలో యూరియా కోసం బారులు తీరిన రైతులు

ఆలేరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద యూరియా కోసం రైతులు భారీ సంఖ్యలో బారులు తీశారు. యూరియా కొరత కారణంగా అధికారులు ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పునే పంపిణీ చేస్తున్నారు.ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పహారా కాస్తుండగా, వ్యవసాయ అధికారులు, సింగిల్ విండో సిబ్బంది రైతులకు యూరియాను అందజేస్తున్నారు. అయితే, క్యూలో నిలబడ్డ రైతులకు కనీసం తాగునీటి సౌకర్యం కూడా లేకపోవడం రైతుల్లో తీవ్ర అసంతృప్తికి కారణమైంది.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్ మాట్లాడుతూ, రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అధికారులు ఆలసత్వం విడిచి తక్షణమే సరిపడా ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు.

## వినాయక మండపం వద్ద అన్నప్రసాద వితరణ

తుర్కపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ట్యాంక్ నగర్ యూత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆకుల శ్రీనివాస్, పలుగుల రజిని కుమార్, ఆకుల మహేష్, పలుగుల రాజు, పరుగుల దుర్గాప్రసాద్ ,పరుగుల శివకుమార్, కాసుల సాయికుమార్, గడ్డమీది మధుల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తింటి సురేష్ , పలుగుల రాజు పలుగుల శ్రీకాంత్ ,పలుగుల మధు ,నీలం నరేష్ పలుగుల అనిల్ కుమార్ , పంచేదుల సాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రన్నర్ ఆఫ్ గా మాంటెసొరి స్కూల్ వాలీబాల్ టీం

రాజాపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:



అద్భుతమైన ఆటతీరు, పట్టుదల, క్రీడాస్ఫూర్తి ప్రదర్శిస్తూ రాజాపేట మాంటెసొరి స్కూల్ విద్యార్థులు మండల స్థాయి వాలీబాల్ పోటీల్లో రన్నరప్ గా నిలిచి క్రీడాభిమానుల ప్రశంసలు అందుకున్నారు.ప్రతిష్టాత్మక మైన రాజపేట మండల క్రీడా అకాడమీ (గురుకులం) తో జరిగిన ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగి ప్రేక్షకులను కుర్చీల అంచున కూర్చోబెట్టింది. ఆటగాళ్లు ఆత్మవిశ్వాసం,జట్టు భావనతో పోరాడుతూ చివరి వరకూ గట్టి పోటీ ఇచ్చారు. మ్యాచ్20-25 స్కోరుతోముగిసినప్పటికీ మాంటెసొరి విద్యార్థుల పోరాటపటిమ అందరినీ ఆకట్టుకుంది.పిల్లల అసమాన ప్రతిభకు ప్రేక్షకులు,తల్లిదండ్రులు,క్రీడాభిమానులు అభినందనలు తెలియజేశారు.ఒక పెద్ద క్రీడా అకాడమీతో సమానంగా పోటీ ఇవ్వడం తమ స్కూల్‌కు గర్వకారణమని యాజమాన్యం పేర్కొంది.

## పరిరక్షణవిషయంలో గోవు యొక్క పాత్ర పరీక్ష పుస్తకావిష్కరణ

రాజాపేట సెప్టెంబర్ 4 రాజాపేట :

మండలంలోని చల్లూరు గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శ్రీ వైష్ణవి ఠాకూర్ పౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న " పరిరక్షణవిషయంలో గోవు యొక్క పాత్ర " అన్న అంశం లో గోవిజ్ఞాన పరీక్షల పుస్తకాలు మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్ గురువారం ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ నైతికవిలువలు,వికాసం,ఉత్తమవ్యక్తిత్వం,ప్రకృతివ్యవసాయం,పట్లఅవగాహనాన,ప్రకృతి పర్యావరణ పట్ల తమ భాధ్యత కలిగి ఉండాలన్నారు.ఈసంస్థ ఆధ్వర్యంలో గ్రామ,మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించబడుతుందని.రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలో మొదటి బహుమతి 1 లక్ష రూపాయలు, ద్వితీయ బహుమతి 50 వేలు రూపాయలు,తృతీయ బహుమతి 25వేల రూపాయలు, అందజేయడం జరుగుతుంది అని చెప్పారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంత, రమేష్ ,కట్టుకం నాందేవ్,విద్యార్థులు పాల్గొన్నారు.

## దోమల నివారణ మందు పిచికారి

నడిగూడెం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:



మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో వర్షాకాలం నేపథ్యంలో గురువారం దోమలనివారణ మందు పిచికారి చేశారు.పంచాయతీ కార్యదర్శి ఫాగింగ్ చేశారు.దోమ కాటుకు ప్రజలు జ్వరాల బారిన పడుతుండడంతో దోమల నివారణ మందు పిచికారి చేయించారు. అదేవిధంగా గడ్డి మొక్కలకు పిచ్చి మొక్కలకు గడ్డి మందు స్ప్రే చేయించారు.మురుగు కాలువలను శుభ్రం చేశారు. పారిశుధ్య నివారణ పనులు చేపట్టారు.

## ఘనంగా జూకంటి అనిల్ జన్మదిన వేడుకలు

ఆలేరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:



ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన టిడబ్ల్యూజేఎఫ్ 143 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు జూకంటి అనిల్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం టంగుటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్స్ పాడ్ పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జూకంటి అనిల్ ను అభినందించారు.అనంతరం పట్టణం రహదారి బాంగ్లాలో జర్నలిస్ట్ లు వివిధ సంఘాల నాయకులు జన్మదినశుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఎలగందుల వెంకటేశ్వర్లు,నీల రామన్న,భూపెల్లి కేశవులు,కళ్ళెపు శ్రావణ్, మారుజోడు స్వామి,జోగు ఎలెందర్, కల్లెపు రమేష్,ఎగ్గిడి అశోక్,ఎలగందుల రామరుషీ, అశోక్,రాజు,యాదగిరి, శివ, రాములు, కొమురయ్య, సత్యరుషి, శ్రీను, శ్రీకాంత్, సతీష్, రాజు, నర్సింహులు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## 30 ఏండ్ల కళ నెరవేర్చిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

రాజాపేట సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :



రాజపేట మండలం పుట్టగూడెం తండా గ్రామపంచాయతీ ఏర్పాటుఅయి 30 సంవత్సరాలు అయినప్పటికీ గ్రామపంచాయతీకి సంబంధించిన బోరు మోటర్లకు ట్రాన్స్ ఫార్మర్ లేక పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వెంటనే పరిష్కరించారు. గురువారం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ను ట్రాన్స్ఫార్మర్ గురించి కోరిన వెంటనే మంజూరీ చేసి బిగించారని ఆనందంతో చెబుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దమనిషి లచ్చ నాయక్ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్ యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ రాంజీ నాయక్ చౌహాన్ రాజపేట మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మన్యా నాయక్ గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహా నాయక్ మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షులు చందర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు రమేష్ నాయక్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కుమార్ నాయక్ రూప్లా నాయక్.ఎలక్ట్రిషన్ డిపార్ట్మెంట్ అధికారి చిన్ననాయక్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపం వద్ద అన్నప్రసాద వితరణ

తుర్కపల్లి ,సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో వినాయక మండపం వద్ద వినాయకునికి మాజీ సర్పంచ్ సొక్కుల మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన సహకారంతో అన్నప్రసాద వితరణ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూక్య సంతోష్ నాయక్, జూపల్లి గౌరీనాథ్, గురు శ్రీశైలం, పొంగల బాలకృష్ణ, సుగ్రీవ చారి, జూపల్లి రాజు ,గురు మల్లేష్, ధరావత్ శివ నాయక్ ,జాగిల్లపురం సతీష్, గురు వంశీ ,గురుమూర్తి ,అల్వాల మహేష్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయక మండపం వద్ద అన్నప్రసాద వితరణ

తుర్కపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ట్యాంక్ నగర్ యూత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆకుల శ్రీనివాస్, పలుగుల రజిని కుమార్, ఆకుల మహేష్, పలుగుల రాజు, పరుగుల దుర్గాప్రసాద్ ,పరుగుల శివకుమార్, కాసుల సాయికుమార్, గడ్డమీది మధు ల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తింటి సురేష్ , పలుగుల రాజు పలుగుల శ్రీకాంత్ ,పలుగుల మధు ,నీలం నరేష్ పలుగుల అనిల్ కుమార్ , పంచేదుల సాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 21 రకాల మంగళ హారతులతో స్వామివారికి ప్రత్యేక పూజలు

రాజాపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:



రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నవరాత్రి ఉత్సవాల గణనాధునికి గురువారం 21 రకాల మంగళ హారతులతో ప్రత్యేక పూజలు చేసి ఆర్యవైశ్య మహిళలు తమ భక్తిని చాటుకున్నారు.నవరాత్రి ఉత్సవాల గణనాధునికి 9వ, రోజు గురువారం ఆర్యవైశ్య మహిళలు మొక్కుల చెల్లింపులో భాగంగా 21 రకాల పాటలు పాడారు.తమలపాకులు, వెండి, బంగారము, శంకు పువ్వులు, గురువింద, తామర, కామాక్షి ఖర్జూరం, ఎండు కొబ్బరి, లక్ష్మీ గవ్వలు, గరిక, వెండి పువ్వులు, కుబేర దీపాలు, గోమతి చక్రాలు,నవరత్నాలు, పసుపు కుంకుమ, , చిట్టి గాజులు, విభూతి, ఆకుపచ్చగాజులు, అద్దాలు, ముత్యాలు, వక్కలు మంగళ హారతులతో స్వస్తిక్ ఆకారంలో స్వామివారి ముందు ఏర్పాటుచేసి ఏకరూప చీరలు ధరించిన ఆర్యవైశ్య మహిళలు స్వామివారిని స్మరిస్తూ 21 రకాల పాటలు పాడారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు చేయగా ఉప్పల రమేష్ స్వప్న దంపతులు పూజల్లో పాల్గొన్న అనంతరం తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచనం జరిగింది.

# నేడు.. గణేష్ నిమజ్జనం..మానకొండూర్ చెరువు వద్ద భారీ ఏర్పాట్లు

### భారీ యంత్రాలు, విద్యుత్ దీపాలు, ఏర్పాటు

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూరు చెరువులో నిర్వహించే గణేష్ నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్, జిపి అధికారులు భారీ ఏర్పాట్లను చేపట్టారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజులపాటు గణనాథుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. మానకొండూరు చెరువులోకి గణేష్ నిమజ్జనానికి కరీంనగర్ పట్టణ కేంద్రంలో నుండి, తిమ్మాపూర్, మానకొండూరు మండలం ప్రతి వివిధ గ్రామాల నుండి వందలాది విగ్రహాలు చెరువులోకి రానున్న దృష్ట్యా కరీంనగర్ మున్సిపల్ అధికారులు, మానకొండూరు గ్రామపంచాయతీ, మండల రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేపట్టారు. మానకొండూరు చెరువు కట్ట వద్ద మూడు భారీ క్రేన్లను, హనుమాన్ టెంపుల్ సమీపంలో చిన్న క్రేన్ ను విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే చెరువు కట్ట నుండి ప్రధాన రహదారికి ఇరువైపులా విద్యుత్ దీపాలు, భారీ కెట్లు, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. అలాగే గణేష్ నిమజ్జనం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చెరువులో అగ్నిమాపక సిబ్బంది, గజ ఈతగాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ఏడాదిలో చెరువు కట్టపై నిమజ్జనం చేసేందుకు రెండు భారీ యంత్రాలను ఏర్పాటు చేసినప్పటికీ నిమజ్జనం రెండు రోజుల కొనసాగ డంతో ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని చెరువు కట్టపై మరో భారీ యంత్రా ని ఏర్పాటు చేపట్టా రు. మానకొండూరు చెరువులో జరిగే నిమజ్జనం తిలకించేందుకు రానున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు భారీ ఏర్పాట్లను చేపట్టాలని కేంద్ర మంత్రి బండి సంజయ్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వివిధ శాఖ అధికారులకు సూచించారు.నిమజ్జనం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు... మానకొండూరు సిఐ సంజవ్ మానకొండూర్ చెరువులో శుక్రవారం జరిగే గణేష్ నిమజ్జనం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు చెరువు కట్ట సమీపంలో సీసీ కెమెరాల ఏర్పాటు, భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు మానకొండూరు సీఐ సంజీవ్ తెలిపారు. గణేష్ నిమజ్జనం లో భాగంగా కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా తగు చర్య చేపట్టినట్లు తెలిపారు. మండలం లో ని వివిధ గ్రామాలలో జరిగే గణేష్ నిమజ్జనాన్ని భక్తులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. మండలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సీఐ తెలిపారు.

## డిగ్రీ కళాశాల అధ్యాపకురాలికి రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు

ఆలేరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:



ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ ఎస్‌సి సౌజన్యకు రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డుకు ఎంపికైనారు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులను విడుదల చేశారు డాక్టర్ సౌజన్య గత సంవత్సర కాలంగా ఆలేరు ప్రభుత్వ కళాశాలలో వృక్ష శాస్త్ర అధ్యపురాలు పనిచేస్తు న్నారు.ఈ సందర్భంగా ఎంసీ గోపాలచార్యులు సరోజా దేవి దంపతులకు జన్మించిన డాక్టర్ సౌజన్య ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎంఎస్సీలో గోల్డ్ మెడల్ అందుకున్నారు. ప్రొఫెసర్ మనోహర ఆచారి పర్యవేక్షణలో పీహెచ్డీ పట్టాను అందుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం నుండి ఉత్తమ నాక్ కోఆర్డినేటర్ అవార్డును అందుకున్నారు. అనేక జాతీయ అంతర్జాతీయ సదస్సులలో పత్ర సమర్పణ చేశారు. వృక్షశాస్త్ర విద్యార్థులకు కావలసిన అనేక పుస్తకాలు రచించారు. సౌజన్య రాష్ట్రస్థాయి పురస్కారం రావడం పట్ల కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ రాజారాం ఇతర అధ్యాపక అధ్యాపకేతర మిత్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## మానకొండూరు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార మహోత్సవం

మానకొండూరు, ప్రభాతవార్త:



మండలంలోని వివిధ పాఠశాలలో ఉత్తమ సేవలను అందిస్తున్న 26 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని గురువారం అందివ్వడం జరిగింది. మానకొండూరు ఎంఈఓ మధుసూదనా చారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎం ఎన్ ఓ శ్రీనివాస్, పచ్చునూరు స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాజ భానుచంద్ర ప్రకాష్, మండలం లోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతల్ని ఘనంగా సన్మానం చేపట్టినట్లు తెలిపారు.

## యూరియా కోసం రైతులు పడిగాపులు

హుజూర్‌నగర్ రూరల్ ,సెప్టెంబర్ 04 ,ప్రభాతవార్త:

మండల పరిధిలోని లింగగిరి పిఎసిఎస్ వద్ద రైతులు గురువారం ఉదయం 5 గంటల నుండే యూరియా కోసం బారులు తీరారు. గత తొమ్మిది రోజులుగా పిఎసిఎస్ కు యూరియా రాకపోవడంతో ఎదురు చూస్తున్న రైతులు యూరియా వచ్చిందని సమాచారం తెలియడంతో శ్రీనివాసపురం, లింగగిరి, సీతారాంపురం గ్రామాల రైతులు గోడౌన్ వద్దకు ఒక్కసారిగా చేరుకొని క్యూ లైన్ కట్టారు. 220 బస్తాల యూరియా మాత్రమే రావడం రైతులు వందల సంఖ్యలో ఉండడంతో యూరియా తమకందనే ఉద్దేశంతో రైతులు గోడౌన్ వద్ద ఆందోళనకు దిగారు. తమకు సరిపడా యూరియా ఇవ్వాలని పిఎసిఎస్ చైర్మన్ కట్ట గోపాల్ రావును రైతులు నిలదీశారు.దీంతో పోలీసులు చేరుకుని రైతులకు నచ్చచెప్పి వాగ్వాదం సద్దుమణిగేలా చేశారు. వచ్చిన యూరియా కట్టలను పోలీసు బందోబస్తు నడుమ రైతులకు పంపిణీ చేశారు. వరినాటు బెట్టి 20 రోజు లు అవుతున్న యూరియా వేయకపోవడంతో పొలం ఎదుగుదల ఆగిపోయిందని సరైన సమయానికి యూరియా వేయకపోతే దిగిబడి కూడా రాదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. నెల రోజులనుంచి యూరియా కోసం ఎదురు చూస్తున్నా అందక అనేక ఇబ్బందులు పడుతున్నామని, పొలం వదిలి యూరియా బస్తాల కొసం సొసైటీ చుట్టూ తిరుగుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు . ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ఘననాదుడి కీ ప్రత్యేక పూజలు చేసిన బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట సెప్టెంబర్ 04 (ప్రభాతవార్త)



యాదగిరిగుట్ట పట్టణంలో గుండ్లపల్లి కాలనిలో వినాయక చవితి సంద ర్భంగా నవరాత్రులు పూజలందుకున్న ఘనానాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ ఆలేరు ప్రజలు,తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ఘననాధుడి ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కార్యనిర్వాహన సభ్యుడు కోనాపురం రాజు.ముక్కెర్ల మల్లేష్.హేమెందర్ గౌడ్,బంధారపు భిక్షపతి,ఎరుపుల కృష్ణ,గడ్డమీది నవీన్ గౌడ్,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.